محرمات استهان بها كثير من الناس - تلغو

# నిషిద్ధతలు జాగ్రత్తలు


جمعية الدعوة والإرشاد وتوعية الجاليات بالزلفي

125

هاتف: ٠١٦ ٤٢٣٤٤٦٦ - فاكس: ٠١٦ ٤٢٣٤٤٧٧

جمعية الدعوة بالزلفي

# ఇస్లామీయ నిషిద్ధతలు - జాగ్రత్తలు

**محرمات استهان بها كثير من الناس – تلغو**

جمعية الدعوة والإرشاد وتوعية الجاليات في الزلفي
Tel: 966 164234466 - Fax: 966 164234477

**محرمات استهان بها كثير من الناس**

ترجمه إلى اللغة التلغو

**جمعية الدعوة والإرشاد وتوعية الجاليات بالزلفي**

الطبعة الثالثة: 1442/9هـ

ح

**شعبة توعية الجاليات بالزلفي**

فهرسة مكتبة الملك فهد الوطنية أثناء النشر

**شعبة توعية الجاليات بالزلفي**

محرمات استهان بها كثير من الناس - الزلفي، 1429هـ

ردمك: 2-16-864-9960

(النص باللغة التلغو)

1- الحلال والحرام أ- العنوان

ديوي 259 1424/303

رقم الإيداع: 1424/303

ردمك: 2-16-864-9960

# محرمات استهان بها كثير من الناس

# ఇస్లామీయ నిషిద్ధతలు - జాగ్రత్తలు

## భూమిక

**ఇన్నల్ హంద లిల్లాహి నహ్మదుహూ వ నస్తఈనుహూ వ నస్తగ్ఫిరుహూ వ నఊజుబిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి అఅ్మాలినా, మఁయ్యహ్ దిహిల్లాహు ఫలా ముజిల్లలహ్, వ మఁయ్ యుజ్లిల్ ఫలా హాదియ లహ్, వ అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వఅష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహ్, అమ్మాబఅ్ద్.**

ప్రియ పాఠకులారా! నిశ్చయంగా అల్లాహ్ కొన్ని విధులను విధించాడు వాటిని వృధా చేయడం యోగ్యం కాదు. కొన్ని హద్దులు నిర్ణయించాడు. వాటిని మీరడము యోగ్యం కాదు. మరి కొన్నింటిని నిషేధించాడు వాటికి పాల్పడడం యోగ్యం కాదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉదేశించారు:

مَا أَحَلَّ اللهُ فِي كِتَابِهِ فَهُوَ حَلاَلٌ وَمَا حَرَّمَ فَهُو حَرَامٌ وَمَا سَكَتَ عَنْهُ فَهُوَ عَافِيَةٌ فَاقْبَلُوا مِنَ اللهِ عَافِيَتَهُ فَإِنَّ اللهَ لَمْ يَكُنْ نَسِيًّا. ثُمَّ تَلاَ هَذِهِ الآيَةَ ﴿وَمَا كَانَ رَبُّكَ نَسِيًّا﴾

"అల్లాహ్ తన గ్రంథంలో దేనిని ధర్మసమ్మతం/హలాల్ చేశాడో అదే హలాల్. దేనిని నిషిద్ధం/హరాం చేశాడో అదే హరాం. మరి దేని గురించి ఊరుకున్నాడో అది మీ కొరకు కుశలం (ఆఫియత్), అల్లాహ్ తరఫున

ఉన్న ఈ కుశలాన్ని స్వీకరించండి. అల్లాహ్ మరచిపోలేదు సుమా". మళ్ళీ ప్రవక్త ఈ ఆయతు పఠించారుః ﴿**నీ ప్రభువు ఎన్నడూ మరచిపోయేవాడు కాదు**﴾. (మర్యం 19: 64). (హాకిం 2/375. గాయతుల్ మరాం(14)లో షేఖ్ అల్బానీ దీనిని సహీ అని అన్నారు).

అల్లాహ్ నిషిద్ధపరిచినవన్నీ అల్లాహ్ యొక్క హద్దులు. ఇక ﴿**ఎవడు అల్లాహ్ నిర్ణయించిన హద్దులను అతిక్రమిస్తాడో వాస్తవానికి అతడు తనకు తాను అన్యాయం చేసుకున్నట్లు**﴾. (తలాఖ్ 65: 1).

అతని హద్దులను మితిమీరేవారిని, నిషేధాలకు పాల్పడేవారిని అల్లాహ్ ఇలా హెచ్చరించాడుః

﴿وَمَنْ يَعْصِ اللهَ وَرَسُولَهُ وَيَتَعَدَّ حُدُودَهُ يُدْخِلْهُ نَارًا خَالِدًا فِيهَا وَلَهُ عَذَابٌ مُهِينٌ﴾

﴿**ఎవడు అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు అవిధేయత చూపుతూ, అల్లాహ్ హద్దులను ఉల్లంఘిస్తాడో అల్లాహ్ అతడిని అగ్నిలో పడవేస్తాడు. అందులో అతను సదా ఉంటాడు. మరియు అతనికి అవమానకరమైన శిక్ష ఉంటుంది**﴾. (నిసా 4: 14).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం నిషేధాల నుండి దూరముండుట తప్పనిసరి విధిః

مَا نَهَيْتُكُمْ عَنْهُ فَاجْتَنِبُوهُ وَمَا أَمَرْتُكُمْ بِهِ فَافْعَلُوا مِنْهُ مَا اسْتَطَعْتُمْ. رواه مسلم1337

"నేను దేని నుండి మిమ్మల్ని నివారించానో దాని నుండి దూరముండండి, దేని గురించి ఆదేశించానో మీ శక్తానుసారం దానిని ఆచరించండి". (ముస్లిం1337).

మనోవాంఛల్ని అనుసరించే, బలహీన హృదయులు, అల్పజ్ఞానులు కొందరు మాటిమాటికి నిషేధాల గురించి విని, ఉఫ్ అని విసుక్కుంటూ 'ప్రతీది నిషిద్ధమా? మీరు నిషిద్ధ పరచని ఏ వస్తువు అంటూ లేదు, మీరు మా జీవితాలను పాడు చేశారు. మా హృదయాల్ని ఇరుకు చేశారు. మీ వద్ద అది నిషిద్ధం, ఇది నిషిద్ధం అనడం తప్ప మరేమీ లేదా? ధర్మం చాలా సులభమైనది. అందులో చాలా విశాలత్వం ఉంది. అల్లాహ్ క్షమించే, కరుణించేవాడూ' అని అంటూ ఉంటారు.

ఓ సోదరులారా! ఇలాంటి వారికి సమాధానమిస్తూ మేము చెప్పేది ఇదే:

నిశ్చయంగా అల్లాహు తఆలా తాను కోరినట్లు ఆజ్ఞాపిస్తాడు. ఆయన ఆజ్ఞలను ఆక్షేపించేవాడు ఎవడూ లేడు. ఆయన వివేచనాపరుడు, సమస్తం తెలిసినవాడు. తాను కోరిన దానిని ధర్మంసమ్మతంగా చేస్తాడు. తాను కోరిన దానిని నిషిద్ధపరుస్తాడు. ఆయన సర్వ లోపాలకు అతీతుడు. అల్లాహ్ పట్ల మన దాస్యత్వ పునాదుల్లో ఒకటి ఏమిటంటే; ఆయన ఇచ్చే ప్రతి ఆజ్ఞను సంతోషంతో స్వీకరించి దానికి యథాతథంగా శిరసావహించాలి.

అల్లాహ్ ఆదేశాలు పూర్తి జ్ఞానం, వివేకం మరియు న్యాయంతో జారీ అవుతాయి. లక్ష్యరహితంగా, వృథాగా ఏ ఆదేశమూ జారీకాదు. అల్లాహ్ యొక్క ఈ ఆదేశం శ్రద్ధగా చదవండి:

﴿ وَتَمَّتْ كَلِمَةُ رَبِّكَ صِدْقًا وَعَدْلًا لَا مُبَدِّلَ لِكَلِمَاتِهِ وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴾ [الأنعام:١١٥]

**﴿సత్యం రీత్యా, న్యాయం రీత్యా నీ ప్రభువు వాక్కు పరిపూర్ణమైనది. ఆయన ఆదేశాలను మార్చేవాడు ఎవడూ లేడు. ఆయన అన్నీ వినేవాడు, సర్వం ఎరిగినవాడు﴾**. (అన్ఆమ్ 6: 115).

అల్లాహ్ మనకు ఒక నియమం తెలిపాడు, దాని ఆధారంగా మనం హలాల్ (ధర్మసమ్మతం) హరాం (నిషిద్ధా)లను స్పష్టంగా తెలుసుకో గలుగుతాము. చదవండి అల్లాహ్ ఈ ఆదేశం:

﴿ وَيُحِلُّ لَهُمُ الطَّيِّبَاتِ وَيُحَرِّمُ عَلَيْهِمُ الْخَبَائِثَ ﴾ [الأعراف:١٥٧]

**﴿ఆయన వారికోసం పరిశుద్ధ వస్తువులను ధర్మసమ్మతం చేస్తాడు. అశుద్ధ వస్తువుల్ని నిషేధిస్తాడు﴾**. (అఅ్ రాఫ్ 7: 157).

ఏ దానినైనా హలాల్ లేదా హరాం అని నిర్ణయించే హక్కు అల్లాహ్ కు మాత్రమే ఉంది. ఈ హక్కు అల్లాహ్ కు గాకుండా తనకు ఉన్నదని ఆరో పించేవాడు మరియు ఇలా ఆరోపణ చేసేవాడిని నిజము అని నమ్మేవాడు ఇద్దరూ మహా ఘోరమైన అవిశ్వాసానికి పాల్పడి, ఇస్లాం నుండి బహిష్క రించబడతారు. అల్లాహ్ ఆదేశం చదవండి:

﴿ أَمْ لَهُمْ شُرَكَاءُ شَرَعُوا لَهُمْ مِنَ الدِّينِ مَا لَمْ يَأْذَنْ بِهِ اللَّهُ ﴾ [الشُّورى:٢١]

**﴿అల్లాహ్ అనుమతించనిదే, ఏదైనా ఓ ధర్మమార్గం వారి కోసం నిర్ణయించే వారి భాగస్వాములు ఎవరైనా ఉన్నారా?﴾.** (షూరా 42: 21).

ఏ దానినైనా హలాల్ మరియు హరాం అని చెప్పే హక్కు ఖుర్ఆన్, హదీసుల విద్యగలవారికి తప్ప మరెవ్వరికీ లేదు. ధార్మిక జ్ఞానం లేకుం-డానే హలాల్, హరాం అని చెప్పేవారి గురించి కఠినమైన హెచ్చరిక ఉంది:

﴿ وَلَا تَقُولُوا لِمَا تَصِفُ أَلْسِنَتُكُمُ الْكَذِبَ هَذَا حَلَالٌ وَهَذَا حَرَامٌ لِتَفْتَرُوا عَلَى اللَّهِ الْكَذِبَ ﴾ [النحل:١١٦]

**﴿అల్లాహ్ మీద అబద్ధాలు కల్పిస్తూ: 'ఇది ధర్మసమ్మతం, ఇది నిషిద్ధం' అని మీ నోటికొచ్చినట్లు అబద్ధాలు పలకకండి﴾**. (నహ్ల 16: 116).

నిషిద్ధము అన్న సంశయం లేనివాటి ప్రస్తావన ఖుర్ఆన్ మరియు హదీసులలో ఉన్నది. ఉదాహరణకు ఖుర్ఆనులోని ఈ ఆయతు చదవండిః

﴿قُلْ تَعَالَوْا أَتْلُ مَا حَرَّمَ رَبُّكُمْ عَلَيْكُمْ أَلَّا تُشْرِكُوا بِهِ شَيْئًا وَبِالْوَالِدَيْنِ إِحْسَانًا وَلَا تَقْتُلُوا أَوْلَادَكُمْ مِنْ إِمْلَاقٍ﴾ [الأنعام:١٥١]

**﴿ప్రవక్తా వారికి ఇలా చెప్పండి, మీ ప్రభువు మీపై నిషేధించిన వాటిని రండి మీకు వినిపిస్తానుః 'ఎవరినీ ఆయనకు భాగస్వాములగా చేయకండి, తల్లిదండ్రులతో మంచిగా ప్రవర్తించండి, పేదరికానికి భయపడి మీ సంతానాన్ని హత్య చేయకండి﴾**. (అన్ఆమ్ 6: 151).

అలాగే హదీసులో కూడా అనేక నిషిద్ధముల ప్రస్తావన ఉంది. ఉదాహరణకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఈ ఆదేశం:

إِنَّ اللهَ وَرَسُولَهُ حَرَّمَ بَيْعَ الْخَمْرِ وَالْمَيْتَةِ وَالْخِنْزِيرِ وَالْأَصْنَامِ

"నిశ్చయంగా మత్తుపదార్థాలు, మృతి చెందిన జంతువు, పంది మాంసం మరియు విగ్రహాల వ్యాపారాన్ని అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త నిషిద్ధ పరిచారు". (బుఖారి 2236, ముస్లిం 1581). మరో ఆదేశం:

وَإِنَّ اللهَ عَزَّ وَجَلَّ إِذَا حَرَّمَ أَكْلَ شَيْءٍ حَرَّمَ ثَمَنَهُ

"నిస్సందేహంగా అల్లాహ్ ఒక వస్తువును తినుట నిషిద్ధ పరిచినప్పుడు దాని వెలను కూడా నిషిద్ధ పరిచాడు". (అహ్మద్, అబూదావూద్ 3488).

ఖుర్ఆన్ మరియు హదీసుల కొన్ని సూత్రాల్లో ప్రత్యేకమైన కొన్ని రకాల నిషిద్ధముల ప్రస్తావన కూడా ఉంది. ఉదాహరణకు ఆహార సంబంధమైన నిషిద్ధములను ప్రస్తావిస్తూ అల్లాహ్ ఇలా తెలిపాడుః

﴿ حُرِّمَتْ عَلَيْكُمُ الْمَيْتَةُ وَالدَّمُ وَلَحْمُ الْخِنْزِيرِ وَمَا أُهِلَّ لِغَيْرِ اللهِ بِهِ وَالْمُنْخَنِقَةُ وَالْمَوْقُوذَةُ وَالْمُتَرَدِّيَةُ وَالنَّطِيحَةُ وَمَا أَكَلَ السَّبُعُ إِلَّا مَا ذَكَّيْتُمْ وَمَا ذُبِحَ عَلَى النُّصُبِ وَأَنْ تَسْتَقْسِمُوا بِالْأَزْلَامِ ﴾ [المائدة:٣]

**﴿మరణించిన (పశుపక్షాదులు), రక్తం, పంది మాంసం, అల్లాహ్ తప్ప ఇతరుల పేరుతో వధింపబడినవి మీ కొరకు నిషిద్ధం చేయబడ్డాయి. ఇంకా ఊపిరాడక, దెబ్బతిని, ఎత్తు నుండి పడి, దేనినైనా ఢీ కొని, క్రూరమృగం దాడితో మరణించిన పశుపక్షాదులు కూడా నిషిద్ధం చేయబడ్డాయి. కాని (అవి చావక ముందు) మీరు జిబహ్ చేసినట్లైతే నిషిద్ధం కావు. అలాగే ఆస్తానాల వద్ద వధించబడినది నిషేధం. మరియు పాచికల ద్వార అదృష్టం తెలుసుకోవటం కూడా నిషేధం﴾**. (మాఇద 5: 3).

నిషిద్ధమైన వివాహ సంబంధాల గురించి అల్లాహ్ ఇలా తెలిపాడుః

﴿ حُرِّمَتْ عَلَيْكُمْ أُمَّهَاتُكُمْ وَبَنَاتُكُمْ وَأَخَوَاتُكُمْ وَعَمَّاتُكُمْ وَخَالَاتُكُمْ وَبَنَاتُ الْأَخِ وَبَنَاتُ الْأُخْتِ وَأُمَّهَاتُكُمُ اللَّاتِي أَرْضَعْنَكُمْ وَأَخَوَاتُكُمْ مِنَ الرَّضَاعَةِ وَأُمَّهَاتُ نِسَائِكُمْ ﴾ [النساء:٢٣]

**﴿మీకు ఈ స్త్రీలు నిషేధించబడ్డారుః మీ తల్లులు, కుమార్తెలు, సోదరీమణులు, మేనత్తలు, తల్లిసోదరీమణులు, సోదరుల కుమార్తెలు, మేనకోడళ్ళు, పాలిచ్చిన తల్లి, మీతో పాటు పాలు త్రాగిన సోదరీమణులు, మీ భార్యల తల్లులు﴾**. (నిసా 4: 23).

సంపాదన మార్గాల్లో నిషిద్ధమైనదానిని అల్లాహ్ ఇలా తెలిపాడుః

﴿ وَأَحَلَّ اللهُ الْبَيْعَ وَحَرَّمَ الرِّبَا ﴾ [البقرة:٢٧٥]

**﴿అల్లాహ్ వ్యాపారాన్ని హలాల్ చేశాడు, వడ్డీని హరాం చేశాడు﴾**. (2:275).

అల్లాహ్ తన దాసుల పట్ల కరుణామయుడు కనుక రకరకాల అనేక మంచి వాటిని మన కొరకు హలాల్ చేశాడు. వాటి వివరం తెలుపని కారణం ఏమనగా అవి లెక్కించబడలేవు. మరియు నిషిద్ధమైన వాటిని వివరంగా తెలుపడానికి కారణం అవి లెక్కించబడుతాయి మరియు వాటిని తెలుసుకొని దూరముండ గలగాలి. అల్లాహ్ ఆదేశం ఇలా ఉంది:

﴿وَقَدْ فَصَّلَ لَكُمْ مَا حَرَّمَ عَلَيْكُمْ إِلَّا مَا اضْطُرِرْتُمْ إِلَيْهِ﴾ [الأنعام:١١٩]

﴿**గత్యంతరం లేని పరిస్థితులలో తప్ప - మిగిత అన్ని పరిస్థితులలోనూ అల్లాహ్ ఏ వస్తువుల ఉపయోగాన్ని నిషేధించాడో వాటి వివరాలను మీకు ఆయన ఇది వరకే తెలియజేశాడు**﴾. (అన్ఆమ్ 6: 119).

ఇక మంచివి అన్నియూ హలాల్ అని సంక్షిప్తముగా తెలియజేశాడు. వాటి వివరాలు తెలుపలేదు. చదవండి అల్లాహ్ ఈ ఆదేశం:

﴿يَا أَيُّهَا النَّاسُ كُلُوا مِمَّا فِي الْأَرْضِ حَلَالًا طَيِّبًا﴾ [البقرة:١٦٨]

﴿**ప్రజలారా! భూమిలోని ధర్మసమ్మతమైన, పరిశుభ్రమైన వాటినన్నింటిని మీరు తినండి**﴾. (బఖర 2: 168).

ఇది అల్లాహ్ యొక్క ఎంత గొప్ప కరుణ; దేని గురించి హరాం అన్న నిదర్శన, ప్రమాణాలు ఉన్నాయో అవి తప్ప ప్రతి దానిని ఆయన హలాల్ అని నిర్ణయం చేశాడు. వాస్తవానికి ఇది ఆ పరమ పవిత్రుడైన అల్లాహ్ యొక్క అనుగ్రహము, తన దాసులపై విశాల కరుణ. అందుకు ఆయన విధేయత, స్తోత్రం, కృతజ్ఞతలు పాటించడం మనపై విధిగా ఉంది.

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే; నిషిద్ధమైన వాటి వివరాల్ని, వాటి జాబితాలను చూచి కొందరి హృదయాలు ధర్మం పట్ల ఇరుకైపోతాయి. ఇది వారి బలహీన విశ్వాసం, ధర్మం పట్ల తక్కువ

అవగాహన వల్ల జరుగుతుంది. ధర్మం చాలా సులభమైనదని తెలియుటకు ధర్మసమ్మత మైనవి ఏమిటో వాటిని కూడా వివరంగా ఒక్కొక్కటి లెక్కించమని కోరుతున్నారా? ధర్మం వారి జీవితాలను చేదు చేయదన్న నమ్మకం వారికి కలిగేలా సర్వ రకాల మంచివాటిని క్రమంగా తెలుపుమంటరా?

ఒంటె, ఆవు, మేక, కుందేలు, లేడి, కొండల్లో ఉండే మేక, కోడి, పావురం, బాతు, పెద్ద బాతు, నిప్పు కోడి జిబహ్ చేస్తే హలాల్ అని, మరియు చేప మరియు మిడతా చనిపోయినా హలాల్ అని ఒక్కొక్క దానిని లెక్కతో వివరంగా చెప్పాలా?

కూరగాయలు, శాఖహారాలు, ఫలాలు, గొదుమ, జొన్న లాంటి లాభదాయకమైన గింజలు హలాల్.

నీళ్ళు, పాలు, తేనే, నూనే, వెనిగర్ హలాల్.

ఉప్పు, మిరప్పొడి, మసాలాలు వగైరా హలాల్.

కలప, కట్టే, ఇనుము, ఇసుక కంకర రాళ్ళు, ప్లాస్టిక్, గాజు మరియు రబ్బర్ల
వినియోగం హలాల్.

ప్రయాణానికి ఉపయోగపడే జంతువుల మీద, వాహనాలలో, రెలు బండ్లల్లో, విమానాల్లో, స్టీమర్, పడవల్లో ప్రయాణించుట హలాల్.

ఏర్‌కండీషన్, కూలర్, వాషింగ్ మిషిన్, డ్రై మిషిన్, పిండి చేసే మిషిన్, రొట్టె ముద్దలు చేసే మిషిన్, ఖీమా చేసే మిషిన్, రసములు తయారు చేసే మిషిన్‌ల ఉపయోగం హలాల్.

అదే విధంగా మెడికల్ (వైద్యం), ఇంజనీరింగ్, గణిత శాస్త్రం, ఖగోళ శాస్త్రంలో ఉపయోగపడే పరికరాలు. ఇంకా నీళ్ళు, చమురు, లోహములు వెలికి తీయుట, టెక్నాలజీ ఉపయోగం, ఉప్పు నీళ్ళు తీయగా చేయుట, ప్రింటర్లు, కంప్యూటర్లు, క్యాల్కులేటర్లు ఉపయోగించుట హలాల్.

నూలు, నార, ఉన్ని, పాలిస్టర్, నైలాన్ మరియు యోగ్యమైన చర్మముల వస్త్రాల ఉపయోగం హలాల్.

వివాహం, క్రయవిక్రయాలు, తాకట్టు, పూచి, అప్పు చెల్లించే బాధ్యత ఇతరులకు ఇవ్వడం, అద్దెపై ఇచ్చిపుచ్చుకోవడం హలాల్.

వడ్రంగం, వెల్డింగ్, రిపేరింగ్, మెకానిక్ మరియు పశువులను మేపుట లాంటి పనులన్నీ హలాల్.

ఇలా ఒక్కొక్కటి లెక్కించుకుంటూ వెళ్తే అంతమనేది ఉంటుందా? ఆక్షేపణ చేసేవారు ఎందుకు అర్థం చేసుకోరు??

అయితే 'ధర్మం చాలా సులభమైనది' అన్న వారి పలుకులు నిజమై నప్పటికీ వారు తీసుకుంటున్న భావం మాత్రం తప్పు. ఎందుకనగా ధర్మం సులభతరమైనది అన్న భావం ప్రజల మనోవాంఛల ప్రకారం కాదు ధర్మం తెలిపిన రీతిలో చూడాలి. 'ధర్మంసులభతరం' అన్న మాటతో వ్యర్థమైన ఆధారం తీసుకొని నిషిద్ధతాలకు పాల్పడుట మరియు ధర్మం స్వయంగా క్రింది విషయాల్లో ఇచ్చిన సౌకర్యాలను పాటించుటలో చాలా వ్యత్యాసం ఉంది. ఉదాహరణకుః ప్రయాణంలో ఉన్నప్పుడు నమాజు ఖస్ర్ చేయుట, కలిపి చేయుట, ఉపవాసాలు మానుకొనుట. స్థానికుడు రెయింబళ్ళు మరియు బాటసారి మూడు రోజులు సంపూర్ణం మేజోళ్ళపై మసా (స్పర్శ) చేయుట. నీళ్ళ ఉపయోగం హానికరంగా ఉంటే తయమ్ముం చేయుట. అనారోగ్యం మరియు వర్షం వల్ల రెండు నమాజులు కలిపి చేయుట. నిశ్చి

తార్ధుడు తనకు కాబోయే వధువును ఒకసారి చూచుట. ప్రమాణానికి వ్యతిరేకం జరిగినప్పుడు క్రింది మూడిట్లో ఏ ఒకటైనా చెల్లించుట: బానిసను విడుదల చేయుట. పది మంది పేదలకు అన్నం పెట్టుట. పది మంది పేదలకు బట్టలు పెట్టుట. గత్యంతరం లేని పరిస్థితిలో మృతమాంసం తినుట లాంటి ఇతర సౌకర్యాలు / సెలవులు ఇస్లాం ధర్మం తెలిపినవే.

కొన్నింటిని నిషిద్ధపరచడంలో ఎన్నో వివేచనతో కూడిన విషయాలు ఉన్నాయి. అందులో కొన్ని ఇవిః

1– వీటి ద్వారా అల్లాహ్ తన దాసులను పరీక్షిస్తాడు. ఎవరు వాటి పట్ల ఎలా ప్రవర్తిస్తారో చూస్తాడు.

2– ఈ పరీక్ష స్వర్గవాసులు మరియు నరకవాసుల్లో ఉన్న వ్యత్యాసాన్ని చూపుతుంది. నరకవాసులు తమ మనోవాంఛలు, కోరికలలో మునిగి ఉంటారు. వీటితోనే నరకం కప్పబడి ఉన్నది. స్వర్గవాసులు కష్టాల, ఆపదలపై సహనం వహిస్తారు. వీటితోనే స్వర్గం కప్పబడి ఉంది. ఈ పరీక్షయే గనక లేకుంటే అవిధేయుడు, విధయునితో వేరుగా స్పష్టంగా కనబడడు.

అల్లాహ్ విధించిన కట్టుబాట్లను విశ్వాసులు పుణ్యఫలాపేక్షతో స్వీకరిస్తారు, ఆయన సంతృప్తి పొందడానికే అల్లాహ్ ఆదేశాలను పాటిస్తారు. అందుకే ప్రతీ కష్టం చాలా తేలిగ్గా వారి మీది నుండి దాటిపోతూ ఉంటుంది. వీరికి భిన్నంగా కపట విశ్వాసులు (మునాఫిఖీన్) బాధ్యత భారాన్ని అవస్త, నొప్పి, ఏదో కోల్పోతున్నట్లు చూస్తారు. అందువల్ల వారిపై ఎక్కువ ఒత్తిడి పడుతుంది. విధేయత కష్టతరమవుతుంది.

నిషిద్ధతాలకు దూరంగా ఉండి విధేయుడు దాని మాధుర్యాన్ని ఆస్వాదిస్తాడుః ఎవరు అల్లాహ్ కొరకు ఒక వస్తువును వదులుకుంటాడో అల్లాహ్ అతనికి దానికంటే మేలైనదానిని ప్రసాదిస్తాడు. మరియు అతడు తన మనస్సులో విశ్వాసమాధుర్యన్ని పొందుతాడు.

ఈ పుస్తకంలో గౌరవనీయులైన పాఠకులు కొన్ని నిషిద్ధతాలు చదువబోతున్నారు. వాటి నిషిద్ధత ధర్మపరంగా రుజువైనది. ఖుర్ఆన్ మరియు హదీసుల ఆధారాలతో వాటిని స్పష్ట పరచడం జరిగింది(1). ఈ నిషిద్ధతాలు చాలా ప్రబలిపోయాయి. అనేక మంది ముస్లిములు వాటికి పాల్పడుతున్నారు. అయితే వాటిని స్పష్టపరచి వాటికి దూరంగా ఉండమని ఉపదేశించడమే నా ముఖ్య ఉద్దేశ్యం. అల్లాహ్ నాకు, నా ముస్లిం సోదరులకు సన్మార్గం, సద్భాగ్యం, ఆయన కట్టుబాట్ల వద్ద ఆగిపోయే, నిషిద్ధతాలకు దూరంగా ఉండే భాగ్యం ప్రసాదించుగాక. సర్వ చెడుల నుండి కాపాడుగాక. అల్లాహ్ యే ఉత్తమ రక్షకుడు. ఆయన గొప్ప కరుణామయుడు.

(1) కొందరు పండితులు నిషిద్ధతాలకు లేదా దాని కొంత భాగం; 'ఘోర పాపాలు' లాంటి కొన్ని పుస్తకాలు రచించారు. అయితే నిషిద్ధతాలకు సంబంధించిన మంచి పుస్తకాల్లో ఇబ్ను నుహాస్ దిమిష్ఖీ రహిమహుల్లాహ్ గారి రచన 'తంబీహుల్ గాఫిలీన్ అన్ అఅ్మాలిల్ జాహిలీన్' ఒకటి.

## అల్లాహ్‌కు భాగస్వామిని కల్పించుట (షిర్క్)

ఇది నిషిద్ధతాల్లో ఘోరాతిఘోరమైనది. దీనికి ఆధారం అబూ బక్ర రజియల్లాహు అన్హు ఉల్లేఖించిన ఈ హదీసుః

(أَلَا أُنَبِّئُكُمْ بِأَكْبَرِ الْكَبَائِرِ) ثَلَاثًا ، قَالُوا: بَلَى يَا رَسُولَ الله قَالَ: الْإِشْرَاكُ بِالله).

"ఘోరపాపాల్లోనే మరీ ఘోరమైన పాపం ఏదో తెలుపనా?" అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మూడు సార్లు ప్రశ్నించారు. దానికి వారన్నారుః తప్పక తెలుపండి ప్రవక్త అని. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః "అల్లాహ్‌కు భాగస్వాములను కల్పిం చుట". (బుఖారి 2654, ముస్లిం 87).

అల్లాహ్ షిర్క్ తప్ప ఏ పాపాన్నైనా క్షమించగలడు. దానికి ప్రత్యేకమైన పశ్చాత్తాపంతో క్షమాభిక్ష కోరడం (తౌబా చేయడం) తప్పనిసరి. అల్లాహ్ ఇలా ఆదేశించాడుః

﴿إِنَّ اللَّهَ لَا يَغْفِرُ أَنْ يُشْرَكَ بِهِ وَيَغْفِرُ مَا دُونَ ذَلِكَ لِمَنْ يَشَاءُ﴾ [النساء:٤٨]

**﴿నిశ్చయంగా అల్లాహ్ తనకు భాగస్వామిని కల్పించటాన్ని ఏ మాత్రం క్షమించడు. అది తప్ప దేనినయినా తాను కోరినవారిని క్షమిస్తాడు﴾**. (నిసా 4: 48).

షిర్క్‌లో ఒక రకం పెద్ద/ఘోరమైన షిర్క్ (షిర్కె అక్బర్). ఇది ఇస్లాం నుండి బహిష్కరణకు కారణమవుతుంది. తౌబా చేయకుండా అదే స్థితిలో మరణించేవాడు నరకంలో ప్రవేశించి అందులో శాశ్వతంగా ఉంటాడు. ముస్లిం సమాజంలో ప్రబలి ఉన్న ఈ రకమైన షిర్క్ యొక్క కొన్ని రూపాలు ఈ క్రింది విధంగా ఉన్నాయిః

## 1. సమాధుల పూజ

సమాధులను పూజించడం, మరణించి సమాధుల్లో ఉన్న వలీలు (పుణ్యపురుషులు) అవసరాలను తీరుస్తారని, కష్టాలను తొలిగిస్తారని నమ్మడం మరియు అల్లాహ్ ఆధీనంలోనే ఉన్నదాని సహాయం వారితో కోరడం, వారితో మొరపెట్టుకోవడం లాంటివి పెద్ద షిర్క్‌లో లెక్కించ బడతాయి. అల్లాహ్ ఆదేశం చదవండిః

﴿ وَقَضَىٰ رَبُّكَ أَلَّا تَعْبُدُوا إِلَّا إِيَّاهُ ﴾ [الإسراء:٢٣]

**﴿మీ ప్రభువు తనను తప్ప ఇతరులను మీరు ఆరాధింపకూడదని ఆదేశించాడు﴾**. (బనీఇస్రాఈల్ 17: 23).

అదే విధంగా చనిపోయిన ప్రవక్తలతో, పుణ్యాత్ములతో ఇంకెవరితోనైనా వారి సిఫారసు పొందుటకు, తమ కష్టాలు దూరమగుటకు వారితో దుఆ చేయడం కూడా షిర్క్. చదవండి అల్లాహ్ యొక్క ఈ ఆదేశం:

﴿ أَمَّنْ يُجِيبُ الْمُضْطَرَّ إِذَا دَعَاهُ وَيَكْشِفُ السُّوءَ وَيَجْعَلُكُمْ خُلَفَاءَ الْأَرْضِ أَإِلَٰهٌ مَعَ اللَّهِ ﴾ [النمل:٦٢]

**﴿బాధితుడు మొరపెట్టుకున్నప్పుడు అతని మొరలను ఆలకించి అతని బాధను తొలగించేవాడు ఎవడు? భూమిపై మిమ్మల్ని ప్రతినిధులుగా చేసినవాడు ఎవడు? అల్లాహ్‌తో పాటు (ఈ పనులు చేసే) మరొక దేవుడు కూడ ఎవడైనా ఉన్నాడా?﴾**. (నమ్ల్ 27: 62).

కొందరు కూర్చున్నా, నిలబడినా, జారిపడినా తమ పీర్, ముర్షిదుల నామములను స్మరించుటయే తమ అలవాటుగా చేసుకుంటారు. ఎప్పుడు ఏదైనా క్లిష్టస్థితిలో, కష్టంలో, ఆపదలో చిక్కుకున్నప్పుడు ఒకడు యా ముహమ్మద్ అని, మరొకడు యా అలీ అని, ఇంకొకడు యా హుసైన్

అని, మరి కొందరు యా బదవీ, యా జీలానీ, యా షాజులీ, యా రిఫాఈ, యా ఈద్ రూస్, యా సయ్యిద జైనబ్, యా ఇబ్ను ఉల్వాన్ అని, యా గౌస్ అల్ మదద్ అని, యా ముఈనుద్దీన్ చిష్తీ అని, యా గరీబున్నవాజ్ అని, నానా రకాలుగా పలుకుతారు. కాని అల్లాహ్ ఆదేశం ఏమిటని గమనించరుః

﴿إِنَّ الَّذِينَ تَدْعُونَ مِنْ دُونِ اللهِ عِبَادٌ أَمْثَالُكُمْ فَادْعُوهُمْ فَلْيَسْتَجِيبُوا لَكُمْ إِنْ كُنْتُمْ صَادِقِينَ﴾ [الأعراف:١٩٤]

**﴿అల్లాహ్‌ను వదలి మీరు వేడుకుంటున్న వారు మీ మాదిరిగానే కేవలం దాసులు. మీరు వారిని ప్రార్థించి చూడండి. మీకు వారి పట్ల ఉన్న భావాలు నిజమే అయితే మీ ప్రార్థనలకు వారు సమాధానం ఇవ్వాలి﴾**. (అఅ్ రాఫ్ 7: 194).

కొందరు సమాధి పూజారులు సమాధుల ప్రదక్షిణం చేస్తారు. వాటి మూలమూలలను చుంబిస్తారు. చేతులు వాటికి తాకించి తమ శరీరంపై పూసుకుంటారు. వాటి గడపను చుంబిస్తారు. దాని మట్టిని తీసుకొని తమ ముఖాలకు రుద్దుకుంటారు. వాటిని చూసినప్పుడు సాష్టాంగ పడతారు (సజ్దా చేస్తారు). తమ అవసరాలను కోరతూ రోగాల నుండి స్వస్థత పొందు టకు, సంతానం కావాలని, అవసరం తీరాలని వాటి యదుట భయభీతితో, వినయవినమ్రతలతో నిలబడతారు. ఒక్కోసారి సమాధిలో ఉన్నవారిని ఉద్దేశించి ఇలా పిలుస్తారు కూడాః యా సయ్యిదీ! ఓ మేరే బాబా! నేను చాలా దూరం నుండి మీ సమక్షంలో హాజరయ్యాను, నాకు ఏమీ ప్రసాదించకక వెనక్కు త్రిప్పి పంపుతూ అవమాన పరచకు. కాని అల్లాహ్ ఆదేశం ఏముందో గమనించారా?

﴿ وَمَنْ أَضَلُّ مِمَّنْ يَدْعُو مِنْ دُونِ اللهِ مَنْ لَا يَسْتَجِيبُ لَهُ إِلَى يَوْمِ الْقِيَامَةِ وَهُمْ عَنْ دُعَائِهِمْ غَافِلُونَ ﴾ [الأحقاف:٥]

**﴿అల్లాహ్ ను వదలి ప్రళయం వరకు తమ ప్రార్థనలను విని సమాధాన మివ్వలేనటువంటి వారిని ప్రార్థించే వారికంటే, ఎక్కువ మార్గభ్రష్టులెవరు? మరియు వారు వీరి (ప్రార్థించేవారి) ప్రార్థనలను ఎరుగకుండా ఉన్నారు﴾.** (అహ్ఖాఫ్ 46: 5).

ఇంకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రబోధించారుః

(مَنْ مَاتَ وَهْوَ يَدْعُو مِنْ دُونِ اللهِ نِدًّا دَخَلَ النَّارَ)

"ఎవరు అల్లాహ్‌ను కాదని ఇతరులను ప్రార్థిస్తూ/దుఆ చేస్తూ చనిపోతాడో అతను నరకంలో ప్రవేశిస్తాడు". (బుఖారి 4497).

కొందరు సమాధుల వద్ద తమ తల కొరిగించుకుంటారు. 'సమాధుల హజ్ చేసే విధానం' అన్న పేరుగల పుస్తకాలు కొందరి వద్ద లభిస్తాయి. విశ్వవ్యవస్థ నిర్వహణ శక్తి మరియు లాభనష్టాలు చేకూర్చే శక్తి వలీలకు ఉన్నదని కొందరు నమ్ముతారు. కాని అల్లాహ్ యొక్క ఈ ఆదేశం పట్ల వారు ఎలా అంధులైపోయారో గమనించండిః

﴿ وَإِنْ يَمْسَسْكَ اللهُ بِضُرٍّ فَلَا كَاشِفَ لَهُ إِلَّا هُوَ وَإِنْ يُرِدْكَ بِخَيْرٍ فَلَا رَادَّ لِفَضْلِهِ ﴾

[يونس:١٠٧]

**﴿ఒకవేళ అల్లాహ్ నిన్ను ఏదైనా ఆపదకు గురి చేస్తే స్వయంగా ఆయన తప్ప ఆ ఆపదను తొలగించేవారు ఎవరూ లేరు. ఇంకా ఆయన గనక నీ విషయంలో మేలు చేయాలని సంకల్పిస్తే ఆయన అనుగ్రహాన్ని మల్లించే వాడు కూడా ఎవడూ లేడు﴾.** (యూనుస్ 10: 107).

## 2. మొక్కుబడులు

అల్లాహ్ ను కాకుండా ఇతరుల పేరున మొక్కుకొనుట షిర్క్ అవుతుంది. ఈ రోజుల్లో ప్రజలు సమాధిలో ఉన్నవారి పేరున దీపాలు, కొవ్వత్తులు, కోళ్ళు, ఆస్తులు మొదలగునవి ఇస్తానని మొక్కుకుంటారు. అయితే ఇది ఘోరమైన షిర్క్ అన్న విషయం మరచిపోతారు.

## 3. జిబహ్ చేయుట

అల్లాహ్ తప్ప ఇతరుల కొరకు జిబహ్ చేయుట (జంతువును బలి ఇచ్చుట) షిర్క్. అల్లాహ్ ఆదేశం చదవండిః

﴿فَصَلِّ لِرَبِّكَ وَانْحَرْ﴾ [الكوثر:٢]

**﴾నీ ప్రభువు కొరకే నమజు చేయు మరియు ఖుర్బానీ ఇవ్వు﴿.** (కౌసర్ 108: 2).

అంటే అల్లాహ్ కొరకు మరియు అల్లాహ్ పేరుతో మాత్రమే జిబహ్ చేయి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించారుః

لَعَنَ اللهُ مَنْ ذَبَحَ لِغَيْرِ الله

"అల్లాహ్ కు కాక ఇతరుల కోసం జిబహ్ చేయువానిపై అల్లాహ్ శపించాడు". (ముస్లిం 1978).

జిబహ్‌లో రెండు నిషేధాలు ఏకమవుతాయి. (1) అల్లాహ్‌కు తప్ప ఇతరుల కోసం జిబహ్. (2) అల్లాహ్ పేరుతో కాకుండా ఇతరుల పేరుతో జిబహ్. ఈ రెండు కారణాల వల్ల ఆ జంతువు మాంసం తినడం యోగ్యం కాదు. ఈ రోజుల్లో జిన్నుల పేరు మీద జిబహ్ చేసే షిర్క్ ప్రభలి ఉంది. అదేమనగా; ఇల్లు కొనుగోళు చేసినా, నిర్మించినా అందులో ఎక్కడైనా లేదా ప్రత్యేకించి దాని గడప మీద, అలాగే బావి త్రవ్వినా, అక్కడే ఓ

జంతువు జిబహ్ చేస్తారు. అది షైతాన్ (భూతాల)కు భయపడి, వాని నష్టం నుండి దూరముండుటకు వాని పేరు మీద జిబహ్ చేస్తారు. (వాస్త వేమిటంటే అల్లాహ్‌ను కాక ఇతరులతో భయపడరాదు. ఇలాంటి జిబహ్ చేయరాదు). (తైసీరుల్ అజీజుల్ హమీద్ 158. దారుల్ ఇఫ్తా ముద్రణ).

## 4. అల్లాహ్ హరాం చేసినదానిని హలాల్ చేయుట, లేదా అల్లాహ్ హలాల్ చేసిన దానిని హరాం చేయుట

అల్లాహ్ హరాం చేసినదానిని హలాల్ చేయుట, లేదా అల్లాహ్ హలాల్ చేసినదానిని హరాం చేయుట, లేదా ఇలాంటి హక్కు అల్లాహ్ తప్ప ఇత రులకు ఉంది అని నమ్మట, లేదా సమస్యల తీర్పు కొరకు ఇస్లాం ధర్మం కాకుండా ఇతర న్యాయస్థానాలకు వెళ్ళుట, మరియు ఇస్లామీయ చట్టాలతో కాకుండా ఇతర చట్టాలతో తీర్పు కోరుట, లేదా అది యోగ్యమేనని సంతో షంగా నమ్మట ఎంతటి భయంకరమైన అవిశ్వాసములోకి వస్తుందో ఈ ఆయతు ద్వారా తెలుసుకోండి.

﴿ اتَّخَذُوا أَحْبَارَهُمْ وَرُهْبَانَهُمْ أَرْبَابًا مِنْ دُونِ اللهِ ﴾ [التوبة:٣١]

﴿**వారు (యూదులుక్రైస్తవులు) అల్లాహ్‌ను కాదని తమ పండితులను, తమ సన్యాసులను తమ ప్రభువులుగా చేసుకున్నారు**﴾. (తౌబా 9: 31).

ఈ ఆయతు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పఠిస్తుండగా, అదీ బిన్ హాతిం రజియల్లాహు అన్హు విని, ప్రవక్తా! యూదులు, క్రైస్తవులు తమ పండితులను, సన్యాసులను ఆరాధించేవారు కారు కదా? అని చెప్పగా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "అవును, కాని అల్లాహ్ హరాం చేసిన దానిని వారి పండితులు, సన్యాసులు హలాల్ చేస్తే వారు దానిని హలాల్ గానే భావించేవారు. ఇంకా అల్లాహ్ హలాల్ చేసినదానిని వారి పండితులు, సన్యాసులు హరాం చేస్తే వారు దానిని హరాంగానే భావించేవారు. కనుక

ఇది వారిని ఆరాధించినట్లు" అని సమాధానం చెప్పారు. (బైహఖీ ఫీ సుననిల్ కుబ్రా 10/116, తిర్మిజి 3095, ఇది హసన్ అని షేఖ్ అల్బానీ గాయతుల్ మరాం 19లో తెలిపారు).

నిషేధితాలను నిషేధంగా నమ్మనివారు యూదులు, క్రైస్తవులు మరియు బహుదైవారాధకులు అని అల్లాహ్ ఈ క్రింది ఆయతులలో స్పష్టం చేశాడుః

﴿ وَلَا يُحَرِّمُونَ مَا حَرَّمَ اللهُ وَرَسُولُهُ وَلَا يَدِينُونَ دِينَ الْحَقِّ ﴾ [التوبة:٢٩]

**﴾అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త నిషిద్ధంగా నిర్ణయించిన దానిని వారు నిషిద్ధంగా భావించరు. ఇంకా సత్యధర్మాన్ని వారు తమ ధర్మంగా చేసుకోరు﴿**. (తౌబా 9: 29).

﴿ قُلْ أَرَأَيْتُمْ مَا أَنْزَلَ اللهُ لَكُمْ مِنْ رِزْقٍ فَجَعَلْتُمْ مِنْهُ حَرَامًا وَحَلَالًا قُلْ آللهُ أَذِنَ لَكُمْ أَمْ عَلَى اللهِ تَفْتَرُونَ ﴾ [يونس:٥٩]

**﴾ఇలా అనుః మీరు ఆలోచించరా! అల్లాహ్ మీ కొరకు అవతరింపజేసిన జీవనోపాధిలో నుండి మీరు స్వయంగానే కొన్నింటిని హరాం చేసుకున్నారు. మరికొన్నింటిని హలాల్ చేసుకున్నారు. ఇలా అడుగుః ఇలా చేయడానికి అల్లాహ్ మీకు అనుమతించాడా? లేదా మీ బూటక కల్పనలను అల్లాహ్‌కు అంటగట్టుతున్నారా?﴿**. (యూనుస్ 10: 59).

## *5. చేతబడి*

చేతబడి (చేయుట, చేయించుట, నేర్పుట, నేర్చుకొనుట) అవిశ్వాసం లో లెక్కించబడుతుంది. అది వినాశనానికి గురి చేసే ఏడు మహాపాపాల్లో ఒకటి. అది నష్టమే కలుగజేస్తుంది తప్ప ఏమీ లాభం కలగజేయదు. దానిని నేర్చుకొనుట గురించి అల్లాహ్ ఇలా తెలిపాడుః

﴿ وَيَتَعَلَّمُونَ مَا يَضُرُّهُمْ وَلَا يَنفَعُهُمْ ﴾ [البقرة:١٠٢]

**﴿వారు నేర్చుకునేది వారికి నష్టం కలిగించేదే కాని లాభం కలిగించేది ఎంత మాత్రం కాదు﴾**. (బఖర 2: 102). మరో చోట ఇలా సెలవిచ్చాడుః

﴿ وَلَا يُفْلِحُ السَّاحِرُ حَيْثُ أَتَىٰ ﴾ [طه:٦٩]

**﴿మాంత్రికుడు ఎన్నడూ సఫలుడు కానేరడు. వాడు ఎటు నుంచి, ఎలా వచ్చినా సరే﴾**. (తాహా 19: 69).

చేతబడి చేయువాడు అవిశ్వాసి. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడుః

﴿ وَمَا كَفَرَ سُلَيْمَانُ وَلَٰكِنَّ الشَّيَاطِينَ كَفَرُوا يُعَلِّمُونَ النَّاسَ السِّحْرَ وَمَا أُنزِلَ عَلَى الْمَلَكَيْنِ بِبَابِلَ هَارُوتَ وَمَارُوتَ وَمَا يُعَلِّمَانِ مِنْ أَحَدٍ حَتَّىٰ يَقُولَا إِنَّمَا نَحْنُ فِتْنَةٌ فَلَا تَكْفُرْ ﴾ [البقرة:١٠٢]

**﴿సులైమాను ఎన్నడూ అవిశ్వాసానికి ఒడిగట్టలేదు. అసలు అవిశ్వాసానికి పాల్పడినది ప్రజలకు చేతబడిని బోధించే షైతానులే. వారు *హారూత్, మారూత్* దేవదూతల ద్వారా (ఇరాఖ్‌లోని) బాబీలోనియాలో అవతరింప జేసినదాని వెంట బడ్డారు. ఎవడికైనా ఆ విద్యను నేర్పినప్పుడు ఆ దేవ దూతలు స్పష్టంగా ఇలా హెచ్చరిక చేసేవారుః జాగ్రత్త! మేము (మానవు లకు) కేవలం ఒక పరీక్ష మాత్రమే. కనుక మీరు (జాలవిద్యను నేర్చుకొని) అవిశ్వాసులు కాకండి﴾**. (బఖర 2: 102).

మాంత్రికుని గురించిన ఆదేశమేమిటంటే అతడ్ని హతమార్చాలి. అతని సంపద కూడా నిషిద్ధమైన చెడు సంపద. అజ్ఞానులు, దుర్మార్గులు, బలహీన విశ్వాసులు మాంత్రికుల వద్దకు వెళ్ళి , ఇతురలపై అన్యాయం, ధౌర్జన్యం చేయడానికి, లేదా ప్రతీకారం తీర్చుకోడానికి చేతబడి చేయిస్తారు. మరికొందరు తనపై చేయబడిన చేతబడిని దూరం

చేయించుకోడానికి మాంత్రికుని వద్దకు వెళ్ళి ఓ నిషిద్ధ కార్యానికి పాల్పడతారు. ఇలాంటప్పుడు మాంత్రికుల వద్దకు వెళ్ళకుండా అల్లాహ్ వైపునకు మరలి, 'ముఅవ్విజాత్' వంటి అల్లాహ్ పవిత్రవచనాల ఆధారంగా అల్లాహ్ తో స్వస్థత కోరాలి. (ముఅవ్విజాత్ అంటే సూర ఫలఖ్, సూర నాస్ మరియు దీనికి సంబంధించిన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నేర్పిన దుఆలు).

## *6. కహాన, అర్రాఫ[1]*

కాహిన్ మరియు అర్రాఫ్, వీరిద్దరూ అగోచర జ్ఞానం గలదని ఆరోపణ చేసినందుకు సర్వోత్తముడైన అల్లాహ్ పట్ల అవిశ్వాసానికి పాల్పడ్డారు. వాస్తవమేమిటంటే అగోచర జ్ఞానం అల్లాహ్ తప్ప ఎవరికీ లేదు. వీరు అమాయకుల నుండి సొమ్ము కాజేసుకొనుటకు వారిని తమ వలలో చిక్కించుకుంటారు. అందుకు ఎన్నో రకాల సాధనాలు ఉపయోగిస్తారు. ఉదాహరణకుః భూమిపై రేఖలు గీసి, గవ్వలకు రంధ్రాలు చేసి తాయత్తు కట్టి, అరచేతిలో, పాత్ర అడుగులో, గాజులో, అద్దంలో చూసి మంత్రాలు చదివి (భవిష్యం తెలిపే ఆరోపణ చేస్తారు). వారు చెప్పే విషయాల్లో ఎప్పుడైనా ఒక్కసారి ఒక్కటి సత్యమైనా 99 సార్లు అబద్ధాలే ఉంటాయి. కాని ఈ అసత్యవాదులు ఒక్కసారి చెప్పే నిజాన్ని మాత్రమే అమాయకులు గుర్తు పెట్టుకొని తమ భవిష్యత్తు మరియు వివాహ, వ్యాపారాల్లో అదృష్టం – దురదృష్టం, ఇంకా తప్పిపోయిన వస్తువుల గురించి తెలుసుకోవడానికి వారి వద్దకు వెళ్తుంటారు. ఎవరు వారి మాటను సత్యం, నిజం అని నమ్మి

---

[1] **కహాన** అంటే భవిష్యత్తులో సంభవించేవాటిని, మనసులో ఉండేవాటిని తెలుపుట. ఇలా తెలిపేవాడు **కాహిన్**. **అర్రాఫ** అంటే కొన్ని మూల విషయాల ఆధారంగా దొంగలించబడిన వస్తువులను, కనబడని, తప్పిపోయిన వస్తువులను తెలుపుతానని ఆరోపించుట. ఇలా ఆరోపించేవాడు **అర్రాఫ్**.

తారో వారు అవిశ్వాసులవుతారు. ఇస్లాం నుండి బహిష్కరించబడతారు. దీని నిరూపణ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ హదీసుః

مَنْ أَتَى كَاهِنًا أَوْ عَرَّافًا فَصَدَّقَهُ بِمَا يَقُولُ فَقَدْ كَفَرَ بِمَا أُنْزِلَ عَلَى مُحَمَّدٍ ﷺ

"ఎవడు కాహిన్ లేక అర్రాఫ్ వద్దకు వచ్చి అతను చెప్పినదానిని సత్యం అని నమ్ముతాడో అతడు ముహమ్మద్ ﷺ పై అవతరించినదానిని తిరస్కరించినవాడవుతాడు". (ముస్నద్ అహ్మద్ 2/429, సహీహుల్ జామి 5939).

ఒకవేళ వారి వద్దకు వెళ్ళేవాడు వారికి అగోచర జ్ఞానం కలదని, వారి మాట సత్యం అని నమ్మక కేవలం చూడడానికి, అనుభవం కొరకు వెళ్తే అతడు అవిశ్వాసి కాడు. కాని అతని నలభై రోజుల నమాజు అల్లాహ్ వద్ద స్వీకరించబడదు. దీనికి నిరూపణ ప్రవక్త ﷺ యొక్క ఈ హదీసుః

مَنْ أَتَى عَرَّافًا فَسَأَلَهُ عَنْ شَيْءٍ لَمْ تُقْبَلْ لَهُ صَلَاةٌ أَرْبَعِينَ لَيْلَةً

"ఎవరైతే అర్రాఫ్ వద్దకు వచ్చి అతనిని ఏదైనా విషయం అడుగుతాడో అతని నలభై రోజుల నమాజు అంగీకరించబడదు". (ముస్లిం 2230).

అయినా నమాజు మాత్రం చదవడం మరియు తౌబా చేయడం (జరిగిన తప్పుపై పశ్చాత్తాప పడడం) తప్పనిసరి.

## *7. నక్షత్రాల ప్రభావ విశ్వాసం*

మానవ జీవితంలో, విశ్వంలో సంభవించే సంఘటనల్లో నక్షత్రాల ప్రభావం ఉంటుందని విశ్వసించుట కూడా షిర్క్.

عَنْ زَيْدِ بْنِ خَالِدٍ الْجُهَنِيِّ أَنَّهُ قَالَ صَلَّى لَنَا رَسُولُ اللهِ ﷺ صَلَاةَ الصُّبْحِ بِالْحُدَيْبِيَةِ عَلَى إِثْرِ سَمَاءٍ كَانَتْ مِنْ اللَّيْلَةِ فَلَمَّا انْصَرَفَ أَقْبَلَ عَلَى النَّاسِ فَقَالَ: هَلْ تَدْرُونَ مَاذَا قَالَ رَبُّكُمْ ، قَالُوا: اللهُ وَرَسُولُهُ أَعْلَمُ ، قَالَ: أَصْبَحَ مِنْ عِبَادِي مُؤْمِنٌ بِي

وَكَافِرٌ فَأَمَّا مَنْ قَالَ مُطِرْنَا بِفَضْلِ اللهِ وَرَحْمَتِهِ فَذَلِكَ مُؤْمِنٌ بِي وَكَافِرٌ بِالْكَوْكَبِ وَأَمَّا مَنْ قَالَ بِنَوْءِ كَذَا وَكَذَا فَذَلِكَ كَافِرٌ بِي وَمُؤْمِنٌ بِالْكَوْكَبِ

జైద్ బిన్ ఖాలిద్ జుహనీ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః హుదైబియా ప్రాంతంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాకు నమాజు చేయించారు. అదే రాత్రి వర్షం కురిసింది. నమాజు ముగించి ప్రజల వైపునకు తిరిగి "మీ ప్రభువు ఏమన్నాడో మీకు తెలుసా?" అని అడిగారు. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకే బాగా తెలుసు అని సహచరులు సమాధానం పలికారు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ఇలా తెలిపాడని విశదీకరించారుః "ఈ రోజు ఉదయం నా దాసుల్లో కొందరు విశ్వాసులయ్యారు మరికొందరు అవిశ్వాసులయ్యారు. అల్లాహ్ దయవలన మాకు వర్షం కురిసింది అని అన్నవారు తారాబలాన్ని నిరాకరించి, నన్ను విశ్వసించిన వారయ్యారు. దీనికి భిన్నంగా ఫలాన నక్షత్ర ప్రభావంతో వర్షం కురిసింది అన్నవారు నక్షత్ర విశ్వాసులయి, నన్ను తిరస్కరించిన వారయ్యారు". (బుఖారి 846, ముస్లిం 71).

అదే విధంగా పత్రిక, మ్యాగ్జిన్లలో వచ్చే రాశిచక్ర వివరాలను చదివి, అవి నక్షత్రాల ప్రభావంతోనే ఉంటాయని విశ్వసిస్తే అతను బహుదైవారాధకుడవుతాడు. ఒకవేళ అతను తృప్తి కొరకు చదివితే పాపాత్ముడవుతాడు. ఎందుకనగా? షిర్క్ విషయాలను చదివి తృప్తి పొందడం యోగ్యం కాదు, దానిని విశ్వసించాలని షైతాన్ ప్రేరేపించవచ్చు కూడా, అప్పుడు అది చదవడం ఒక షిర్క్ పని కోసం ఆధారంగా మారిపోతుంది.

## 8. లాభం లేని దాంట్లో లాభం ఉందని విశ్వసించుట

అల్లాహ్ ఏ దానిలో లాభం తెలుపలేదో, అందులో లాభం ఉందని విశ్వసించుట కూడా షిర్క్ లోకి వస్తుంది. ఉదాహరణకుః కాహిన్, లేదా మాంత్రికుని మాటల్లో పడి లేదా తాతముత్తాతల ఆచారాన్ని అనుసరిస్తూ తాయత్తులు, దారాలు, గవ్వలు, కడాలు వగైరాలు తమ మెడలో, తమ సంతానానికి, బండ్లల్లో, ఇండ్లల్లో దిష్టి దూరం కావాలని ఉపయోగించట, వివిధ రకాల రత్నాలు గల ఉంగరాలు ఉపయోగించి కష్టాలు రావని, వచ్చినా దూరమవుతాయని విశ్వసించుట. ఇది అల్లాహ్ పై నమ్మకానికి వ్యెతిరేకం. దీని వలన మరింత బలహీనత, రోగం పెరుగుతుంది. అంతే కాదు ఇది నిషిద్ధమైన చికిత్స పద్ధతి. అనేక తాయత్తుల్లో స్పష్టమైన షిర్క్, షైతానుల సహాయం, అర్థం లేని గీతలు, వ్రాతలు ఉంటాయి. మరి కొందరు గారడీవాళ్లు (Juggers) ఖుర్ఆన్ ఆయతులతో షిర్క్ పదాలు కలిపి వ్రాస్తారు. ఇంకొందరు ఖుర్ఆన్ ఆయతులు బహిష్టు రక్తంతో, ఇతర మలినమైన వస్తువులతో వ్రాస్తారు. అందుకే పైన ప్రస్తావించబడిన వాటిని ఉపయోగించుట నిషిద్ధం. దీనికి నిరూపణ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఈ హదీసుః

مَنْ عَلَّقَ تَـمِيمَةً فَقَدْ أَشْـرَكَ

"ఎవరు తాయత్తు వేసుకుంటారో అతను షిర్క్ చేసినవాడవుతాడు". (ముస్నద్ అహ్మద్ 4/156. సహీహ 492).

తాయత్తులు వగైరాలు ఉపయోగించేవారు లాభనష్టాలు చేకూర్చేవాడు అల్లాహ్ కాక, అవేనని నమ్మితే అతను ఘోరమైన పెద్ద షిర్క్‌కు పాల్పడిన వాడవుతాడు. ఒకవేళ అవి లాభనష్టాలకు సాధనం అని నమ్మితే, అల్లాహ్ వాటిని సాధనంగా చేయలేదు గనక అతను చిన్న షిర్క్‌కు పాల్పడినవా డవుతాడు. అప్పుడు ఇది కారణాలకు సంబంధించిన షిర్క్ అవుతుంది.

## 9. ఆరాధనలో ప్రదర్శనాబుద్ధి

సత్కార్యం యొక్క షరతుల్లో; ప్రదర్శనాబుద్ధికి అతిదూరంగా మరియు ప్రవక్త పద్ధతికి అనుకూలంగా దానిని చేయుట తప్పనిసరి. ఏదైనా ఆరాధన ప్రజలు చూడడానికి చేసేవాడు షిర్క్ చేసినవాడవుతాడు. అతని ఆరాధన వ్యర్థం అవుతుంది. ఉదాహరణకుః ప్రజలు చూసి మెచ్చుకోవాలన్న ఉద్దే శ్యంతో నమాజు చేయు వ్యక్తి. అల్లాహ్ ఈ ఆదేశం చదవండిః

﴿إِنَّ الْمُنَافِقِينَ يُخَادِعُونَ اللهَ وَهُوَ خَادِعُهُمْ وَإِذَا قَامُوا إِلَى الصَّلَاةِ قَامُوا كُسَالَى يُرَاءُونَ النَّاسَ وَلَا يَذْكُرُونَ اللهَ إِلَّا قَلِيلًا﴾ [النساء:١٤٢]

**﴿కపటవిశ్వాసులు అల్లాహ్‌ను మోసగించుతున్నారు. కాని ఆయనే వారిని మోసంలో పడవేశాడు. వారు నమాజు కొరకు నిలుబడినా బద్ధకంగా, కేవలం ప్రజలకు చూపేందుకే నిలబడతారు. అల్లాహ్‌ను అతి తక్కువగా స్మరిస్తారు﴾**. (నిసా 4: 142).

అదే విధంగా ఏదైనా గొప్ప కార్యం చేస్తున్నప్పుడు నలువైపుల దాని సమాచారం చేరాలని, ప్రజల్లో పేరుప్రఖ్యాతులు ప్రాప్తించాలని ఉద్దేశిస్తే షిర్క్ లో పడినట్లే. క్రింద ఇవ్వబడిన హెచ్చరికకు గురి అయినట్లే; ఇబ్ను అబ్బాస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించిన హదీసులో ఉందిః

مَنْ سَمَّعَ سَمَّعَ اللهُ بِهِ وَمَنْ رَاءَى رَاءَى اللهُ بِهِ

"ఎవరు ప్రఖ్యాతి కొరకు (ఏ పని అయితే చేస్తాడో) అల్లాహ్ దాని వలన అతనికి ప్రఖ్యాతి ప్రసాదిస్తాడు. ఎవరు చూపుగోలు కొరకు (ఏ పనైతే చేస్తాడో) అల్లాహ్ దాని వలన అదీ అతనికి ప్రసాదిస్తాడు". (కాని పరలోకసాఫల్యం ప్రాప్తించదు). (ముస్లిం 2986).

ఎవరైనా ఏదైనా ఆరాధన చేస్తూ అల్లాహ్ సంతృప్తితో పాటు ప్రజల నుండి కీర్తి పొందాలని ఆశిస్తాడో అతని ఆ ఆరాధన వ్యర్థం అవుతుంది. హదీసె ఖుదుసిలో ఇలా వచ్చిందిః

أَنَا أَغْنَى الشُّرَكَاءِ عَنْ الشِّرْكِ مَنْ عَمِلَ عَمَلًا أَشْرَكَ فِيهِ مَعِي غَيْرِي تَرَكْتُهُ وَشِرْكَهُ

"నేను ఇతర సహవర్తులకంటే అధికంగా షిర్క్ కు అతీతుణ్ణి. ఎవరైతే మంచి పని చేసి అందులో మరెవరినైనా నాకు భాగస్వామిగా నిలబెడితే నేను అతన్ని అతని షిర్క్ తో పాటు వదిలేస్తాను". (ముస్లిం 2985).

ఎవరైతే ఒక మంచి కార్యం కేవలం అల్లాహ్ సంతృప్తి ఉద్దేశంతోనే మొదలుపెట్టాడు, కాని ఆ తర్వాత ప్రదర్శనాబుద్ధి గుణం చోటు చేసుకుంది, అలాంటప్పుడు ఆ మనిషి దాన్ని అసహ్యించుకొని, పూర్తి ప్రయత్నంతో దాన్ని దూరం చేస్తే అతని ఆ పని సరియైనది. ఒకవేళ అతను దానితో తృప్తి పడి, అది అతని మనస్సులో స్థిరపడితే అధిక సంఖ్యాక ధర్మవేత్తల ప్రకారం ఆ పని వ్యర్థం.

## 10. అపశకునం

﴿فَإِذَا جَاءَتْهُمُ الْحَسَنَةُ قَالُوا لَنَا هَٰذِهِ وَإِن تُصِبْهُمْ سَيِّئَةٌ يَطَّيَّرُوا بِمُوسَىٰ وَمَن مَّعَهُ﴾

**﴿ఆ పిదప వారికి మంచికాలం వచ్చినపుడు వారుః మేము దీనికే అర్హులం అని అనేవారు. కాని వారికి కష్టకాలం దాపురించినపుడు, వారు మూసా మరియు అతనితో పాటు ఉన్నవారిని తమకు అపశకునంగా పరిగణించేవారు﴾**. (అల్ అరాఫ్ 7: 131).

అరబ్బుల్లో ఎవరైనా ప్రయాణం లేదా మరేదైనా పని చేయదలినపుడు ఏదైనా పక్షిని వదిలేవాడు. అది కుడి వైపునకు ఎగిరిపోతే మంచి శకునంగా భావించి ఆ పని, ప్రయాణం చేసేవాడు. ఒకవేళ అది ఎడమ వైపునకు

ఎగిరిపోతే అపశకునంగా భావించి ఆ పనిని మానుకునేవాడు. అయితే "అపశకునం పాటించుట షిర్క్" అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్పష్టపరిచారు. (ముస్నద్ అహ్మద్ 1/389. సహీహుల్ జామి 3955).

తౌహీద్‌కు వ్యతిరేకమైన ఈ నిషిద్ధ విశ్వాసంలో ఈ క్రింది విషయాలు కూడా వస్తాయిః

కొన్ని మాసాలను అపశకునంగా పరిగణించుట. ఉదాహరణకుః రెండవ అరబీ మాసం సఫర్‌ను అపశకునంగా పరిగణించి అందులో వివాహం చేయక, చేసుకోకపోవుట. (మన దేశాల్లో కొందరు మొదటి నెల ముహర్రం ను అపశకునంగా పరిగణిస్తారు).

రోజులను అపశకునంగా పరిగణించుట. ఉదాహరణకుః ప్రతి నెలలోని చివరి బుధవారాన్ని పూర్తిగా అరిష్టదాయకమైనదిగా నమ్ముట.

నంబర్లలో 13వ నంబరును, పేర్లలో కొన్ని పేర్లను అపశకునంగా పరిగణించుట.

వికలాంగుడిని చూసి అపశకునంగా పరిగణించుట. ఉదాః దుకాణం తెరవడానికి పోతున్న వ్యక్తి దారిలో మెల్లకన్నువాడిని చూసి దుశ్శకునంగా పరిగణించి ఇంటికి తిరిగివచ్చుట. పై విషయాలన్ని నిషిద్ధమైన షిర్క్ పనులు. ఇలా అపశకునం పాటించేవారిని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అసహ్యించుకున్నారు. ఇమ్రాన్ బిన్ హుసైన్ ﷺ ఉల్లేఖనంలో ఉందిః

لَيْسَ مِنَّا مَنْ تَطَيَّرَ أَوْ تُطُيِّرَ لَهُ أَوْ تَكَهَّنَ أَوْ تُكُهِّنَ لَهُ أَوْ سَحَرَ أَوْ سُحِرَ لَه

"అపశకునం స్వయంగా పాటించేవాడు, లేదా ఇతరులతో తెలుసుకొని పాటించేవాడు, కహానత్ చేసేవాడు, చేయించుకునేవాడు, చేతబడి చేసేవాడు, చేయించేవాడు మాలోనివాడు కాడు". (తబ్రానీ ఫిల్ కబీర్ 18/162. సహీహుల్ జామి 5435).

ఎవరికైనా దుశ్శకున భావం కలిగితే వారు దాని ప్రాయశ్చితం ఈ క్రింది హదీసు ఆధారంగా చెల్లించాలి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారని అబ్దుల్లాహ్ బిన్ **అమ్ర్** రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః

مَنْ رَدَّتْهُ الطِّيَرَةُ مِنْ حَاجَةٍ فَقَدْ أَشْرَكَ قَالُوا يَا رَسُولَ الله مَا كَفَّارَةُ ذَلِكَ قَالَ أَنْ يَقُولَ أَحَدُهُمْ اللَّهُمَّ لا خَيْرَ إِلَّا خَيْرُكَ وَلَا طَيْرَ إِلَّا طَيْرُكَ وَلَا إِلَهَ غَيْرُكَ

"అపశకునం ఎవరినైనా తన పని నుండి ఆపినదో అతను షిర్క్ చేసినట్లు". ప్రవక్తా! అలాంటప్పుడు దాని ప్రాయశ్చితం ఏమిటి? అని సహచరులు అడిగారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారుః "ఈ దుఆ చదవండిః **అల్లాహుమ్మ లా ఖైర ఇల్లా ఖైరుక వలా తైర ఇల్లా తైరుక వ లా ఇలాహ గైరుక**". (నీ మంచి తప్ప ఎక్కడా మంచి లేదు. నీ శకునం తప్ప ఎక్కడా శకునం లేదు. నీవు తప్ప సత్యమైన ఆరాధ్యుడు ఎవ్వడూ లేడు). (అహ్మద్ 2/220. సహీహ 1065).

అనుకోకుండా ఒక్కోసారి ఎక్కువనో, తక్కువనో అపశకున భావాలు మనస్సులో కలుగుతాయి, అలాంటప్పుడు అల్లాహ్‌పై నమ్మకాన్ని దృఢ పరుచుకొనుటయే దాని యొక్క అతిముఖ్యమైన చికిత్స. అదే విషయాన్ని ఇబ్ను మస్ఊద్ రజియల్లాహు అన్హు ఇలా తెలిపారుః

“మనలో ప్రతి ఒక్కడు అపశకునానికి గురవుతాడు. కాని అల్లాహ్‌పై గల దృఢ నమ్మకం ద్వారా అల్లాహ్ దానిని దూరం చేస్తాడు”. (అబూదావూద్ 3910, సహీహ 430).

## 11. అల్లాహ్ తప్ప ఇతరుల ప్రమాణం

అల్లాహ్ తన సృష్టిలో తాను కోరిన దాని ప్రమాణం చేస్తాడు. కాని ఆయన సృష్టి అయిన మనం మాత్రం ఆయన తప్ప మరెవ్వరీ ప్రమాణం చేయరాదు. అనేక మంది నోట అల్లాహ్ తప్ప ఇతరుల ప్రమాణం ఏదైతే వెలువడుతుందో అది సరియైనది కాదు. ఎవరి ప్రమాణం చేయబడుతుందో అతడిని గౌరవించబడుతుందన్న మాట. ఇలాంటి గౌరవం అల్లాహ్ తప్ప ఇతరులకు ఇవ్వడం తగదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించా రని ఇబ్ను ఉమర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః

أَلَا إِنَّ اللهَ يَنْهَاكُمْ أَنْ تَحْلِفُوا بِآبَائِكُمْ فَمَنْ كَانَ حَالِفًا فَلْيَحْلِفْ بِالله وَإِلَّا فَلْيَصْمُتْ

"వినండి! మీరు మీ తాత ముత్తాతల పేర ప్రమాణం చేయుట అల్లాహ్ వారించాడు. ఎవరైనా ప్రమాణం చేయదలిచితే కేవలం అల్లాహ్ ప్రమాణం మాత్రం చేయాలి. లేదా మౌనం వహించాలి". (బుఖారి 6108).

ప్రవక్త ﷺ చెప్పగా విన్నట్లు ఇబ్ను ఉమర్ ؓ ఉల్లేఖించారుః

مَنْ حَلَفَ بِغَيْرِ الله فَقَدْ أَشْرَكَ

"అల్లాహ్ తప్ప ఇతరుల ప్రమాణం చేసినవాడు షిర్క్ చేసినట్లు". (అబూ దావూద్ 3251, అహ్మద్ 2/125, సహీహుల్ జామి 6204).

مَنْ حَلَفَ بِالْأَمَانَةِ فَلَيْسَ مِنَّا

"ఎవరైతే అమానతు (అప్పగింత) ప్రమాణం చేస్తారో వారు మాలోనివారు కారు". (అబూదావూద్ 3253, సహీహ 94).

కాబా ప్రమాణం, అమానతు ప్రమాణం, గౌరవపు ప్రమాణం, మద్దతు ప్రమాణం, అతని శుభం, అతని జీవిత ప్రమాణం, ప్రవక్త ఉన్నత స్థాన

ప్రమాణం, వలీల ఉన్నత స్థానం ప్రమాణం, తండ్రి ప్రమాణం, తల్లి ప్రమాణం మరియు సంతాన నెత్తి మీద చేయి పెట్టి ప్రమాణం. ఇలాంటి ఏ ప్రమాణం ధర్మసమ్మతమైనది కాదు. పైగా నిషిద్ధం కూడాను. ఎవరైనా ఇలాంటి ఏదైనా ప్రమాణం చేస్తే (నిషిద్ధ కార్యానికి ఒడిగడితే) దాని ప్రాయశ్చితం "లాఇలాహ ఇల్లల్లాహ్" చదవడం. దీనికి నిరూపణ ఈ హదీసుః

مَنْ حَلَفَ فَقَالَ فِي حَلِفِهِ بِاللَّاتِ وَالْعُزَّى فَلْيَقُلْ لَا إِلَهَ إِلَّا اللهُ

"ఎవరైనా ప్రమాణం చేస్తూ 'లాత్, ఉజ్జా ప్రమాణంగా' అని అంటే అతను వెంటనే లాఇలాహ ఇల్లల్లాహ్ అనాలి". (బుఖారి 6650, ముస్లిం 1647).

ఈ కోవకు చెందిన కొన్ని షిర్క్ మరియు నిషిద్ధ పదాలు కొందరు ముస్లిముల నోట వెలవడుతూ ఉంటాయి. ఉదాహరణకుః అల్లాహ్ శరణు మరియు నీ శరణు కోరుతున్నాను – నాకు అల్లాహ్‌పై మరియు నీపై నమ్మకం ఉంది – ఇది అల్లాహ్ మరియు నీ తరఫున – నాకు నీవు మరి యు అల్లాహ్ తప్ప ఇంకెవరున్నారు – నాకు ఆకాశంలో అల్లాహ్ ఉన్నాడు మరియు భూమిలో నీవు – అల్లాహ్ మరియు ఫలాన లేకుంటే... – నేను ఇస్లాంను అసహ్యించుకుంటున్నాను – అయ్యో కాలం పాడుగాను – అలాగే కాలాన్ని దూషించునట్లు సూచించే ప్రతి మాట, పలుకు కూడా నిషిద్ధం. ఉదాహరణకుః ఇది చెడ్డ కాలం – ఇది అశుభమయిన ఘడియ – కాలం మోసగించునది. ఇవి నిషిద్ధం ఎందుకనగ కాలాన్ని, సమయాన్ని దూషించడం వాస్తవానికి వాటిని పుట్టించిన అల్లాహ్‌ను దూషించినట్లు. అలాగే ప్రకృతి కోరినట్లు అనడం మరియు అల్లాహ్ తప్ప ఇతరుల దాస్యత్వం సూచించే పేర్లు కూడా నిషిద్ధం. ఉదాహరకుః అబ్దుల్ మసీహ్ – అబ్దున్ నబీ – అబ్దుర్ రసూల్ – అబ్దుల్ హుసైన్.

ఈ మాడ్రన్ కాలంలో కొన్ని కొంగ్రొత్త పదాలు పరిభాషికంగా ఉపయో గంలో ఉన్నాయి. అయితే ఇవి తౌహీద్ కు వ్యతిరేకమైనవి గనక వాటిని విడనాడాలి. ఉదాహరణకుః ఇస్లామీయ సోషలిజం – ఇస్లామీయ డెమక్రసీ – జనుల కోరిక అల్లాహ్ కోరికయే – ధర్మం అల్లాహ్‌ది దేశం ప్రజలది – దేశ, భాష పరమైన వాదం– విప్లవం పేరుతో ... లాంటివి.

అదే విధంగా నిషిద్ధ పలుకుల్లో మానవులను రాజాధిరాజు, మహా న్యాయాధిపతి అని పిలుచుట. అవిశ్వాసులను, కపట విశ్వాసుల (మునాఫిఖుల)ను 'సయ్యిద్' అని లేదా దాని భావంలో ఏ భాషలోనైనా పిలవడం నిషిద్ధం. 'ఒకవేళ', 'అట్లైనచో' అన్న పదాలు అయిష్టంగా, పశ్చాత్తాపంగా, కోపంగా మరియు బాధతో అనడం మానుకోవాలి. లేనిచో వాటి ద్వారా మూసి ఉన్న చెడు ద్వారాలను షైతాన్ తెరుస్తాడు. అల్లాహ్ నీవు తలిస్తేనే నన్ను క్షమించు అని దుఆ చేయడం కూడా సరియైనది కాదు. (మరీ వివరాలకు అరబీ తెలిసినవారు బక్ర్ అబూ జైద్ రచనః 'ముఅజముల్ మనాహిల్ లఫ్జియ్యహ్' చదవండి).

## 12. కపటవిశ్వాసులతో, దుష్టులతో కలసి ఉండుట

ఎవరి హృదయాల్లో విశ్వాసం పటిష్టంగా స్థానం పొందలేదో వారు కపట విశ్వాసులతో, దుష్టులతో చనవుకోరుతూ, లేదా వారు తృప్తిపడడానికి వారితో కూర్చుంటూ ఉంటారు. ఒక్కోసారి అల్లాహ్ ధర్మంలో వంకలు చూపుతూ, సత్యధర్మంతో, దానిని అనుసరించే పుణ్యాత్ములతో పరిహాసా లాడుతూ, హేళన చేసేవారితో కూడా సమావేశమవుతారు. ఇలా వారితో సమావేశమగుట, వారితో కూర్చుండుట నిషిద్ధం. దీని వల్ల విశ్వాసంలో కూడా లోటు కలుగుతుంది. అల్లాహ్ ఆదేశాన్ని శ్రద్ధగా చదవండిః

﴿ وَإِذَا رَأَيْتَ الَّذِينَ يَخُوضُونَ فِي آيَاتِنَا فَأَعْرِضْ عَنْهُمْ حَتَّى يَخُوضُوا فِي حَدِيثٍ غَيْرِهِ وَإِمَّا يُنْسِيَنَّكَ الشَّيْطَانُ فَلَا تَقْعُدْ بَعْدَ الذِّكْرَى مَعَ الْقَوْمِ الظَّالِمِينَ ﴾ [الأنعام:٦٨]

**﴿మా ఆయతులను గురించి వారు ఆపహాస్యం చేస్తూ (తిరస్కరించడాన్ని) నీవు గమనిస్తే, వారు ఆ విషయాన్ని మానేసి మరో విషయం మాట్లాడుకునే వరకు వారి నుండి తొలగిపో. ఒకవేళ షైతాను నిన్ను మరపింపజేస్తే జ్ఞాపకం వచ్చిన తర్వాత అలాంటి దుర్మార్గులైన వారితో కలసి కూర్చోకు﴾.** (అన్ఆమ్ 6: 68).

వారు ఎంత దగ్గరి బంధువులైనా, వారి సహవాసం ఎంత ప్రేమ పూర్వ కమైనా, వారి మాటలు ఎంత తీపిగా ఉన్నా ధర్మం మరియు ధార్మికులతో వారి ఈ స్థితి ఉన్నంత వరకు వారితో కూర్చోవడం ధర్మసమ్మతం కాదు. కాని వారికి బోధచేయుటకు, వారి తప్పును ఖండించి వారికి నచ్చజెప్పుటకు వారితో కూర్చుండుట నిషిద్ధం కాదు. అయితే వారితో వారి చేష్టలతో సంతోషపడి కూర్చోవడం ఏ మాత్రం సమంజసం కాదు. అల్లాహ్ ఆదేశం:

﴿ فَإِنْ تَرْضَوْا عَنْهُمْ فَإِنَّ اللهَ لَا يَرْضَى عَنِ الْقَوْمِ الْفَاسِقِينَ ﴾ [التوبة:٩٦]

**﴿ఒకవేళ నీవు వారి పట్ల ప్రసన్నత చూపినా, అల్లాహ్ మటుకు అటువంటి విద్రోహులకు ఎన్నటికీ ప్రసన్నుడు కాడు﴾.** (తౌబా 9: 96).

## *13. నమాజులో శాంతి, నిదానం పాటించకపోవుట*

నమాజులో దొంగతనం, దొంగతనాల్లోనే అతినేరమైనది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారుః

أَسْوَأُ النَّاسِ سَرِقَةً الَّذِي يَسْرِقُ مِنْ صَلَاتِهِ قَالُوا يَا رَسُولَ اللهِ وَكَيْفَ يَسْرِقُ مِنْ صَلَاتِهِ قَالَ لَا يُتِمُّ رُكُوعَهَا وَلَا سُجُودَهَا

"నమాజులో దొంగతనం చేసేవాడు ప్రజల్లో అతి చెడ్డ దొంగ". ప్రవక్తా! నమాజులో ఎలా దొంగతనం చేస్తాడు అని సహచరులు ప్రశ్నించారు. "తన రుకూ, సజ్దాలు పూర్తి చేయనివాడు" అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విశదీకరించారు. (ముస్నద్ అహ్మద్ 5/310, సహీహుల్ జామి 997).

నమాజులో నిదానాన్ని పాటించక, రుకూ, సజ్దాలో వీపును నిటారుగా ఉంచక, రుకూ నుండి నిటారుగా నిలబడక, రెండు సజ్దాల మధ్య నెమ్మదిగా చక్కగా కూర్చోకపోవుట లాంటి లోపాలన్నీ ఈ రోజుల్లో ప్రబలిపోయాయి. ఏ ఒక్క మస్జిదులో కూడా నిదానంగా నమాజు పాటించేవారు కనబడటం లేదు. నిదానం అన్నది నమాజులోని ఒక రుకున్ (ముఖ్య అంశం). అది లేనిది నమాజు కాదు. ఇది చాలా భయంకర విషయం. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా చెప్పారుః

لَا تُجْزِئُ صَلَاةُ الرَّجُلِ حَتَّى يُقِيمَ ظَهْرَهُ فِي الرُّكُوعِ وَالسُّجُودِ

"రుకూ, సజ్దాలో తన వీపును నిటారుగా, చక్కగా ఉంచనివారి నమాజు పూర్తి కాదు". (అబూదావూద్ 855. సహీహుల్ జామి 7224).

నిశ్చయంగా ఇది తప్పు. అలా చేయువారిని హెచ్చరించాలి. అబూ అబ్దుల్లాహ్ అష్అరీ ﵁ ఉల్లేఖించారుః ప్రవక్త ﷺ నమాజు చేయించి, తమ సహచరులతో కూర్చున్నారు. అప్పుడు ఒక వ్యక్తి వచ్చి నమాజు ఆరంభించాడు. ముంచుఘట్టనం మాది రిగా రుకూ, సజ్దాలు చేయసాగాడు. అప్పుడు ప్రవక్త ﷺ చెప్పారుః

أَتَرَوْنَ هَذَا؟ لَوْ مَاتَ عَلَى هَذَا مَاتَ عَلَى غَيْرِ مِلَّةِ مُحَمَّدٍ ، يَنْقُرُ صَلاتَهُ كَمَا يَنْقُرُ الْغُرَابُ الدَّمَ ، إِنَّمَا مِثْلُ الَّذِى يُصَلِّى وَلاَ يَرْكَعُ وَيَنْقُرُ فِى سُجُودِهِ كَالْجَائِعِ لاَ يَأْكُلُ إِلاَّ تَمْرَةً أَوْ تَمْرَتَيْنِ ، مَاذَا يُغْنِيَانِ عَنْهُ؟

"చూశారా ఇతడిని? ఎవరు ఈ స్థితిలో చనిపోతాడో, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మంపై అతని చావు కాదు. కాకి, రక్తంలో తన ముంచువును కొట్టినట్లు ఈ వ్యక్తి నమాజులో తన ముంచువును కొడుతాడు. నమాజు చేస్తూ రకూ చేయకుండా, సజ్దాలో ముంచువుకొట్టే వ్యక్తి పోలిక ఆకలిగల వాని లాంటిది. ఆ వ్యక్తి ఒకటో రెండో ఖర్జూరపు ముక్కలు తింటే ఏమి లాభం". (సహీ ఇబ్ను ఖుజైమా 1/332, సిఫతు సలాతిన్నబీ లిల్ అల్బానీ 131).

رَأَى حُذَيْفَةُ رَجُلًا لَا يُتِمُّ الرُّكُوعَ وَالسُّجُودَ قَالَ مَا صَلَّيْتَ وَلَوْ مُتَّ مُتَّ عَلَى غَيْرِ الْفِطْرَةِ الَّتِي فَطَرَ اللهُ مُحَمَّدًا صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ عَلَيْهَا

జైద్ బిన్ వహబ్ ఉల్లేఖించారుః ఒకసారి హుజైఫా ﵁ ఒక వ్యక్తిని రుకూ, సజ్దాలు సరిగ్గా చేయనిదిగా చూసి, 'నీవు నమాజు చేయలేదు, నీవు గనక ఇదే స్థితిలో చనిపోతే ముహమ్మద్ ﷺ ను అల్లాహ్ ఏ స్వభావంపై పుట్టించాడో దానిపై నీ చావు కానట్లే'. (బుఖారి 791).

నిదానం పాటించకుండా నమాజు చేసిన వ్యక్తికి నిదానం విధి అన్న విషయం తెలిసిన వెంటనే, చేసిన నమాజు సమయం ఇంకా ఉంటే ఆ నమాజును తిరిగి మరోసారి నిదానంగా చేయాలి. దాని గురించి తెలియక ముందు చేసిన నమాజుల గురించి అల్లాహ్‌తో స్వచ్ఛమైన తౌబా చేసుకోవాలి. అయితే వాటిని తిరిగి మరోసారి చేయనక్కర లేదు. దీనికి నిరూపణ "తిరిగి మళ్ళీ నమాజు చేయి నీవు నమాజు చేయలేదు" అని వచ్చిన బుఖారి గ్రంథంలోని (757) హదీసు.

## 14. నమాజులో అధిక చలనం, వృథా కార్యం

ఈ గండం నుండి క్షేమంగా, దూరంగా ఉన్న నమాజీలు చాలా అరుదు. ఎందుకనగా వారు అల్లాహ్ యొక్క ఈ ఆజ్ఞాపాలన చేయలేదు.

﴿وَقُومُوا لِلَّهِ قَانِتِينَ﴾ [البقرة:٢٣٨]

﴿**అల్లాహ్ సన్నిధిలో విధేయులైన దాసులుగా నిలబడండి**﴾. (బఖర 2: 238).

ఇంకా ఈ శుభవార్తను కూడా అర్థం చేసుకోవడం లేదు.

﴿قَدْ أَفْلَحَ الْمُؤْمِنُونَ، الَّذِينَ هُمْ فِي صَلَاتِهِمْ خَاشِعُونَ﴾. [المؤمنون١، ٢].

﴿**నిశ్చయంగా సాఫల్యం పొందే విశ్వాసులు తమ నమాజులో వినమ్రత పాటిస్తారు**﴾. (ముఅ్మినూన్ 23: 1,2).

సజ్దాలో పోతూఉండగా (సజ్దా చేసే చోటు ఉండే) మన్నును తొలగించ వచ్చునా అని వచ్చిన ప్రశ్నకు ప్రవక్త ﷺ ఇలా సమాధానమిచ్చారుః

لَا تَمْسَحْ وَأَنْتَ تُصَلِّي فَإِنْ كُنْتَ لَا بُدَّ فَاعِلًا فَوَاحِدَةٌ تَسْوِيَةَ الْحَصَى

"నీవు నమాజులో ఉన్నప్పుడు తొలగించకు. ఒకవేళ నీవు తప్పనిసరిగా తొలగించదలచితే ఒక్కసారి మాత్రమే అచ్చటి రాళ్ళను తొలగించు". (అబూదావూద్ 946, సహీహుల్ జామి 7452).

అనవసరంగా, ఎడతెగకుండా, అధిక చలనం, కదలికల వల్ల నమాజు వ్యర్థమవుతుందని ధర్మవేత్తలు ప్రస్తావించారు. ఇక ఎవరైతే తమ నమాజులోనే అల్లాహ్ ముందు నిలబడి వ్యర్థ పనులు చేస్తూ ఉంటారో వారి సంగతేమిటి? ఒకడు తన గడియారంలో టైం చూసుకుంటే, మరొకడు దుస్తులను సరిచేస్తూ ఉంటాడు, ఇంకొకడు వ్రేళ్ళు విరుచుకుంటూ ఉంటాడు. మరొకడు కుడి, ఎడమ ప్రక్కల్లో, ఆకాశం వైపు చూస్తూ ఉంటాడు. అతని చూపులు తీసుకోబడవచ్చు అన్న భయమే అతనికి ఉండదు. ఈ విధంగా షైతాన్ తన నమాజులో భాగం కల్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని భావించడు.

## 15. తెలిసికూడ ఇమాంకు ముందు పోవుట

తొందరపాటు మానవుని స్వభావంలో ఉంది.

﴿وَكَانَ الإِنْسَانُ عَجُولًا﴾ [الإسراء:١١]

﴾**మానవుడు నిజంగానే తొందరపాటు కలవాడు**﴿. (బనీఇస్రాఈల్ 17: 11).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారుః

التَّأَنِّي مِنَ الله وَالْعُجْلَةُ مِنَ الشَّيْطَانِ

"నెమ్మది అల్లాహ్ వైపు నుండి మరియు తొందరపాటు షైతాన్ తరఫు నుండి ఉంటుంది". (బైహఖీ కుబ్రా 10/104, సహీహ 1795).

సాముూహిక నమాజులో ఉన్న వ్యక్తి తన కుడి, ఎడమ ప్రక్కన ఉన్న వారిలో, స్వయంగా తానే రుకూ, సజ్దాలో, అల్లాహు అక్బర్ అంటూ ఒక స్థితి నుండి రెండవ స్థితిలోకి వెళ్ళేటప్పుడు చివరికి సలాంలో కూడా ఇమాంకు ముందు పోవటాన్ని ఎన్నోసార్లు గమనించి ఉంటాడు. అనేక మంది దీనిని ఎంతో ముఖ్యం అన్న విషయం గమనించరు. కాని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దీని గురించి ఎలా హెచ్చరించారో చదవండిః

أَمَا يَخْشَى الَّذِي يَرْفَعُ رَأْسَهُ قَبْلَ الْإِمَامِ أَنْ يُحَوِّلَ اللهُ رَأْسَهُ رَأْسَ حِمَارٍ

"ఇమాం కంటే ముందుగా తల పైకెత్తే వాడికి అల్లాహ్ తన తలను గాడిద తలగా మారుస్తాడని భయం వేయదా?". (ముస్లిం 427, బుఖారి 691).

నమాజు కొరకు వచ్చే మనిషి నిదానంగా, హుందాతనంగా రావాలని చెప్పబడినప్పుడు స్వయం నమాజులో ఎంత నిదానం పాటించాలో గమనించండి. 'ఇమాంకు ముందు' మరియు 'ఇమాంకు వెనక' అనే ఈ రెండు వేరు వేరు విషయాల్లో కొందరు కన్ఫ్యూసన్ లో పడి ఉన్నారు.

ఈ విషయంలో ధర్మశాస్త్రవేత్తలు సూచించిన ఓ నియమం తప్పక

తెలుసుకోవాలి. ముఖ్తదీ ఇమాంను అనుసరిస్తూ ఏ స్థితిలో వెళ్ళదలచినా, ఇమాం అల్లాహు అక్బర్ అన్న పదం పూర్తి చేసిన వెంటనే ముఖ్తదీ ఆ స్థితిలోకి వెళ్ళడం ఆరంభించాలి. అంటే అల్లాహు అక్బర్ యొక్క 'ర్' విన్న వెంటనే ముఖ్తదీ ఆరంభించాలి. దానికి ముందు చేయకూడదు. వెనక చేయకూడదు. ఇలా సరియైన పద్ధతి అనుసరించినట్లవుతుంది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహచరులు ప్రవక్తకు ముందు పోకుండా చాలా జాగ్రత్త పడేవారు. బరా బిన్ ఆజిబ్ రజియల్లాహు అన్హు ఇలా తెలిపారుః సహచరులు ప్రవక్త వెనక నమాజు చేస్తున్నప్పుడు ప్రవక్త రుకూ నుండి నిలబడినప్పుడు వారిలో ఏ ఒక్కరు కూడా సజ్దా కొరకు తమ వీపును వంచేవారు కాదు. ప్రవక్త సజ్దాలోకెళ్ళి తమ నుదుటిని భూమిపై ఆనించిన తర్వాతే వారు సజ్దా చేయుటకు వంగేవారు. (ముస్లిం 474).

ప్రవక్త ﷺ కొంచం లావుగా అయిన తర్వాత ఆయన చలనంలో కొంత ఆలస్యం, దీర్ఘం అయ్యేది. అప్పుడు ఆయన ఓసారి ఇలా హెచ్చరించారుః

يَا أَيُّهَا النَّاسُ إِنِّي قَدْ بَدَّنْتُ فَلاَ تَسْبِقُونِي بِالرُّكُوعِ وَالسُّجُود

"ప్రజలారా! నేను కొంచం లావుగా మారాను. మీరు రకూ, సజ్దాలో నాకంటే ముందు వెళ్ళకండి". (బైహఖీ 2/93. ఇర్వాఉల్ గలీల్ 2/290లో షేఖ్ అల్బానీ హసన్ అన్నారు).

నమాజు చేయించే ఇమాం తక్బీర్ చెప్పే విషయంలో ప్రవక్త సంప్రదాయాన్ని అనుసరించాలి. అబూహురైరా రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః

كَانَ رَسُولُ الله ﷺ إِذَا قَامَ إِلَى الصَّلَاةِ يُكَبِّرُ حِينَ يَقُومُ ثُمَّ يُكَبِّرُ حِينَ يَرْكَعُ ... ثُمَّ يُكَبِّرُ حِينَ يَهْوِي ثُمَّ يُكَبِّرُ حِينَ يَرْفَعُ رَأْسَهُ ثُمَّ يُكَبِّرُ حِينَ يَسْجُدُ ثُمَّ يُكَبِّرُ حِينَ يَرْفَعُ رَأْسَهُ ثُمَّ يَفْعَلُ ذَلِكَ فِي الصَّلَاةِ كُلِّهَا حَتَّى يَقْضِيَهَا وَيُكَبِّرُ حِينَ يَقُومُ مِنْ الثِّنْتَيْنِ بَعْدَ الْجُلُوسِ

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నమాజు కొరకు నిలబడినప్పుడు అల్లాహు

అక్బర్ అనేవారు, రుకూ చేస్తున్నప్పుడు అల్లాహు అక్బర్ అనేవారు,... మళ్ళీ సజ్దా కొరకు వంగుతూ అల్లాహు అక్బర్ అనేవారు, సజ్దా నుండి తమ తల లేపుతూ అల్లాహు అక్బర్ అనేవారు, మళ్ళీ సజ్దా చేస్తూ అల్లాహు అక్బర్ అనేవారు, మళ్ళీ సజ్దా నుండి తల ఎత్తుతూ అల్లాహు అక్బర్ అనేవారు. నమాజు పూర్తి అయ్యే వరకు ఇలాగే చేసేవారు. రెండవ రకాతు తషహ్హుద్ కొరకు కూర్చుని లేచేటప్పుడు కూడా అల్లాహు అక్బర్ అనేవారు. (బుఖారి 789, ముస్లిం 392).

ఇమాం చెప్పే తక్బీర్ తన కదలికకు అనుగుణంగా ఉంటే మరియు ముఖ్తదీలు పైన తెలిపిన ప్రకారం ఆచరించుటకు సంపూర్ణంగా ప్రయత్నిస్తే సామూహిక నమాజు స్థితి చాలా బాటుపడుతుంది.

## *16. ఉల్లి, వెల్లుల్లి, లాంటివి తిని మస్జిద్ కు వచ్చుట*

అల్లాహ్ ఇలా ఆదేశించాడుః

﴿يَابَنِي آدَمَ خُذُوا زِينَتَكُمْ عِندَ كُلِّ مَسْجِدٍ﴾ [الأعراف:٣١]

**﴿ఆదం సంతానమా! ప్రతి ఆరాధనా సమయంలో మీ వస్త్రాలంకరణ పట్ల శ్రద్ధ వహించండి﴾.** (అఅరాఫ్ 7: 31).

ప్రవక్త ﷺ ఇలా ఉపదేశించారని జాబిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః

مَنْ أَكَلَ ثُومًا أَوْ بَصَلًا فَلْيَعْتَزِلْنَا أَوْ قَالَ فَلْيَعْتَزِلْ مَسْجِدَنَا وَلْيَقْعُدْ فِي بَيْتِهِ

"ఉల్లి, ఎల్లి తిన్నవారు మాకు దూరంగా ఉండాలి" లేదా "మా మస్జిదులకు దూరంగా ఉండాలి, తన ఇంట్లో కూర్చుండాలి". (బుఖారి 855, ముస్లిం 564).). మరొక హదీసులో ఉందిః

مَنْ أَكَلَ مِنْ هَذِهِ الْبَقْلَةِ الثُّومِ و قَالَ مَرَّةً مَنْ أَكَلَ الْبَصَلَ وَالثُّومَ وَالْكُرَّاثَ فَلَا يَقْرَبَنَّ مَسْجِدَنَا فَإِنَّ الْمَلَائِكَةَ تَتَأَذَّى مِمَّا يَتَأَذَّى مِنْهُ بَنُو آدَمَ

"ఎవరు ఉల్లి, ఎల్లి, మరియు (Leek) తిన్నారో వారు మా మస్జిద్‌కు సమీపించకూడదు. నిశ్చయంగా ఆదం సంతతి దేనిని సంకటమని భావిస్తారో, దైవదూతలు కూడా దానిని సంకటంగా భావిస్తారు". (ముస్లిం 564).

(లీక్ (Leek) అంటే ఉల్లి, ఎల్లి లాంటి దురవ్వాసన గల ఓ కూరగాయ).

ఉమర్ ﵁ ఓసారి జూమా ఖుత్బా (ప్రసంగం) ఇస్తూ ఇలా చెప్పారుః

أَيُّهَا النَّاسُ تَأْكُلُونَ شَجَرَتَيْنِ لَا أَرَاهُمَا إِلَّا خَبِيثَتَيْنِ هَذَا الْبَصَلَ وَالثُّومَ لَقَدْ رَأَيْتُ رَسُولَ اللهِ ﷺ إِذَا وَجَدَ رِيحَهُمَا مِنْ الرَّجُلِ فِي الْمَسْجِدِ أَمَرَ بِهِ فَأُخْرِجَ إِلَى الْبَقِيعِ فَمَنْ أَكَلَهُمَا فَلْيُمِتْهُمَا طَبْخًا

"ప్రజలారా! మీరు రెండు చెట్ల (ఫలాలు) తింటారు. అవి (వాసనపరంగా) చెడ్డవి అని భావిస్తాను. అవి ఉల్లి, వెల్లుల్లి. నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చూశాను. ఆయన ఎవరి దగ్గరి నుంచి అయినా వాటి వాసన వస్తే వారిని బయటికి పంపేయాలని ఆజ్ఞాపించేవారు. ఆయన ఆజ్ఞ మేరకు వారిని బఖీ శ్మశానవాటిక వరకు గెంటేయటం జరిగేది. కనుక చెబుతున్నాను, వాటిని తినాలనుకునే వారు వాటిని వండి వాటి వాసనని పోగొట్టి తినండి". (ముస్లిం 567).

ఎవరైతే తమ పనుల నుండి నేరుగా మస్జిదులకు వచ్చేస్తారో మరి వారి చంకల నుండి, మేజోళ్ళ నుండి కంపు వాసన వస్తూ ఉంటుందో వారు కూడా ఇందులో పరిగణించబడతారు. (అంటే వారు కనీసం ఈ దుర్వాసన దూరం చేసుకొని వచ్చే ప్రయత్నం చేయాలి).

దీనికంటే మరీ చెడ్డవారు పొగతాగేవారు. ఎలా అంటే నిషిద్ధమైన (బీడి, సిగ్రేట్, గుట్కా, ఇతర పొగాకుకు సంబంధించిన) వస్తువులు సేవించి నేరుగా మస్జిదుకు వచ్చి అల్లాహ్ దాసులైన దైవదూతలకు మరియు నమాజీలకు బాధ కలిగిస్తారు.

## 17. వ్యభిచారం

ఇస్లాం ధర్మ ఉద్దేశాల్లో మానము, గౌరవముల రక్షణ మరియు సంతానోత్పత్తి రక్షణ చాలా ముఖ్యమైనవి. అందుకే ఇస్లాం వ్యభిచారాన్ని నిషేధించింది. అల్లాహ్ ఆదేశం చదవండిః

﴿ وَلَا تَقْرَبُوا الزِّنَا إِنَّهُ كَانَ فَاحِشَةً وَسَاءَ سَبِيلًا ﴾ [الإسراء:٣٢]

﴿**వ్యభిచారం దరిదాపులకు కూడా వెళ్ళకండి. అది అతిదుష్ట కార్యం. బహు చెడ్డ మార్గం**﴾. (బనీఇస్రాఈల్ 17: 32).

అంతే కాదు, దాని వరకు చేర్పించే మార్గాలను, సాధనాలను కూడా మూసివేసింది. అందుకే పర్దా పాటించాలని, చూపులు క్రిందికి ఉంచాలని ఆదేశించింది. పరస్త్రీలతో ఒంటరిగా, ఏకాంతంలో ఉండడం నిషేధించింది.

వివాహితుడైన వ్యభిచారికి అతికఠినమైన శిక్ష విధించింది; అతను చనిపోయే వరకు అతనిపై రాళ్ళు రువ్వబడును. ఎందుకంటే తాను చేసిన చెడు కార్యపు ఫలితాన్ని అతడు చవిచూడాలి. అతని శరీరము యొక్క ప్రతి భాగం/అంగం ఆ నిషిద్ధ కార్యం చేస్తూ ఎలా సుఖాన్ని అనుభవించినదో అలాగే బాధను/నొప్పిని అనుభవించాలి. వివాహం కాని వ్యభిచారిపై వంద కొరడా దెబ్బల శిక్ష విధించింది. ఇది ఇస్లామీయ శిక్షల్లో నియమించబడిన అతి ఎక్కువ శిక్ష. ఇంతే కాదు, విశ్వాసుల సమూహ సమక్షంలో అతనిపై ఈ శిక్ష విధించి, ఆ తర్వాత పూర్తి ఒక సంవత్సరం వరకు ఈ నేరానికి పాల్పడిన స్థలం నుండి దూరం చేసి మరింత అవమానం, అగౌరవం పాలు చేయాలి. (ఇది ప్రపంచ శిక్ష).

వారికి సమాధి శిక్ష: పైన ఇరుకుగా, క్రింద వెడల్పుగా ఉండే (కుండ లాంటి) ఆవంలో వారిని నగ్నంగా వేయబడును. దాని క్రింద అగ్ని మండు తుండును. అందులో జ్వాలలను ప్రజ్వలింపజేసినపుడల్లా వారు అరుస్తూ,

దాని నుండి బైట పడడానికి పైకి వచ్చును. కాని అప్పుడే మంటలు చల్లారి వారు మళ్ళీ లోపలికి పడిపోవుదు. ఇలా ప్రళయం వరకు జరుగుతూ ఉండును.

పరిస్థితి మరింత ఘోరంగా మారేది; మనిషి వృద్ధాప్యానికి చేరుకొని, సమాధికి సమీపించే సమయం వచ్చినప్పటికీ అల్లాహ్ శిక్షించకుండా అతనికిచ్చిన వ్యవధిని (దుర్వినియోగం చేసుకొని) వ్యభిచారంలోనే మునిగితేలాడుతున్నప్పుడుః ఆ విషయమే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా చెప్పారని అబూ హురైరా ﷺ ఉల్లేఖించారుః

ثَلَاثَةٌ لَا يُكَلِّمُهُمْ اللهُ يَوْمَ الْقِيَامَةِ وَلَا يُزَكِّيهِمْ وَلَا يَنْظُرُ إِلَيْهِمْ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ شَيْخٌ زَانٍ وَمَلِكٌ كَذَّابٌ وَعَائِلٌ مُسْتَكْبِرٌ

"ప్రళయదినాన ముగ్గురితో అల్లాహ్ మాట్లాడడు, వారిని శుద్ధపరచడు మరియు వారి వైపు చూడడు. వారికి కఠిన శిక్ష కలుగునుః వృద్ధ వ్యభి చారి. అబద్ధం పలికే రాజు. అహంకారం చూపే పేదవాడు". (ముస్లిం 107).

సంపదల్లో అతి చెడ్డది వ్యభిచార సంపద. ఏ వ్యభిచారిణి తన వ్యభి చారం ద్వారా డబ్బు సంపాదిస్తుందో అర్ధ రాత్రి ఆకాశ ద్వారాలు తెరువ బడే సమయాన ఆమె దుఆ స్వీకరించబడదు. (సహీహుల్ జామి 2971). పేదరికము మరియు ఆగత్యములు అల్లాహ్ హద్దులను మీరడానికి ఎంత మాత్రం ధార్మిక సబబులు కావు. వెనకటి సామెతం ఎంత నిజం: "స్వతంత్రు రాలైన స్త్రీ ఆకలిగొన్నప్పుడు తన రొమ్ముల వ్యాపారం చేసి (పాలు అమ్మి) తినదు అలాంటప్పుడు తన మానాన్ని అమ్మి ఎలా తింటుంది".

నేటి కాలంలో ఈ అశ్లీల కార్యానికి ప్రతి ద్వారము తెరువబడింది. షైతాన్ తన మరియు తన అనుచరుల కుట్రలలతో ఈ మార్గాలను

సులభం చేశాడు. అవిధేయులు, దుష్టులు వానిని అనుసరించారు. ఇప్పుడు పర్దా లేకుండా తిరగడం, చూపులు నలువైపుల్లో లేపి నిషిద్ధమైన వాటిని చూడడం, స్త్రీపురుషులు విచ్చలవిడిగా కలసుకోవడం సర్వసాధారణమ య్యాయి. కామవాంఛల్ని రేకెత్తించే మ్యాగ్జిన్లు, నీల చిత్రాలు సర్వ సామా న్యమయ్యాయి. దుర్మార్గ ప్రదేశాలకు ప్రయాణాలు అధికమయ్యాయి. వేశ్యాగృహాలు తెరువబడుతున్నాయి. మానభంగాలు పెచ్చరిల్లుతున్నాయి. అసంఖ్యాక అక్రమ సంతానాలు కలుగుతున్నాయి. అబార్షన్ల ద్వారా పిండాలను హతమార్చడం జరుగుతుంది. అల్లాహ్! మేము నీ దయ, కరుణ ద్వారా మా దుష్కార్యాల నుండి దూరముండే భాగ్యం కోరుతున్నాము. ఇంకా మా హృదయాలను శుద్ధిపరచి, మా మానాలను కాపాడుము. మాకూ, నిషిద్ధ కార్యాలకూ మధ్య పటిష్టమైన అడ్డు నిలుపుము. ఆమీన్!!

## *18. స్వలింగసంపర్కం (Sodomy)*

ఈ దుష్కార్యానికి పాల్పడింది లూత్ అలైహిస్సలాం జాతివారు. అల్లాహ్ ఆదేశం ఇలా ఉందిః

﴿ وَلُوطًا إِذْ قَالَ لِقَوْمِهِ إِنَّكُمْ لَتَأْتُونَ الفَاحِشَةَ مَا سَبَقَكُمْ بِهَا مِنْ أَحَدٍ مِنَ العَالَمِينَ، أَئِنَّكُمْ لَتَأْتُونَ الرِّجَالَ وَتَقْطَعُونَ السَّبِيلَ وَتَأْتُونَ فِي نَادِيكُمُ المُنْكَرَ ﴾.

**﴿లూత్ తన జాతి ప్రజలతో ఇలా అన్నాడుః నిశ్చయంగా మీరు చాలా అశ్లీల కార్యం చేస్తున్నారు. మీకు పూర్వం లోకంలో ఎవ్వడూ ఇటువంటి పని చేయలేదు. ఇదేమిటి? (కామంతో) మీరు పురుషుల వద్దకు పోతున్నారు, దారి దోపిడీలు చేస్తున్నారు. మీ సభలో అసభ్యకరమైన పనులు చేస్తున్నారు﴾.** (అన్కబూత్ 29: 28, 29).

ఈ పాపం చాలా చెడ్డది, దుష్టమైనది మరియు భయంకరమైనది

కనుక దానికి పాల్పడిన వారిపై అల్లాహ్ నాలుగు రకాల శిక్షలు పంపాడు. మరే జాతిపై ఆ నాలుగు శిక్షలు కలిపి పంపలేదు. 1. వారి కంటి చూపులను పోగొట్టాడు. 2. వారి పట్టనాన్ని తలక్రిందులుగా చేశాడు. 3. దాని మీద కాల్చిన మట్టితో చేయబడిన రాళ్ళు ఎడతెగకుండా కురిపించాడు. 4. వారిపై ఒక ప్రేలుడును వదిలాడు.

ఇలాంటి దుష్కార్యం తన ఇష్టంతో చేసిన వ్యక్తి, చేయించుకున్న వ్యక్తి ఇద్దరినీ ఖడ్గంతో హతమార్చాలన్న శిక్ష విధించింది మన ధర్మం. ఇబ్ను అబ్బాస్ రజియల్లాహు అన్హు ప్రవక్తతో ఉల్లేఖించిన హదీసులో ఇలా ఉందిః

مَنْ وَجَدْتُمُوهُ يَعْمَلُ عَمَلَ قَوْمِ لُوطٍ فَاقْتُلُوا الْفَاعِلَ وَالْمَفْعُولَ بِهِ

"లూత్ అలైహిస్సలాం జాతివారు చేసినటువంటి పని ఎవరైనా చేస్తూ మీరు పట్టుకుంటే చేసుకున్నవాడు, చేయించుకున్నవాడు ఇద్దరినీ హత మార్చండి". (అహ్మద్ 1/300. సహీహుల్ జామి 6565).

పూర్వకాలాల్లో లేని మహామారి (Plague), ఎయిడ్స్ తదితర రోగాలు ఈ రోజుల్లో ప్రబలిపోతున్నాయి అంటే ఇస్లాం ధర్మం విధించిన ఈ శిక్ష సమాజానికి ఎంత ప్రయోజనకరమో అర్థం అవుతుంది.

## 19. భర్త పడకపైకి పిలిచినప్పుడు భార్య తిరస్కరించడం

భర్త పడకపైకి పిలిచినప్పుడు భార్య తిరస్కరించడం నిషిద్ధం. ప్రవక్త ﷺ ఉపదేశించారని అబూ హురైరా రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః

إِذَا دَعَا الرَّجُلُ امْرَأَتَهُ إِلَى فِرَاشِهِ فَأَبَتْ فَبَاتَ غَضْبَانَ عَلَيْهَا لَعَنَتْهَا الْمَلَائِكَةُ حَتَّى تُصْبِحَ

"భర్త తన భార్యను పడకపైకి పిలిచినప్పుడు ఆమె (అకారణంగా) రాకపోతే, దానికిగాను భర్త ఆమె మీద అసంతృప్తితో ఉంటే తెల్లారే దాకా దైవదూతలు ఆమెను శపిస్తూ ఉంటారు. (బుఖారి 3237, ముస్లిం 1436).

అనేక మంది స్త్రీలు భర్తకు, మరియు తన మధ్య ఏదైనా చిన్న తగాద జరిగినా తనపై ఉన్న భర్త పడక హక్కును నిరాకరించి శిక్షించాలన్నది ఆమె అభిప్రాయం. కాని ఇది ఎన్నో భయంకర చెడులకు దారితీయవచ్చు. భర్త ఏదైనా నిషిద్ధ కార్యంలో పడవచ్చు. లేదా ఈమె కుండ బోర్లపడవచ్చు అంటే భర్త మరో పెళ్ళి గురించి నిశ్చయించకోవచ్చు. అందుకే భార్య భర్త పిలుపును త్వరగా స్వీకరించాలి. ఇందులో కూడా ఆమెకు ప్రవక్త ﷺను అనుసరించిన (పుణ్యం లభిస్తుందని ఆశించాలి). ప్రవక్త ఇలా ఆదేశించారుః

إِذَا دَعَا الرَّجُلُ امْرَأَتَهُ فَلْتُجِبْ وَإِنْ كَانَتْ عَلَى ظَهْرِ قَتَب

"భర్త తన భార్యను పడకపై పిలిచినప్పుడు ఆమె ఒంటె వీపుపై ఉన్నా రావాలి". (జవాఈదుల్ బజ్జార్ 2/181, సహీహుల్ జామి 547).

భర్త భార్య స్థితిగతులను గమనించాలి. ఆమె రోగంతో, గర్భంతో లేదా ఏదైనా అవస్తతో ఉన్నప్పుడు జాగ్రత్తగా మెదులుకుంటూ ఉంటే వారి మధ్య ప్రేమ, ఐక్యత ఎల్లకాలం ఉండి, విచ్ఛిన్నానికి దూరంగా ఉండవచ్చు.

## 20. భార్య అకారణంగా విడాకులు కోరడం

(కొన్ని సమాజాల్లో, కొన్ని దేశాల్లో) అనేక మంది స్త్రీలు తమ భర్తలతో ఏ చిన్న సమస్య ఎదురైనా, తాము కోరిన సొమ్ము భర్త ఇవ్వకపోయినా విడాకులు కోరుతారు. భర్తకు అసాధ్యమైన కోర్కెలు కోరాలని ఒకప్పుడు ఆమెకు ఆమె దగ్గరి బంధువు, లేదా పొరుగువాళ్ళు ప్రేరేపించి ఉంటారు. మరి కొందరు రెచ్చగొట్టే మాటలు ఛాలెంజీగా మాట్లాడతారు. ఉదాః నీవు మగాడివే అయితే నాకు విడాకులిచ్చి చూడు. విడాకుల వల్ల కుటుంబం విచ్ఛిన్నం కావడం, సంతానం అభాగ్యులవడం లాంటి అనేక ఉపద్రవాలు జనిస్తాయి. అప్పుడు బుద్ధి తెచ్చుకుంటే ఏమీ ప్రయోజనం. పై కారణాల

మరియు ఇతర కారణాల వల్ల విడాకులు కోరడం నిషిద్ధమని వచ్చిన ఇస్లాం ఆదేశం ఎంత సముచితమో, వివేకముతో కూడినదో అర్థం అవు తుంది. సౌబాన్ ﷺ ప్రవక్త ﷺ తో ఉల్లేఖించిన హదీసులో ఉందిః

أَيُّمَا امْرَأَةٍ سَأَلَتْ زَوْجَهَا الطَّلَاقَ مِنْ غَيْرِ مَا بَأْسٍ فَحَرَامٌ عَلَيْهَا رَائِحَةُ الْجَنَّةِ

"ఏ స్త్రీ అయినా అకారణంగా తన భర్తతో విడాకులు కోరుతుందో ఆమెపై స్వర్గం యొక్క సువాసన కూడా నిషిద్ధం". (అహ్మద్ 5/277, సహీహుల్ జామి 2703).

ఉఖ్బా బిన్ ఆమిర్ ﷺ ప్రవక్త ﷺ తో ఉల్లేఖించిన హదీసులో ఇలా ఉందిః

إِنَّ الْمُخْتَلِعَاتِ وَالْمُنْتَزِعَاتِ هُنَّ الْمُنَافِقَات

"ఖులా మరియు విడాకులు కోరుతూ భర్తల నుండి దూరముండగోరే స్త్రీలే మునాఫిఖులు" (కపటవిశ్వాసినిలు). (తబ్రానీ కబీర్ 17/339, సహీ హుల్ జామి 1934).

ఏదైనా ధార్మిక కారణం ఉంటే, ఉదాః భర్త నమాజు చేయనివాడు, మత్తు సేవించేవాడు, లేదా నిషిద్ధ కార్యం చేయుటకు భార్యపై ఒత్తిడి చేసేవాడు, కొట్టి, బాధించి మరియు ధర్మ పరంగా ఉన్న ఆమె హక్కుల్లో అడ్డు పడి ఆమెపై దౌర్జన్యం చేసేవాడు అయి, ఏ ఉపదేశం కూడా అతని పట్ల ప్రయోజనకరంగా లేకుంటే, సంధి, సంస్కరణ యొక్క ఏ ప్రయత్నం సఫలం కాకుంటే అప్పుడు ఆమె తన ధర్మాన్ని, తననూ కాపాడుకొనుటకు అతనితో విడాకులు కోరవచ్చును. అందులో ఏలాంటి పాపం లేదు.

## 21. జిహార్

పూర్వపు అజ్ఞాన కాలానికి సంబంధించిన పద్ధతుల్లో కొన్ని ఇప్పటికీ ముస్లిం మాజాల్లో ఉండడం చాలా శోచనీయం. అందులో ఒకటి "జిహార్". అంటే భర్త భార్యను "నీ వీపు నాకు నా తల్లి వీపు వంటిది",

లేదా "నా సోదరి మాదిరిగా నీవు నాపై నిషిద్ధం" లాంటి దుష్పదాలు పలకడం. ఇందులో స్త్రీలపై ఓ రకమైన అన్యాయం ఉంది గనక ఇస్లాం దీనిని ఇష్టపడలేదు. చాలా చెడ్డదిగా భావించింది. చదవండి అల్లాహ్ ఆదేశం:

﴿ الَّذِينَ يُظَاهِرُونَ مِنكُم مِّن نِّسَائِهِم مَّا هُنَّ أُمَّهَاتِهِمْ إِنْ أُمَّهَاتُهُمْ إِلَّا اللَّائِي وَلَدْنَهُمْ وَإِنَّهُمْ لَيَقُولُونَ مُنكَرًا مِّنَ الْقَوْلِ وَزُورًا وَإِنَّ اللَّهَ لَعَفُوٌّ غَفُورٌ ﴾ [المجادلة:٢]

**﴿మీలో ఎవరు తమ భార్యలను 'జిహార్' ద్వారా దూరం ఉంచుతారో వారికి వారి భార్యలు తల్లులు కాజాలరు. వారిని కన్నవారే వారి తల్లులు. వారు ఎంతో అనుచితమైన మరియు ఎంతో అసత్యమైన మాటను పలుకుతున్నారు. నిశ్చయంగా అల్లాహ్ మన్నించేవాడు, క్షమాశీలుడు﴾. (ముజాదలా 58: 2).**

ఇస్లాం ధర్మం దాని ప్రాయశ్చితం చాలా కఠినంగా నిర్ణయించింది. అది పొరపాటుగా హత్యచేసినవానిపై విధించిన మరియు రమజాను నెలలో ఉపవాస స్థితిలో భార్యతో సంభోగం చేసినవారిపై విధించిన ప్రాయశ్చితాలతో సమానం. ఈ ప్రాయశ్చితం చెల్లించనంత వరకు జిహార్ చేసిన వ్యక్తి తిరిగి తన భార్యతో కలసుకోలేడు. దాని వివరణ ఈ క్రింది ఆయతులో ఉందిః

﴿ وَالَّذِينَ يُظَاهِرُونَ مِن نِّسَائِهِمْ ثُمَّ يَعُودُونَ لِمَا قَالُوا فَتَحْرِيرُ رَقَبَةٍ مِّن قَبْلِ أَن يَتَمَاسَّا ذَٰلِكُمْ تُوعَظُونَ بِهِ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ، فَمَن لَّمْ يَجِدْ فَصِيَامُ شَهْرَيْنِ مُتَتَابِعَيْنِ مِن قَبْلِ أَن يَتَمَاسَّا فَمَن لَّمْ يَسْتَطِعْ فَإِطْعَامُ سِتِّينَ مِسْكِينًا ذَٰلِكَ لِتُؤْمِنُوا بِاللَّهِ وَرَسُولِهِ وَتِلْكَ حُدُودُ اللَّهِ وَلِلْكَافِرِينَ عَذَابٌ أَلِيمٌ ﴾. [المجادلة٣ ، ٤].

**﴿ఎవరైతే తమ భార్యలను జిహార్ ద్వారా దూరం చేసి తర్వాత తమ మాటను వారు ఉపసంహరించుకోదలిస్తే వారిద్దరు కలుసుకోక ముందు**

**ఒక బానిసను విడుదల చేయించాలి. ఈ విధంగా మీకు ఉపదేశమివ్వ బడుతుంది. మరియు మీరు చేస్తున్నదంతా అల్లాహ్ ఎరుగును. కాని ఎవడైతే ఇలా చేయలేడో, అతడు తన భార్యను కలుసుకోక ముందు రెండు నెలలు వరుసగా ఉపవాసముండాలి. ఇది కూడా చేయలేనివాడు, అరవైమంది నిరుపేదలకు భోజనం పెట్టాలి. ఇదంతా మీరు అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తను దృఢంగా విశ్వసించటానికి. మరియు సత్య తిరస్కారులకు బాధాకరమైన శిక్ష పడుతుంది﴾.** (ముజాదల 58: 2,3).

## 22. భార్యతో రుతుస్రావంలో సంభోగించడం

అల్లాహ్ ఆదేశం:

﴿وَيَسْأَلُونَكَ عَنِ الْمَحِيضِ قُلْ هُوَ أَذًى فَاعْتَزِلُوا النِّسَاءَ فِي الْمَحِيضِ وَلَا تَقْرَبُوهُنَّ حَتَّى يَطْهُرْنَ﴾ [البقرة:٢٢٢]

**﴾రుతుస్రావానికి సంబంధించిన ఉత్తరువు ఏమిటి అని వారు నిన్ను అడుగుతున్నారు. నీవు వారికి ఇలా తెలుపుః అదొక అపరిశుద్ధ స్థితి. కనుక రుతుకాలంలో భార్యలతో (సంభోగానికి) దూరంగా ఉండండి. వారు పరిశుద్ధులు కానంత వరకు వారి వద్దకు పోకండి﴾.** (బఖర 2: 222).

రుతుస్రావంలో ఉన్న భార్య పరిశుద్ధురాలయి, స్నానం చేయనంత వరకు ఆమెతో కలుసుకోవడం భర్తకు ఏ మాత్రం యోగ్యం కాదు.

﴿فَإِذَا تَطَهَّرْنَ فَأْتُوهُنَّ مِنْ حَيْثُ أَمَرَكُمُ اللَّهُ﴾ [البقرة:٢٢٢]

**﴾వారు పరిశుద్ధులు అయిన తర్వాత అల్లాహ్ ఆదేశించిన చోటునుండి మీరు వారి వద్దకు పోవచ్చు﴾.** (బఖర 2: 222).

రుతుస్రావంలో సంభోగించడం ఎంతటి చండాలమైన పాపమో అబూ హురైరా ؓ ఉల్లేఖించిన ప్రవక్త ﷺ ఈ ఆదేశం ద్వారా తెలుస్తుందిః

مَنْ أَتَى حَائِضًا أَوْ امْرَأَةً فِي دُبُرِهَا أَوْ كَاهِنًا فَقَدْ كَفَرَ بِمَا أُنْزِلَ عَلَى مُحَمَّدٍ ﷺ

"రుతువుస్రావంలో ఉన్న భార్యతో సంభోగించువాడు, లేదా భార్యతో మల మార్గం ద్వారా సంభోగించువాడు మరియు జ్యోతిష్యుని వద్దకు వెళ్ళేవాడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించినదానిని తిరస్క రించినవాడగును". (తిర్మిజి 135, సహీహుల్ జామి 5918).

ఎవరైనా ఇది పాపమని తెలియక, తప్పుగా చేస్తే అతనిపై ఏ దోషం, ప్రాయశ్చితమూ లేదు. ఎవరైతే తెలిసి, కావాలని చేస్తాడో అతనిపై ప్రాయశ్చితము ఉంది అని దీనికి సంబంధించిన హదీసును సహీ అని తెలిపిన ధర్మవేత్తలు చెప్పారు. ఆ ప్రాయశ్చితం అనేది ఒక దీనార్ లేదా సగం దీనార్. అయితే మరికొందరి అభిప్రాయ ప్రకారం ఈ తప్పు చేసిన వ్యక్తి తనిష్ట ప్రకారం ఒక దీనార్ లేదా సగం దీనార్ దానం చేయాలని చెప్పారు. అయితే మరికొందరు ఇలా చెప్పారుః రుతుకాలం ఆరంభంలో రక్తం స్రవిస్తున్న సందర్భంలో సంభోగించినట్లైతే ఒక దీనార్, ఒక వేళ చివరి కాలంలో రక్తస్రావం తగ్గిపోయిన తర్వాత లేదా పూర్తిగా ఆగిపోయిన తర్వాతే కాని స్నానం చేసేకి ముందు సంభోగిస్తే సగం దీనార్ దానం చేయాలి అని. ఒక దీనారు నాలుగు గ్రాములు మరియు పావు గ్రాముల (4.25) బంగారానికి సమానం. అయితే బంగారం దానం చేసినా లేదా దాని విలువకు సమానమైన కరెన్సీ అంటే డబ్బు దానం చేసినా సరే.

## 23. భార్యతో మలమార్గం ద్వారా సంభోగించడం

కొందరు బలహీనవిశ్వాసులు తమ భార్యలతో మలమార్గం ద్వారా సంభోగించడంలో వెనకాడరు. ఇది ఘోరపాపాల్లో పరిగణించబడుతుంది. ఇలా చేసేవారిని ప్రవక్త ﷺ శపించారని అబూ హురైరా رضي الله عنه ఉల్లేఖించారు.

مَلْعُونٌ مَنْ أَتَى امْرَأَتَهُ فِي دُبُرِهَا

"తన భార్యతో మలమార్గం ద్వారా సంభోగించేవాడిపై శాపం కురియుగాక". (అహ్మద్ 2/479, సహీహుల్ జామి 5865).

దీనికి ముందు పాఠంలోని హదీసులో ఉందిః

مَنْ أَتَى حَائِضًا أَوْ امْرَأَةً فِي دُبُرِهَا أَوْ كَاهِنًا فَقَدْ كَفَرَ بِمَا أُنْزِلَ عَلَى مُحَمَّدٍ ﷺ

"రుతుస్రావంలో ఉన్న భార్యతో సంభోగించువాడు, లేదా భార్యతో మల మార్గం ద్వారా సంభోగించువాడు మరియు జ్యోతిష్యుని వద్దకు వెళ్ళేవాడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించినదానిని తిరస్కరించినవాడగును". (తిర్మిజి 135, సహీహుల్ జామి 5918).

స్వాభావిక గుణంగల ఎందరో భార్యలు ఈ పద్ధతిని తిరస్కరిస్తారు కాని భర్తలే విడాకులిస్తానని బెదిరిస్తారు. పండితులతో ప్రశ్నించి తెలుసుకోవడానికి సిగ్గుపడే తమ భార్యలను కొందరు భర్తలు మోసం చేసి, ఈ విధానం యోగ్యమని ఖుర్ఆన్ యొక్క ఈ ఆయతు చూపుతారు

﴿ نِسَاؤُكُمْ حَرْثٌ لَكُمْ فَأْتُوا حَرْثَكُمْ أَنَّى شِئْتُمْ ﴾ [البقرة:٢٢٣]

**﴿మీ భార్యలు మీకు పంటపొలాల (వంటివారు), కావున మీ పొలాలకు మీరు కోరిన విధంగా పోవచ్చు﴾. (బఖర 2: 223).**

ప్రవక్త ﷺ హదీసులు ఖుర్ఆన్ ఆయతుల భావాన్ని విశదీకరిస్తాయి అన్న విషయం తెలిసినదే. నిశ్చయంగా దీని గురించి ప్రవక్త ﷺ ఇలా చెప్పారుః "భర్త తన భార్యతో సంభోగించడానికి ఆమె ముందు నుండి, వెనక నుండి ఎలా వచ్చినా సరే, కాని సంతానం కలిగే దారి నుండే సంభోగించాలి". అయితే మలము వచ్చే దారి నుండి సంతానం కలగదు అన్న విషయం తెలియనిది కాదు.

ఇంతటి ఘోరపాపానికి ఒడిగట్టే కారణాలు ఏమిటంటే; పవిత్ర దాంపత్య జీవితంలో కాలు మోపే ముందు అజ్ఞానపు దుష్చేష్టలకు,

నిషిద్ధమైన భిన్నమైన, అసాధారణ పద్ధతులకు అలవాటు పడి, లేదా నీలచిత్రాల్లోని కొన్ని సంఘటనలు జ్ఞాపకశక్తిలో నాటుకొని ఉన్న వాటిని వదులుకోరు, అల్లాహ్‌తో స్వచ్ఛమైన తౌబా కూడా చేయరు.

భార్యభర్తలిద్దరూ ఏకమై ఇష్టపడి ఈ దుష్కారం చేసుకున్నా అది నిషిద్ధమే ఉంటుంది. ఏదైనా నిషిద్ధ కార్యం ఇష్టపడి చేసినంత మాత్రాన ధర్మం సమ్మతం కాజాలదు.

## 24. భార్యల మధ్య న్యాయం పాటించకపోవుట

అల్లాహ్ తన గ్రంథంలో మనకు చేసిన తాకీదులో ఒకటి మనం భార్యల పట్ల న్యాయం పాటించటం. అల్లాహ్ ఆదేశం:

﴿وَلَن تَسْتَطِيعُوا أَن تَعْدِلُوا بَيْنَ النِّسَاءِ وَلَوْ حَرَصْتُمْ فَلَا تَمِيلُوا كُلَّ الْمَيْلِ فَتَذَرُوهَا كَالْمُعَلَّقَةِ وَإِن تُصْلِحُوا وَتَتَّقُوا فَإِنَّ اللَّهَ كَانَ غَفُورًا رَّحِيمًا﴾ [النساء:١٢٩]

﴿మీరు ఎంత కోరినా, మీ భార్యల మధ్య పూర్తి న్యాయం చేయటం మీ చేతకాని పని. కనుక ఒక భార్య వైపునకు ఎక్కువగా మొగ్గి, మరొకామెను డోలాయమాన స్థితిలో వదలకండి. మీరు మీ ప్రవర్తనను సరిజేసుకొని దైవభీతి కలిగి ఉండండి! ఎందుకంటే నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత﴾. (నిసా 4: 129).

ఒకటి కంటే ఎక్కువ భార్యలుగల వ్యక్తి తన భార్యల పట్ల పాటించవలసిన న్యాయం ఇదిః వారితో రాత్రులు గడపడంలో, వారి తిండి, బట్టల్లో వారికి తగిన హక్కు ఇవ్వాలి. హృదయంలో ఉండే ప్రేమలో న్యాయం పాటించమని కాదు. ఎందుకనగా అది మనిషి ఆధీనంలో లేదు. బహు భార్యలుగల కొందరు ఒక భార్య వైపు ఎక్కువ మొగ్గు చూపి, మరొకామె పట్ల శ్రద్ధ వహించరు. ఒక భార్య వద్ద ఎక్కువ రాత్రులు గడిపి, లేదా

ఒకామెకు ఎక్కువ ఖర్చులు ఇచ్చి మరొకామెను వదిలేస్తారు. ఇలా చేయడం నిషిద్ధం. అలాంటి వ్యక్తి ప్రళయదినాన ఎలా వస్తాడో అబూ హురైరా ﵁ ఉల్లేఖించిన హదీసులో ప్రవక్త ﷺ ఇలా హెచ్చరించారుః

مَنْ كَانَتْ لَهُ امْرَأَتَانِ فَمَالَ إِلَى إِحْدَاهُمَا جَاءَ يَوْمَ الْقِيَامَةِ وَشِقُّهُ مَائِلٌ

"ఏ వ్యక్తికయినా ఇద్దరు భార్యలుండి భర్త ఒకే భార్య వైపునకు మొగ్గిపోతే ప్రళయదినాన అతడు ఒక పార్శ్వం పడిపోయిన స్థితిలో లేచి వస్తాడు". (అబూదావూద్ 2133, సహీహుల్ జామి 6491).

## 25. పరస్త్రీతో ఏకాంతంలో ఉండుట

షైతాన్ ఎల్లప్పుడూ మానవులను ఏదైనా ఉపద్రవంలో పడవేయడానికి మరియు నిషిద్ధ కార్యానికి గురిచేయడానికి పరితపిస్తూ ఉంటాడు. అందుకే అల్లాహ్ మనల్ని ఈ విధంగా జాగ్రత్తగా ఉండమని సూర నూర్ 24: 21 చెప్పాడు:

﴿يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَتَّبِعُوا خُطُوَاتِ الشَّيْطَانِ وَمَنْ يَتَّبِعْ خُطُوَاتِ الشَّيْطَانِ فَإِنَّهُ يَأْمُرُ بِالْفَحْشَاءِ وَالْمُنْكَرِ﴾ [النور:٢١]

**﴾విశ్వాసులారా! షైతాను అడుగుజాడలలో నడవకండి, ఎవడు షైతాన్ అడుగుజాడలలో నడుస్తాడో నిశ్చయంగా షైతాన్ అతనిని అశ్లీలమైన మరియు అసభ్యకరమైన పనులు చేయటానికి ప్రోత్సహిస్తాడు﴿.**

మనిషి శరీరంలో రక్తం ఎలా ప్రవహిస్తుందో అలాగే షైతాన్ మానవ శరీరంలో తిరుగుతుంటాడు. మానవుణ్ణి అశ్లీల కార్యం (వ్యభిచారం)లో పడవేయడా నికి షైతాన్ మార్గాల్లో ఒకటి పరస్త్రీతో ఒంటరిగా ఉండడం. అందుకే ఇస్లాం ధర్మం ఆ మార్గాన్ని మూసివేసింది. ప్రవక్త ﷺ ఇలా ఆదేశించారుః

أَلَا لَا يَخْلُوَنَّ رَجُلٌ بِامْرَأَةٍ إِلَّا كَانَ ثَالِثَهُمَا الشَّيْطَانُ

"వినండి! ఏ పురుషుడైనా ఏ స్త్రీతో ఏకాంతంలో ఉంటాడో వారిద్దరితో మూడోవాడు షైతాన్ ఉంటాడు". (తిర్మిజి 2165. మిష్కాతుల్ మసాబీహ్ 3118).

ప్రవక్త ﷺ ఇలా ప్రవచించారని అబ్దుల్లాహ్ బిన్ **అమ్ర్** ؓ ఉల్లేఖించారుః

لَا يَدْخُلَنَّ رَجُلٌ بَعْدَ يَوْمِي هَذَا عَلَى مُغِيبَةٍ إِلَّا وَمَعَهُ رَجُلٌ أَوْ اثْنَانِ

"ఈ రోజు తరువాత ఎవ్వరూ కుడా భర్త లేకుండా ఒంటరిగా ఉన్న స్త్రీ ఇంటిలో ప్రవేశించకూడదు. (ఏదైనా అవసరం ఉండి పోదలుచుకుంటే) అతనితో ఒక వ్యక్తి లేదా ఇద్దరు వ్యక్తులు ఉండాలి". (ముస్లిం 2173).

ఏ పురుషుడు కూడా ఇంటిలోగాని, గదిలోగాని, వాహనములోగాని ఎక్కడైనా పరస్త్రీతో ఏకాంతంలో ఉండకూడదు. ఆమె సోదరుని భార్య అయినా, సేవకురాలు, ఆడ పనిమనిషి అయినా, డాక్టర్ వద్ద ఆడరోగి అయినా ఎవరైనా సరే. అనేక మంది తమపై లేదా ఇతరులపై నమ్మకంతో ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తారు. అందువల్ల వ్యభిచారంలో లేదా దాని కారణంగల విషయాల్లో పడే భయం ఉంటుంది. తర్వాత వంశవృక్షంలో లోటు మరియు అక్రమ సంతానాలు అధికమవుతున్న విషాద వార్తలు వినవస్తాయి.

## *26. పరస్త్రీతో కరచాలనం (ముసాఫహా) చేయుట*

మన సమాజంలోని కొన్ని ఆచారాలు అల్లాహ్ ధర్మం యొక్క హద్దులను మీరాయి. ప్రజల అలవాట్లు, వారి అంధవైఖరి అల్లాహ్ ఆదేశాలకు వ్యతిరేకంగా మితిమీరుతున్నాయి. చివరికి పరిస్థితి ఎంతవరకు చేరిందంటే నీవు వారిలోని ఏ ఒక్కరికైనా అల్లాహ్ ధర్మం ఆదేశం తెలిపి, దాని నిరూ

పణాలు, నిదర్శనాలు చూపిస్తే వారు నిన్ను ప్రగతివిరోధి, సంకీర్ణవాది, బంధుత్వం తెంచువాడు మరియు సత్సంకల్పాల్లో అనుమానపడేవాడు అని నానారకాలుగా దూషిస్తారు. పినతండ్రి మరియు పెత్తండ్రి కూతుళ్ళతో, మేనత్త కూతుళ్ళతో, చిన్నమ్మ మరియు పెద్దమ్మ కూతుళ్ళతో, సోదరుల భార్యలతో, పినతండ్రి మరియు పెత్తండ్రి భార్యలతో మరియు మేనమామ భార్యలతో కరచాలనం చేయడం మన సమాజంలో నీళ్ళు త్రాగడం లాంటి తేలికగా మారింది. కాని ఇందులో ధార్మికంగా ఉన్న నష్టాలను తెలివైన దృష్టితో చూస్తే ప్రజలు అలా చేయడం మానుకుంటారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ హదీసు శ్రద్ధగా చదవండిః

لأن يُطْعَنَ فِي رَأسِ أَحَدِكُم بِمَخِيطٍ مِنْ حَدِيدٍ خَيرٌ لَهُ مِن أن يَمُسَّ امْرَأَةً لا تَحِلُّ لَه

"మీలో ఒకరి తలపై పెద్దసూది లేదా మొలతో గుచ్చడం పరస్త్రీని ముట్టుకునేదానికంటే ఎంతో మేలు". (తబ్రానీ 20/212, సహీహుల్ జామి 4921).

ఇది చేతుల ద్వారా వ్యభిచారం అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ప్రవచనం చదవండిః

الْعَيْنَانِ تَزْنِيَانِ وَالْيَدَانِ تَزْنِيَانِ وَالرِّجْلَانِ تَزْنِيَانِ وَالْفَرْجُ يَزْنِي

"రెండు కళ్ళు వ్యభిచారం చేస్తాయి. రెండు చేతులు వ్యభిచారం చేస్తాయి. రెండు కాళ్ళు వ్యభిచారం చేస్తాయి. మర్మాంగం వ్యభిచారం చేస్తుంది". (అహ్మద్ 1/412, సహీహుల్ జామి 4126).

ప్రవక్త ﷺ కన్నా పవిత్రహృదయం గలవాడు ఎవడైనా ఉన్నాడా? (సమాధానం లేదు అనే వస్తుంది.) అయన ఏమన్నారో చదవండిః

إِنِّي لَا أُصَافِحُ النِّسَاء

"నేను స్త్రీలతో కరచాలనం చేయను". (ముస్నద్ అహ్మద్ 6/357, సహీహుల్ జామి 2509). మరో సందర్భంలో ఇలా అన్నారుః

إِنِّي لاَ أَمُسُّ أَيدِي النِّساء

"నేను స్త్రీల చేతులకు తాకను". (తబ్రానీ కబీర్ 24/342, సహీహుల్ జామి 7054. ఇంకా చూడండిః ఇసాబ 4/354, దారుల్ కితాబిల్ అరబీ ముద్రణ).

ఆయిషా రజియల్లాహు అన్హా ఇలా చెప్పారుః

وَلَا وَاللهِ مَا مَسَّتْ يَدُ رَسُولِ اللهِ ﷺ يَدَ امْرَأَةٍ قَطُّ غَيْرَ أَنَّهُ يُبَايِعُهُنَّ بِالْكَلَامِ

"ఎన్నడూ లేదు, అల్లాహ్ సాక్షిగా! ప్రవక్త ﷺ హస్తం ఎన్నడూ ఏ పరస్త్రీ చేతిని కొంచమైనా తాకలేదు. ఆయన ﷺ వారితో మాట ద్వారా బైఅత్ (విధేయత ప్రమాణం) చేసేవారు". (ముస్లిం 1866, బుఖారి 5288).

జాగ్రత్తా! తమ సోదరులతో కరచాలనం చేయని భార్యలను విడాకుల బెదిరింపులు ఇచ్చే భర్తలు ఇకనైనా అల్లాహ్‌తో భయపడాలి. అలాగే ఏదైనా వస్త్రము అడ్డుగా పెట్టి కరచాలనం చేయడం ఏ మాత్రం యోగ్యం కాదు. డైరక్ట్ కరచాలనం చేసినా, ఏదైనా అడ్డుగా పెట్టి చేసినా అన్ని స్థితుల్లో పరస్త్రీలతో కరచాలనం నిషిద్ధమే ఉంటుంది.

## 27. స్త్రీ సుగంధం పూసుకొని బైటికి వెళ్ళుట

ప్రవక్త ﷺ ఎంతో కఠినంగా హెచ్చరించినప్పటికీ స్త్రీలు సువాసనలు రుద్దుకొని ఇంటి బైటికి వెళ్ళుట, పురుషుల ముందు నుండి దాటుట ఈ కాలంలో ప్రబలిపోతుంది. ఆయన ఆదేశం ఇలా ఉందిః

أَيُّمَا امْرَأَةٍ اسْتَعْطَرَتْ ثُمَّ مَرَّتْ عَلَى الْقَوْمِ لِيَجِدُوا رِيحَهَا فَهِيَ زَانِيَةٌ

"ఏ స్త్రీ అయితే సువాసన పూసుకొని ఆమె సువాసన పురుషులు ఆఘ్రు ణించాలని వారి ముందు నుండి దాటుతుందో ఆమె వ్యభిచారిణి". (ముస్నద్ అహ్మద్ 4/418, సహీహుల్ జామి 105).

కొందరు స్త్రీలు నిర్లక్ష్యపు భావనతో దీనిని చాలా చిన్న విషయం అను కొని డ్రైవరు, సేల్స్‌మేన్ మరియు పాఠశాలల వాచ్‌మేన్‌ల ముందు నుండి వెళ్తారు. అయితే సువాసన పూసుకున్న స్త్రీ బైటికి వెళ్ళదలచినప్పుడు, అది మస్జిద్ లాంటి పవిత్ర స్థలానికైనా సరే గుస్లె జనాబత్ (స్వప్నస్ఖలనం వల్ల లేదా భార్యభర్తలు కలుసుకున్నందు వల్ల స్నానం) చేసినట్లు స్నానం చేసిన తర్వాతే వెళ్ళాలని కఠినంగా ఆదేశం ఇచ్చింది ఇస్లాం.

أَيُّمَا امْرَأَةٍ تَطَيَّبَتْ ثُمَّ خَرَجَتْ إِلَى الْمَسْجِدِ لِيُوجَدَ رِيحُهَا لَمْ يُقْبَلْ مِنْهَا صَلَاةٌ حَتَّى تَغْتَسِلَ اغْتِسَالَهَا مِنْ الْجَنَابَةِ

"ఏ స్త్రీ అయితే సువాసన పూసుకొని అక్కడ ఉన్నవారు ఆమె సువాసన ఆఘ్రాణించాలని మస్జిద్ వస్తుందో, ఆమె జనాబత్ వల్ల చేసే విధంగా స్నానం చేసిరానంత వరకు ఆమె నమాజు అంగీకరింపబడదు". (ముస్నద్ అహ్మద్ 2/444, సహీహుల్ జామి 2703).

ఈ రోజుల్లో స్త్రీలు ఉపయోగించే క్రింద తెలుపబడే రకరకాల సుగంధాల విషయంలో ఇక అల్లాహ్‌తోనే మొరపెట్టుకోవాలి. ఆయనే మనకు మార్గం చూపువాడు. ఎందుకనగా ఈ నాటి స్త్రీలు పెళ్ళిల్లో, ఉత్సవాల్లో వెళ్ళే ముందు ఉపయోగించే సాంబ్రాణిధూపములు, అదే విధంగా బజారుల్లో, వాహనాల్లో, అందరూ ఏకమై కలసే చోట చివరికి రమాజాను మాసము లో, ఇతర రోజుల్లో మస్జిదులో వెళ్ళేటప్పుడు కూడా చాలా సేపటి వరకు మరియు దూరం వరకు ఆఘ్రాణించగల సుగంధములు వాడుతుంటారు. అయితే పై సందర్భాల్లో అలాంటి

సువాసనలు వాడడం నిషిద్ధం అని వారు తెలుసుకోవడం లేదు. ధర్మపరంగా స్త్రీలు ఉపయోగించవలసిన పరిమళాల్లో వాటి రంగు కానరావాలి. కాని సువాసన రాకూడదు. అల్లాహ్! మాలోని కొందరు మూఢ స్త్రీపురుషులు చేసిన తప్పుల వల్ల మాలోని పుణ్యాత్ములైన స్త్రీపురుషుల్లోను శిక్షించకు. మా అందరికీ సన్మార్గం ప్రాసదించుము ఓ ప్రభువా!

## 28. మహ్రం లేకుండా స్త్రీ ఒంటరిగా ప్రయాణించడం

(మహ్రం అంటే భర్త లేదా వివాహ నిషిద్ధమైన బంధువు. ఉదాః తండ్రి, కొడుకు, సోదరుడు వగైరా).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారని అబూ హురైరా రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః

لَا يَحِلُّ لِامْرَأَةٍ تُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْآخِرِ تُسَافِرُ مَسِيرَةَ يَوْمٍ إِلَّا مَعَ ذِي مَحْرَمٍ

"అల్లాహ్ మరియు అంతిమ దినాన్ని విశ్వసించే ఏ స్త్రీ కూడా తనవెంట ఆమె మహ్రమ్ లేనిదే ఒక రోజు జరిగే ప్రయాణం చేయుట యోగ్యం కాదు". (ముస్లిం 1339, బుఖారి 1088).

ఈ ఆదేశం అన్ని రకాల ప్రయాణాలకు వర్తిస్తుంది. చివరికి హజ్ ప్రయాణం అయినా సరే. మహ్రమ్ లేకుండా స్త్రీ ప్రయాణం దుర్మార్గులను ఆమె పట్ల ప్రేరేపణకు గురి చేస్తుంది. అందుకు వారు ఆమెను ఎదురుకునే ప్రయత్నం చేస్తారు. ఆమె స్వభావికంగా బలహీనురాలు గనక వారి వలలో చిక్కుకుపోతుంది, అందువల్ల ఆమె తన అతివిలువైన గౌరవమానాన్ని కోల్పోతుంది, లేదా కనీసం ఆమె పరువుప్రతిష్టలపై ఒక మచ్చైనా పడవచ్చు.

అదే విధంగా విమానంలో ఒంటరిగా ప్రయాణం చేయకూడదు. ఒక వైపు మహ్రమ్ వీడ్కోలు తెలిపి మరో వైపు ఆమెను రిసీవ్ చేసుకోడానికి

మరో మహ్రమ్ వచ్చినా సరే. ఆమె ప్రక్క సీటులో కూర్చొండేవారు ఎవరై ఉంటారు? లేదా ఒకవేళ ఏదైనా ఆటంకం కలిగి విమానం వేరే విమానాశ్రయంలో దిగితే, లేదా ఆలస్యం అయి సమయం తప్పి వస్తే ఆమె ఎలాంటి ఇబ్బందులకు గరవుతుందో ఆలోచించండి. ఇలా జరగవచ్చు అని కాదు, వాస్తవంగా జరిగిన ఎన్నో సంఘటనలున్నాయి. వివాహనిషిద్ధమైన ఏ బంధువులో క్రింది నాలుగు షరతులుంటాయో అతడే మహ్రం కాగలడుః 1- ముస్లిం. 2- యుక్తవయస్కుడు. 3- జ్ఞాని. 4- పురుషుడు.

ప్రవక్త ﷺ చెప్పారని అబూసఈద్ ఖుద్రీ ﷺ ఉల్లేఖించారుః

لَا يَحِلُّ لِامْرَأَةٍ تُؤْمِنُ بِالله وَالْيَوْمِ الْآخِرِ أَنْ تُسَافِرَ سَفَرًا يَكُونُ ثَلَاثَةَ أَيَّامٍ فَصَاعِدًا إِلَّا وَمَعَهَا أَبُوهَا أَوْ ابْنُهَا أَوْ زَوْجُهَا أَوْ أَخُوهَا أَوْ ذُو مَحْرَمٍ مِنْهَا

"అల్లాహ్ మరియు పరలోకదినాన్ని విశ్వసించే ఏ స్త్రీ అయినా మూడు, అంతకంటే ఎక్కువ రోజుల ప్రయాణం ఒంటరిగా చేయడం యోగ్య కాదు. ఆమెతో అతని తండ్రి, లేదా కొడుకు, లేదా భర్త, లేదా సోదరుడు, లేదా మరెవరైనా మహ్రమ్ తప్పక ఉండాలి". (ముస్లిం 1340).

## 29. పరస్త్రీని ఉద్దేశపూర్వకంగా చూచుట

﴿ قُلْ لِلْمُؤْمِنِينَ يَغُضُّوا مِنْ أَبْصَارِهِمْ وَيَحْفَظُوا فُرُوجَهُمْ ذَلِكَ أَزْكَى لَهُمْ إِنَّ اللهَ خَبِيرٌ بِمَا يَصْنَعُونَ ﴾ [النور:٣٠]

**﴾ప్రవక్తా! విశ్వసించిన పురుషులకు తమ చూపులను క్రిందికి దించుకోండి (అదుపులో ఉంచుకోండి) తమ మర్మాంగాలను రక్షించుకోండి అనీ చెప్పు, ఇది వారికి ఎంతో పరిశుద్ధమైన పద్ధతి. వారు చేసే దాని గురించి అల్లాహ్ కు బాగా తెలుసు﴿**. (నూర్ 24: 30).

ప్రవక్త ﷺ ఇలా ఉపదేశించారని బుఖారి (6243)లో ఉంది: فَزِنَا الْعَيْنِ النَّظَر "(నిషిద్ధమైన వాటి వైపు) చూచుట కళ్ళ వ్యభిచారం అవుతుంది".

ధార్మిక అవసరంతో (పరస్త్రీని చూచుట తప్పుకాదు). ఉదా: పెళ్ళి చేసుకునే ఉద్దేశంతో మంగీతర్ (నిశ్చితార్థమైన స్త్రీ)ని చూచుట. లేక డాక్టర్ రోగినిని చూచుట.

స్త్రీలు పరపురుషుని వైపు దురెద్దేశంతో చూచుట కూడ నిషిద్ధం. అల్లాహ్ ఇలా ఆదేశించాడు:

﴿ وَقُل لِّلْمُؤْمِنَاتِ يَغْضُضْنَ مِنْ أَبْصَارِهِنَّ وَيَحْفَظْنَ فُرُوجَهُنَّ ﴾ [النور:٣١]

**﴿ప్రవక్తా! విశ్వసించిన మహిళలకు ఇలా చెప్పు: తమ చూపులను క్రిందికి దించుకోండి (అదుపులో ఉంచుకోండి) తమ మర్మాంగాలను రక్షించుకోండి అనీ﴾**. (నూర్ 24: 31).

అదే విధంగా గడ్డం, మీసాలు మొలవని అందమైన నవయువకుని వైపు కామోద్దేశంతో చూచుట నిషిద్ధం. ఇంకా పురుషుడు పురుషుని మర్మాం గాన్ని, స్త్రీ స్త్రీ మర్మాంగాన్ని చూచుట నిషిద్ధం. ఏ మర్మాంగాన్నైతే చూచుట నిషిద్ధమో దాన్ని ముట్టుకొనుట కూడా నిషిద్ధం. అది ఏదైనా అడ్డు నుంచైనా సరే. కొందరు సంచికల్లో, మ్యాగ్జిన్లలో, ఫిల్మ్ లలో వచ్చే ఫోటోలను చుస్తూ ఉంటారు. అవి కేవలం బొమ్మలు వాస్తవికతలు కావు అన్న భ్రమలో షైతాన్ వారిని పడవేస్తున్నాడు. (నగ్న, అర్ధ నగ్న ఫోటోలను మ్యాగ్జిన్లలో, టీ.వి. థేటర్లలో చూడటం వలన) భావోద్రేకాల్లో ఎలాంటి ఉత్తేజం కలుగుతుందో ప్రతి తెలివిగలవాడూ గ్రహించగలడు. అందుకు వాటికి దూరమే ఉండాలి.

## 30. (ఇంట్లో సిగ్గుమాలిన) పనులను సహించుట

ప్రవక్త ﷺ ఉపదేశాన్ని అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ؓ ఉల్లేఖిచారు:

ثَلاَثَةٌ قَدْ حَرَّمَ اللهُ عَلَيْهِمْ الْجَنَّةَ مُدْمِنُ الْخَمْرِ وَالْعَاقُّ وَالدَّيُّوثُ الَّذِي يُقِرُّ فِي أَهْلِهِ الْخَبَثَ

“ముగ్గురి పై అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించాడు: (1) మత్తుపానియాలకు బానిస అయినవాడు. (2) తల్లిదండ్రులకు అవిధేయుడు. (3) తన ఇంట్లో అశ్లీలత, సిగ్గుమాలిన వాటిని సహించు 'దయ్యూస్'”. (అహ్మద్: 2/69. సహీహుల్ జామి: 3047).

ఈ కాలంనాటి దయ్యూస రూపాల్లో ఒకటి: ఇంట్లో కూతురు లేక భార్య పరపురుషునితో టెలిఫోన్లలో సంభాషిస్తూ ఉండగా, అతను అలాంటి వాటిని సహించుట. తన ఇంట్లో ఉన్న స్త్రీలలో ఏ ఒకరైనా పరపురుషునితో ఏకాంతంలో గడుపుతూ ఉండడం చూచి ఊరుకుండుట. లేక ఆమె ఒంటరిగా మహ్రంకాని డ్రైవర్తో వాహనంలో వెళ్ళుటను చూచి నిరాకరించకపోవుట. వారు ధార్మిక పర్దా లేకుండా బయటికి వెళ్ళి, ప్రతి వచ్చీ పోయే వాని విషచూపులకు గురి అవుతూ ఉండడం గమనించి సహించుట. ఇంకా అశ్లీలత, సిగ్గుమాలినతనాన్ని ప్రచారం చేసే ఫిల్మ్ (క్యాసెట్లు, డిష్ కేబుల్లు) మ్యాగ్జిన్లు ఇంట్లో తీసుకురావటాన్ని చూచి వారిని నిరాకరించకపోవుట.

## 31. కన్న తండ్రిని కాదని ఇతరులను తండ్రి అనుట మరియు కన్న కొడుకును తన కుమారుడు కాదనుట

ఎవరు అతని తండ్రి కాడో, అతన్ని తండ్రి అనుట, ఏ జాతి నుండి అతడు లేడో, ఆ జాతి నుండి అని అనుట ఒక ముస్లింకు ఎన్నడూ యోగ్యం కాదు. కొందరు డబ్బు, ధన ఆశలో అలా చేస్తారు. అఫీషియల్ డాక్యుమెంట్లలో (దస్తావేజుల్లో) అలా వ్రాయిస్తారు. మరి కొందరు తన

తండ్రి చిన్న తనంలో అతన్ని వదిలేసినందుకు, ఆ ద్వేషంలో అలా చేస్తారు. ఇలాంటి వ్యవహారాలన్ని నిషిద్ధం. ఇందువలన వివిధ రంగాలలో అనేక కలతలు తలెత్తుతాయి. ఉదా: మహ్రం, వివాహం మరియు ఆస్తి లాంటి విషయాల్లో.

సఅద్ మరియు అబూ బకర్ ﷺ ప్రవక్త తెలిపనట్లు ఉల్లేఖించారు:

مَنْ ادَّعَى إِلَى غَيْرِ أَبِيهِ وَهُوَ يَعْلَمُ فَالْجَنَّةُ عَلَيْهِ حَرَامٌ

"ఎవరయితే తెలిసి కూడా ఇతరులను తన తండ్రి అని ఆరోపణ చేస్తాడో, అతనిపై స్వర్గం నిషిద్ధం". (బుఖారి 4327, ముస్లిం 63).

వంశపరంపరలో మార్పు వచ్చే, లేక అబద్ధంతో కూడిన విషయాలన్నీ నిషిద్ధం. కొందరు తమ భార్యతో గొడవ పెట్టుకొని, ఆమె దుష్కార్యానికి పాల్పడింది అని ఆమెపై అవనింద వేస్తారు. ఆమె గర్భంతో ఉండి, అందులో అతని సంతానమే ఉన్నప్పటికి దాన్ని (తన సంతానాన్ని) తిరస్కరిస్తారు. మరి కొందరు స్త్రీలు తమ భర్తతో మోసం చేసి, వ్యభిచారానికి పాల్పడి, గర్భవతి అవుతారు. ఇలా తన భర్త వంశపరంపరలో ఇతరులను చేర్చు తారు. దీనిపై చాలా కఠినమైన హెచ్చరిక ఉంది. సూరె నూర్ (24) 3 నుండి 10 వరకు ములాఅన ఆదేశమునకు సంబంధించిన ఆయతులు అవత రించినప్పుడు ప్రవక్త ﷺ చెప్పగా విన్నట్లు అబూ హురైరా ﷺ ఉల్లేఖించారుః

أَيُّمَا امْرَأَةٍ أَدْخَلَتْ عَلَى قَوْمٍ مَنْ لَيْسَ مِنْهُمْ فَلَيْسَتْ مِنْ اللهِ فِي شَيْءٍ وَلَنْ يُدْخِلَهَا اللهُ جَنَّتَهُ وَأَيُّمَا رَجُلٍ جَحَدَ وَلَدَهُ وَهُوَ يَنْظُرُ إِلَيْهِ احْتَجَبَ اللهُ مِنْهُ وَفَضَحَهُ عَلَى رُءُوسِ الْأَوَّلِينَ وَالْآخِرِينَ

"ఏ స్త్రీ అయితే ఒక వంశంలో లేని అబ్బాయిని ఆ వంశంలో కలుపుతుందో (అంటే వ్యభిచారం ద్వారా వచ్చిన సంతానాన్ని తన భర్త వంశంలో కలుపు

తుందో) అల్లాహ్ వద్ద ఆమె యొక్క విలువ ఏ మాత్రం లేదు. ఆయన ఆమెను తన స్వర్గంలో చేర్పించడు. ఏ వ్యక్తి అయితే తన వైపే చూస్తున్న తన సంతానాన్ని తిరస్కరిస్తాడో, అల్లాహ్ తనకూ మరియు అతనికి మధ్య అడ్డు ఉంచును. (అంటే కరుణ చూపుతో చూడడు). పూర్వికుల వెనుకటి వారందరి ఎదుట అతన్ని అవమానపరుచును" (అబూ దావూద్ 2263. షేఖ్ అల్బానీ రహిమహుల్లాహ్ ఈ హదీసును జఈఫ్ అని చెప్పారు. జఈఫా 1427, జఈఫుల్ జామి 2221.).

## 32. వడ్డీ తినుట

అల్లాహ్ తన దివ్య గ్రంథంలో వడ్డీ తినేవారితో తప్ప మరెవ్వరితోనూ యుద్ధప్రకటన చేయలేదు.

﴿ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّهَ وَذَرُوا مَا بَقِيَ مِنَ الرِّبَا إِنْ كُنْتُمْ مُؤْمِنِينَ. فَإِنْ لَمْ تَفْعَلُوا فَأْذَنُوا بِحَرْبٍ مِنَ اللَّهِ وَرَسُولِهِ ﴾ [البقرة:٢٧٨،٢٧٩]

**﴿విశ్వసించిన ప్రజల్లారా! మీరు నిజంగా విశ్వాసులే అయితే, అల్లాహ్‌కు భయపడండి, ఇంకా మీకు ప్రజల నుండి రావలసిన వడ్డీని విడిచి పెట్టండి. ఒకవేళ మీరు అలా చెయ్యకపోతే, మీపై అల్లాహ్ తరపున ఆయన ప్రవక్త తరపున యుద్ధ ప్రకటన ఉంది అనే విషయం తెలుసుకోండి﴾**. (బఖర 2: 278, 279).

ఇది అల్లాహ్ వద్ద ఎంత చెడ్డ పాపమో తెలియుటకు పై ఆయతులే చాలు.

ప్రజలు, ప్రభుత్వాలు వడ్డీ కారణంగా వినాశపు చివరి హద్దులోకి చేరు కున్నాయన్న నిజాన్ని వాటిపై దృష్టిసారించిన వ్యక్తి గమనించగలడు. వడ్డీ వ్యవహారల వలన దారిద్ర్యం, మార్కెట్లో సరుకు రాకపోవుట, ఆర్థిక దీవాలా, అప్పులు చెల్లించే స్థోమత లేకపోవుట, జీవనాభివృద్ధిలో ఆటంకాలు, నిరుద్యోగ సమస్యలు పెరుగుట, అనేక కంపనీలు, ఆర్థిక

సంస్థలు మూత బడుట, ఇంకా రోజువారి కష్టార్జితము, చెమట ధారాపోసి సంపాదించే సంపాదన కూడా వడ్డీ తీర్చడానికి సరిపడకపోవుట చూస్తునే ఉన్నాము. లెక్కలేనంత ధనం కొందరి చేతుల్లో తిరగటం వలన సమాజంలో వర్గాల తారతమ్యం ఉత్పన్నమవుతుంది. వడ్డీ వ్యవహారంలో పాల్గొన్నవారికి అల్లాహ్ హెచ్చరించిన యుద్ధ రూపాలు బహుశా ఇవేకావచ్చు.

ప్రత్యంక్షంగా లేక పరోక్షంగా ఏవిధంగానైనా వడ్డీ వ్యవహారం చేసే వారినీ, అందుకు సహాయం చేసే వారినీ (దలాలి, ఏజెంట్) అందరినీ ప్రవక్త ﷺ శపించారు:

لَعَنَ رَسُولُ الله ﷺ آكِلَ الرِّبَا وَمُؤْكِلَهُ وَكَاتِبَهُ وَشَاهِدَيْهِ وَقَالَ هُمْ سَوَاءٌ

“వడ్డీ తినేవారిని, తినిపించే వారినీ, ఆ వ్యవహారాలు వ్రాసేవారినీ, అందులో సాక్ష్యం పలికేవారందరినీ ప్రవక్త ﷺ శపించారు. ఆ పాపంలో వీరందరూ సమానమే” అని చెప్పారు. (ముస్లిం 1598).

ఈ హదీసు ఆధారంగా వడ్డీ ఇచ్చిపుచ్చుకొనుట, వడ్డీ బ్యాంకుల్లో డబ్బు డిపాజిట్ చేయుట, వడ్డీ వ్యవహారాల్లో క్లర్కుగా, దాని లావాదేవీలు రిజిస్టర్ చేయుటకు, మరియు అందులో వాచ్‌మేన్‌గా ఉద్యోగం చేయుట యోగ్యం కాదు. వాస్తవం ఏమిటంటే వడ్డీకి సంబంధించిన ఏ వ్యవహారంలో కూడా, ఏ విధంగానైనా పాల్గొనుట నిషిద్ధం.

ఘోరపాపంతో కూడిన ఈ చెడును ప్రవక్త ﷺ ఎంత స్పష్టంగా చెప్పారో, అబ్దుల్లాహ్ బిన్ మస్ ఊద్ ؓ ఉల్లేఖించారు:

اَلرِّبَا ثَلَاثَةٌ وَسَبْعُونَ بَابًا أَيْسَرُهَا مِثْلُ أَنْ يَنْكِحَ اَلرَّجُلُ أُمَّهُ ، وَإِنَّ أَرْبَى اَلرِّبَا عِرْضُ اَلرَّجُلِ الْمُسْلِمِ

“వడ్డీలో 73 స్థాయిలున్నాయి. వాటిలో అత్యంత హీనమైన స్థాయి (దశ)

యొక్క పాపం; ఒక వ్యక్తి తన కన్న తల్లిని పెళ్ళాడటం వంటిది. వడ్డీ యొక్క అత్యంత తీవ్రస్థాయి పాపం ఒక ముస్లిం పరువు ప్రతిష్ఠలను మంటగలపటం". (ముస్తద్రక్ హాకిం: 2/37, సహీహుల్ జామి: 3533.).

ప్రవక్త ﷺ ఇలా చెప్పినట్లు అబ్దుల్లాహ్ బిన్ హంజలా ؓ ఉల్లేఖించారు:

دِرْهَم رِبًا يَأْكُلُهُ الرَّجُلُ وَهُوَ يَعْلَمُ أَشَدُّ مِنْ سِتَّةٍ وَثَلَاثِينَ زَنْيَةً

"బుద్ధిపూర్వకంగా ఒక దిర్హం వడ్డీ తినడం 36 సార్లకంటే ఎక్కువ వ్యభిచారం చేసినదానితో సమానం". (అహ్మద్: 5/225, సహీహుల్ జామి: 3375.).

వడ్డీ అందరిపై నిషిద్ధం. బీదవాళ్ళ, ధనికుల మధ్య ఏలాంటి తేడా లేదు. తేడా ఉంది అని కొందరనుకుంటారు. కాని అది తప్పు. అందరిపై, అన్ని పరిస్థితుల్లోనూ నిషిద్ధం. పెద్ద పెద్ద వ్యాపారులు, ధనికులు దీని వల్లే దివాలా తీస్తున్నారు. ఎన్నో సంఘటనలు దీనికి సాక్ష్యాలుగా ఉన్నాయి. వడ్డీ ద్వారా వచ్చే ధనం చూడడానికి ఎక్కువ కనబడినా ఆ ధనంలో బర్కత్ (శుభం) అనేది నశించిపోతుంది. ప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారు:

الرِّبَا وَ إِنْ كَثُرَ فَإِنَّ عَاقِبَتَهُ تَصِيرُ إِلَى قل

"వడ్డీ ద్వారా ఎంత ధనం వచ్చినా దాని అంతం అల్పంతోనే అవుతుంది". (అహ్మద్: 2/37, సహీహుల్ జామి: 3542.).

వడ్డీ శాతం పెరిగినా లేక తరిగినా, ఎక్కువ ఉన్నా లేక తక్కువ ఉన్నా తీసుకోవడం, తినడం ఎట్టిపరస్థితుల్లోనూ యోగ్యం కాదు. అన్ని విధాలుగా నిషిద్ధం. వడ్డీ తినే వ్యక్తి ఉన్మాది వలే ప్రళయదినాన నిలబడతాడు. ఇది ఎంత చెడు అయినప్పటికి అల్లాహ్ తౌబా చేయమని ఆజ్ఞాపించి, దాని విధానం కూడా స్పష్టం చేశాడు. వడ్డీ తినేవారనుద్దేశించి ఇలా ఆదేశించాడు:

﴿ وَإِن تُبْتُمْ فَلَكُمْ رُءُوسُ أَمْوَالِكُمْ لَا تَظْلِمُونَ وَلَا تُظْلَمُونَ ﴾ [البقرة:٢٧٩]

**﴿ఇప్పుడైనా మీరు పశ్చాత్తాప పడి (వడ్డీని వదులుకుంటే) అసలు సొమ్ము తీసుకోవటానికి హక్కుదారులవుతారు. మీరూ అన్యాయం చెయ్యకూడదు. మీకూ అన్యాయం జరగకూడదు﴾**. (బఖర 2: 279).

ఇదే వాస్తవ న్యాయం.

విశ్వాసుని మనుస్సు ఈ ఘోరపాపాన్ని అసహ్యించుకొనుట, దాని చెడును గ్రహించుట తప్పనిసరి. దొంగలించబడే లేక నష్టమయ్యే భయం లాంటి గత్యంతరంతో వడ్డీ ఇచ్చే బ్యాంకుల్లో తమ సొమ్మును డిపాసిట్ చేసే వాళ్ళు, వారి గత్యంతరం ఎంతమటుకు ఉంది, గత్యంతరంలేక మరణించిన జంతువును తినువారి లాంటి లేదా అంతకంటే కఠిన స్థితిలో ఉన్నారా? అనేది గ్రహించాలి. అందుకు అల్లాహ్ క్షమాపణ కోరుతూ ఉండాలి. ఎంత సంభవమైతే అంత వరకు (దాని నుండి దూరమై) దాని స్థానంలో వేరే (ధర్మ సమ్మతమైన) ప్రయత్నం చేయాలి. ప్రస్తుతం తమ సొమ్ము ఉన్న బ్యాంకుల నుండి తమ సొమ్ముపై రావలసిన వడ్డీని వారితో అడగకూడదు. వారు స్వయంగా తన అకౌంటులో జమ చేస్తే దాన్ని దానం ఉద్దేశంతో కాకుండా ఆ పాపపు సొమ్ముతో తన ప్రాణం వదులుకొనుటకు (కడు బీదవారికి) ఇచ్చేయాలి. నిశ్చయంగా అల్లాహ్ పవిత్రుడు. పవిత్రమైన వాటినే స్వీకరి స్తాడు. దాని నుండి స్వలాభం పొందడం ఎంత మాత్రం యోగ్యం కాదు. తినుత్రాగు, ధరించు ప్రయాణ ఖర్చు రూపంలో గాని లేక గృహనిర్మాణం లేక అతనిపై విధిగా ఉన్న భార్యబిడ్డల, తల్లిదండ్రుల ఖర్చు రూపంలోగాని లేక అందులో నుంచి జకాత్, ట్యాక్స్ వగైరా చెల్లించడానికిగాని లేక కనీసం తనపై జరిగిన అన్యాయాన్ని దూరం చేయడానిక్కూడా దాన్ని ఉపయో గించరాదు. కేవలం అల్లాహ్ యొక్క బహుగట్టి పట్టు నుండి తప్పించుకో డానికి ఎవరికైనా ఇచ్చివేయాలి.

# 33. సరుకు లోపాల్ని దాచి విక్రయించడం

مَرَّ عَلَى صُبْرَةِ طَعَامٍ فَأَدْخَلَ يَدَهُ فِيهَا فَنَالَتْ أَصَابِعُهُ بَلَلًا فَقَالَ مَا هَذَا يَا صَاحِبَ الطَّعَامِ قَالَ أَصَابَتْهُ السَّمَاءُ يَا رَسُولَ الله قَالَ أَفَلَا جَعَلْتَهُ فَوْقَ الطَّعَامِ كَيْ يَرَاهُ النَّاسُ مَنْ غَشَّ فَلَيْسَ مِنِّي

అబూ హురైరా ﷺ ఉల్లేఖనం ప్రకారం: ప్రవక్త ﷺ ధాన్యాల కుప్ప నుండి దాటుతూ అందులోకి చెయ్యి పెట్టి చూశారు, వేళ్ళకు తడి అనిపించింది. "ఇదేమిటి ఓ ధాన్యం మనిషి? అని అడిగారు. అందుకతను 'వర్షం కురిసి నందువల్ల తడిసినవి ప్రవక్తా' అని జవాబిచ్చాడు. "మరయితే ప్రజలకు కనపడేలా పైన ఎందుకుంచలేదు. మోసము చేసేవాడు మాలోనివాడు కాదు" అని ప్రవక్త ﷺ హెచ్చరించారు. (ముస్లిం 102).

ఈ రోజుల్లో సరుకు అమ్మేవాళ్ళలో అల్లాహ్ భయభీతి లేని అనేకులు దానిపై ఒక ప్లాస్టిక్ కవర్ అంటించి, లేదా ఆ సరుకును పెట్టెలో క్రింద పెట్టేసి, లేదా ఏదైనా కెమికల్ (రసాయనం) ఉపయోగించి దాన్ని అందమైన రూపం లో చూపించి దాని లోపాన్ని తెలియనివ్వరు. లేక ఎలక్ట్రానిక్ మిషిన్, ఇంజన్లు మొదటిసారి స్టార్ట్ చేసిన వెంటనే వచ్చే లోపంగల శబ్దాన్ని దాచి పెడతారు. అది కొన్నవాడు ఇంటికి తీసుకెల్లే సరికి లేక కొద్ది రోజుల తరువాత పాడైపోతుంది. మరి కొందరు సరుకు యొక్క చివరి తారీఖు (Expiry Date)ను మార్చేస్తారు. లేక సరుకు కొనేవారికి దాన్ని చూసి, చెక్ జేసి అవసరమైతే అనుభవించే అనుమతీ ఇవ్వరు. బండ్లు, వాహనాలు, మిషిన్లు అమ్మేవారు చాలా మంది అందులో ఉన్న లోపాన్ని స్పష్టం చేయరు. ఇది నిషిద్ధం. ప్రవక్త ﷺ ఇలా ఆదేశించారుః

الْمُسْلِمُ أَخُو الْمُسْلِمِ لَا يَحِلُّ لِمُسْلِمٍ بَاعَ مِنْ أَخِيهِ بَيْعًا فِيهِ عَيْبٌ إِلَّا بَيَّنَهُ لَهُ

"ఒక ముస్లిం మరో ముస్లింకు సోదరుడు. ముస్లిం తన సోదరునికి ఒక

సరుకు అమ్మినప్పుడు అందులో ఏదైనా లోపం ఉంటే దాన్ని అతనికి తప్పక తెలుపాలి". (ఇబ్ను మాజ 2246, సహీహుల్ జామి 6705).

బండ్లు అమ్మే వారు కొందరు వేలముపాట సందర్భంలో "ఇనుము భండారం". "ఇనుము భండారం" అని అంటే సరిపోతుంది. కొనేవారు బండ్లంటారు. (అందులో ఉన్న లోపం చెప్పవలసిన అవసరం రాదు) అని భావిస్తారు. కాని ఈ వ్యాపారంలో బర్కత్ (శుభం) అనేది ఉండదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారుః

الْبَيِّعَانِ بِالْخِيَارِ مَا لَمْ يَتَفَرَّقَا فَإِنْ صَدَقَا وَبَيَّنَا بُورِكَ لَهُمَا فِي بَيْعِهِمَا وَإِنْ كَتَمَا وَكَذَبَا مُحِقَتْ بَرَكَةُ بَيْعِهِمَا

"కొనుగోలు చేయు వ్యక్తి మరియు అమ్మకం చేయు వ్యక్తి ఇద్దరికి (సరుకును) స్వీకరించే, నిరాకరించే హక్కు వారిద్దరూ విడిపోయేంతవరకూ ఉంటుంది. ఇద్దరూ సత్యం పై ఉండి (లోపం లేక మరేదైనా అవసరమైన విషయం) విస్పష్టం చేసుకుంటే ఆ ఇద్దరికీ తమ సరుకులో శుభం కలుగుతుంది. ఒకవేళ ఆ ఇద్దరూ అసత్య వ్యవహారం నడుపుకొని వాస్తవికతను కప్పి ఉంచితే ఇద్దరి సరుకుల్లో నుంచి శుభం నశించిపోతుంది". (బుఖారి 2079, ముస్లిం 1532).

## 34. నజ్ష్ విక్రయం

నజ్ష్ అంటే సరుకు కొనే ఉద్దేశంలేకుడా, తొలి కొనుగోలుదారుడిని మోసగించడానికై అమ్మకానికి సిద్ధంగా ఉన్న వస్తువు ధరను పెంచుతూ పోవడం. ప్రవక్త ﷺ చెప్పారుః

"క్రయవిక్రయాల సమయంలో బేరం మీద బేరం చేస్తూ ధరను పెంచి మోసానికి పాల్పడకండి". (బుఖారి 6066, ముస్లిం 2563).

ఇది మోసానికి సంబంధించిన ఓ రకం కావడంలో ఏలాంటి సందేహం లేదు. ప్రవక్త ﷺ ఉపదేశం బుఖారి, బాబున్ నజ్‌ష్. సహీహ 1057లో ఉంది:

الْمَكْرُ وَالْخَدِيعَةُ فِي النَّار

"పన్నాగం మరియు మోసం నరకంలోకి తీసుకువెళ్తుంది".

అనేక మంది దళారులు వేలముల, కార్ షోరూంల ద్వారా సంపాదిస్తున్నది అక్రమ సంపాదన. ఎందుకనగా వారు ఎన్నో నిషిద్ధ కార్యాలకు పాల్పడుతారు. అందులో పైన చెప్పిన నజష్ విక్రయం, మరియు కొనేవారికి మోసం చేయుట. ఇంకా అమ్మటానికి వచ్చిన వ్యాపారి యొక్క సొమ్ము ధర తక్కువ చేసి మోసగించుట. ఒకవేళ సరుకు ఆ దళారిది అయితే, వారు వ్యాపారుల వేషం వేసుకుని వచ్చి ధరలు పెంచుతారు. ఇలా ప్రజలకు మోసం చేస్తారు. నష్టం కలుగజేస్తారు.

## 35. జుమారోజు అజాన్ తరువాత విక్రయించటం

﴿ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا نُودِيَ لِلصَّلَاةِ مِن يَوْمِ الْجُمُعَةِ فَاسْعَوْا إِلَىٰ ذِكْرِ اللَّهِ وَذَرُوا الْبَيْعَ ذَٰلِكُمْ خَيْرٌ لَّكُمْ إِن كُنتُمْ تَعْلَمُونَ ﴾ [الجمعة:٩]

﴾విశ్వాసులారా! శుక్రవారం నాడు నమాజుకై పిలిచినప్పుడు. అల్లాః సంస్మరణ వైపునకు పరుగెత్తండి. క్రయవిక్రయాలను వదలిపెట్టండి. మీరు గ్రహించగలిగితే, ఇదే మీకు అత్యంత శ్రేయస్కరమైనది﴿. (జుముఅ 62: 9).

కొందరు వ్యాపారులు రెండవ అజాన్ తరువాత కూడా తమ దుకాణాల్లో లేక మస్జిద్ ముందు అమ్మకాల్లో నిమగ్నులయి ఉంటారు. అయితే వారితో కొనెవాడు కనీసం మిస్వాక్ కొన్నా వారితో పాపంలో పొత్తు కలిసినట్లే. ఇలాంటి వ్యాపారం వ్యర్థము, తుచ్ఛము అన్నదే సత్యం. హోటల్, బేకరి మరియు ఫ్యాక్టరీల ఓనర్లు కొందరు జుమా సమయంలో కూడా పని

చేయాలని తమ పనివాళ్ళపై ఒత్తిడి చేస్తారు. అలాంటి సంపాదనలో బాహ్యాంగా ఎక్కువ లాభం ఏర్పడినా, వాస్తవానికి వారు నష్టంలో పడి ఉన్నారన్నది తెలుసుకోవాలి. ఇక పనివాళ్ళు ప్రవక్త ﷺ యొక్క ఈ ఆదేశంపై నడవాలిః

لاَ طَاعَةَ لِبَشَرٍ فِي مَعْصِيةِ الله

"అల్లాహ్ అవిధేయతకు గురి చేసే ఏ వ్యక్తి మాటా వినకూడదు". (ముస్నద్ అహ్మద్: 1/129. దీని సనద్ సహీ అని అహ్మద్ షాకిర్ చెప్పారు. 1065)

## *36. జూదము*

﴿يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِنَّمَا الْخَمْرُ وَالْمَيْسِرُ وَالْأَنصَابُ وَالْأَزْلَامُ رِجْسٌ مِّنْ عَمَلِ الشَّيْطَانِ فَاجْتَنِبُوهُ لَعَلَّكُمْ تُفْلِحُونَ﴾ [المائدة:٩٠]

**﴿విశ్వాసులారా! సారాయి, జూదం, దైవేతర మందిరాలు, పాచికలద్వారా జోస్యం — ఇవన్నీ అసహ్యకరమైన షైతానులు. వాటిని విసర్జించండి. మీకు సాఫల్యభాగ్యం కలిగే అవకాశం ఉంది﴾**. (మాఇద 5: 90).

అజ్ఞానపు కాలంలో జూదం ఆడేవారు. వారిలో ప్రఖ్యాతి చెందిన జూదపు ఒక రూపం, పది మంది ఒక ఒంటెలో సమానంగా పొత్తు కలసి, పాచికల ద్వారా అదృష్టం చూసేవారు. అది వారిలో ఖుర్ఆ (చీటి) యొక్క రూపం. అందులో ఏడుగురికి విభిన్న వాటా లబించేది. ముగ్గురికి ఏమి దొరక్కపోయేది.

ఈ కాలంలో జూదం రూపాలు ఎన్నో ఉన్నాయి. అందులో కొన్ని క్రింద ఇవ్వబడపతపన్నవి:

లాటరి: ఇది ఎన్నో రకాలుగా ఉంది. అందులో సామాన్యమైనది డబ్బు ఇచ్చి నంబర్లు కొనాలి. ఆ నంబర్లమీద లాటరి వెళ్తుంది. మొదటి

బహుమతి. రెండవ బహుమతి అని ఇవ్వబడుతుంది. ఇలా అనేక విభిన్న బహుమతులు ఇవ్వబడుతాయి. దీనికి పాల్పడేవారు, ప్రజాసేవ లాంటి ఏ మంచిపేరు పెట్టుకున్నా అది నిషిద్ధం.

మరో రకం: లోపల ఏమున్నదో తెలియని ఓ వస్తువు కొనుట. లేక ఒక వస్తువు కొన్నప్పుడు ఒక నంబరు ఇచ్చి, తరువాత ఆ నంబర్లపై లాటరి తీసి బహుమతిపొందే వారిని నిర్ణయించుట.

ఇన్సూరెన్స్: ఇది కూడా జూదం యొక్క రూపమే. జీవన భీమ, వాహనాల భీమ, సరుకుల భీమ, అగ్నీ ప్రమాద భీమ, ఇతరులతో నష్టం కలిగితే భీమ, ఇలా ప్రతిదానికి భీమ చేయించుట నిషిద్ధం. కొందరు గాయకులు తమ శబ్దం(గళం) యొక్క భీమ కూడ చేయిస్తారు.(1)

పైన తెలిపినవే గాక అన్ని రకాల పందెములు జూదంగానే లెక్కించ బడుతాయి. అభివృద్ధి చెందిన ఈ రోజుల్లోనైతే జూదమాడటానికి ప్రత్యేక క్లబ్బులు తెరువబడ్డాయి. ఈ పెద్దపాపం చేయడానికి అందులో గ్రీన్ టేబల్ పేరుతో ప్రత్యేకంగా ఒక స్థలం ఉంటుంది. అదే విధంగా ఫుట్ బాల్, క్రికెట్ వగైరా ఆటల మ్యాచ్ లలో కాసే పందెములు జూదం క్రిందికే వస్తాయి. ఇంకా కొన్ని ఆట ప్రదేశాల్లో, పార్కుల్లోనూ జూదానికి సంబంధిం చిన ఆటలుంటాయి. అవి కూడ నిషిద్ధం.

## కాంపిటీషన్లు, పోటీలు మూడు రకాలు:

1– ధార్మిక ఉద్దేశంగలవి: (యుద్దంలో ఉవయోగవడే) ఒంటెల, గుఱ్ఱాల మధ్య లేక ఇందులో విలువిద్యపోటీలు, గురిపోటీలు

---

1– "ఇన్సురెన్స్ ఆదేశాలు. దాని స్థానంలో ఇస్లాంలో ఏముంది" అన్న వ్యాసం అరబి మ్యాగ్జిన్ "మజల్లతుల్ బుహూసిల్ ఇస్లామియ" 17, 19, 20 లో చూడవచ్చును. ఇది "రిఆసతుల్ ఆమ్మ లిఇదారతిల్ బూహూసిల్ ఇల్మియ్య" నుండి వెళ్తుంది.

బహుమానాలతో నిర్ణయించవచ్చును. బహుమానాలు లేకుండానూ నిర్ణయించవచ్చును. అదే విధంగా ఖుర్ఆన్ కంఠస్తం చేసేలాంటి ధార్మికవిధ్య పోటీలు కూడా ఈ కోవకే చెందుతాయి.

2- ముబాహ్: ఉదా: నమాజ్ నుండి దూరం చేసే, దుస్తులతో దాచవలసిన భాగమును దాచలేనివంటి నిషిద్ధ కార్యాలకు గురి కాకుండా ఫుట్ బాల్ మ్యాచ్ లేక పరుగుల పోటి లాంటి ముబాహ్(1) క్రీడలు. ఇవి బహుమానాలు లేకుండా కూడా యోగ్యం.

3- స్వయంగా నిషిద్ధమైనవి లేక నిషిద్ధం వరకు చేర్పించునవి: ఉదా: అందాలపోటి, ఒకరినొకరు ముఖము పై కొట్టుకొనునటువంటి ముష్టి యుద్ధం (బాక్సింగ్), కోళ్ళ, మేకల పోటీలు నిషిద్ధం.

## *37. దొంగతనం*

﴿ وَالسَّارِقُ وَالسَّارِقَةُ فَاقْطَعُوا أَيْدِيَهُمَا جَزَاءً بِمَا كَسَبَا نَكَالًا مِنَ اللَّهِ وَاللَّهُ عَزِيزٌ حَكِيمٌ ﴾

**﴿దొంగ – స్త్రీ అయినా పురుషుడైనా, ఉభయుల చేతులూ నరకండి. ఇది వారి సంపాదనకు ప్రతిఫలం. అల్లాహ్ తరఫునుండి గుణపాఠం నేర్పే శిక్ష. అల్లాహ్ సర్వశక్తిమంతుడు, అత్యంత వివేక సంపన్నుండు﴾**. (మాఇద 5: 38)

దొంగతనపు నేరాల్లోకెల్ల అతిచెడ్డది హజ్, లేక ఉమ్రా చేయుటకు కాబా వరకు వచ్చిన వారి నుండి దొంగలించడం. ఆ దొంగ భువిలో అతి ఉత్తమమైన, పవిత్ర క్షేత్రమైన, కాబా ఆవరణలో ఉండి దొంగలిస్తున్నా డంటే, అతను అల్లాహ్ యొక్క హద్దులను ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు. ఒకసారి సూర్యగ్రహణ సందర్భంలో ప్రవక్త ﷺ నరకం గురించి

---

2- చేయడం వల్ల పుణ్యంగాని, చేయకపోవడం వల్ల పాపంగాని లేని, ధర్మసమ్మతమైన ప్రతి పనిని 'ముబాహ్' అంటారు.

ప్రస్తావిస్తూ ఇలా చెప్పారు:

لَقَدْ جِيءَ بِالنَّارِ وَذَلِكُمْ حِينَ رَأَيْتُمُونِي تَأَخَّرْتُ مَخَافَةَ أَنْ يُصِيبَنِي مِنْ لَفْحِهَا وَحَتَّى رَأَيْتُ فِيهَا صَاحِبَ الْمِحْجَنِ يَجُرُّ قُصْبَهُ فِي النَّارِ كَانَ يَسْرِقُ الْحَاجَّ بِمِحْجَنِهِ فَإِنْ فُطِنَ لَهُ قَالَ إِنَّمَا تَعَلَّقَ بِمِحْجَنِي وَإِنْ غُفِلَ عَنْهُ ذَهَبَ بِهِ

"నేను వెనక్కి జరిగిన దృశ్యం మీరు చూశారు కదూ, అప్పుడు నా ముందు నరకాగ్నిని తీసుకురావడం జరిగింది, దాని దహించివేసే అగ్ని నాకు తాకు తుందన్న భయంతో నేను వెనక్కు జరిగాను. అందులో నేను వంకరకర్ర వ్యక్తిని చూశాను. తాను దానితో తన ప్రేవులను లాగుతున్నాడు. (అతని సంగతేమిటంటే) అతను (ప్రపంచములో) తన ఆ వంకరకర్రతో హజ్ కు వచ్చిన వారి సామానులను తటాలున అందుకునేవాడు. ఒకవేళ వారు గమనించి మందలిస్తే "(క్షమించండి) నా కర్ర మీ సామానులో తలబడింది అని" అనేవాడు. వారు గమనించకుంటే దొంగలించుకొని వెళ్ళేవాడు". (ముస్లిం: 904).

అదే విధంగా అతి చెడ్డ దొంగతనాల్లో పబ్లిక్ (ప్రజల) సొమ్మును దోచు కొనుట. ఇలా దొంగలించేవారు కొందరు, ఇతరుల మాదిరిగా మేము దొంగ లిస్తున్నాము అని సాకు చెప్పుకుంటారు. కాని ఇది ముస్లింలందరి సొమ్ము అని గ్రహించరు. పబ్లిక్ ప్రాపర్టీ (ఆస్తి) అన్నప్పుడు (ముస్లిం దేశాల్లో ముస్లింలందరిది, వివిధ మతాల దేశాల్లో) వారందరి ప్రాపర్టీ అవుతుంది. అల్లాహ్‌తో భయపడనివారెవరైనా దొంగలిస్తే అది ముమ్మాటికి ఆధారం, ప్రమాణం కాదు. వారిననుసరించి తానూ (పాపం నుండి, దాని శిక్ష నుండి) తప్పించుకోలేడు. మరి కొందరు (ముస్లింలు) ముస్లిమేతరుల సొమ్మును, వారు అవిశ్వాసులు కదా అన్న సాకుతో దొంగలిస్తారు. ఇది కూడా ఘోర మైన తప్పు. ఏ అవిశ్వాసులయితే

ముస్లింలతో యుద్ధం చేస్తున్నారో, వారు వారి సొమ్ము తీసుకొనుట మాత్రమే యోగ్యమైనది. వేరే ముస్లిమే తరుల కంపనీ (ఫ్యాక్టరీ)ల నుండి లేక ప్రజల నుండి తీసుకోవడం ఎంత మాత్రం యోగ్యంకాదు.

మరి కొన్ని దొంగతనాలు ఇలా కూడా ఉంటాయి: ఇతరులకు తెలియ కుండానే వారి జేబులను ఖాళీ చేయడం. అతిథిగా ఒకరి ఇంటికి వెళ్ళి ఆతిథ్యమిచ్చినవారి ఇల్లు ఖాళీ చేయడం. కొందరు తమ అతిథుల బ్యాగ్ లను, (విలువైన వస్తువుల్ని) దొంగలిస్తారు. కొందరు స్త్రీ, పురుషులు దుకా ణాల్లోకెళ్ళి ఏదో ఒక సామాను తీసుకొని తమ జేబులోనో లేక దుస్తుల్లోనో దాచిపెట్టుకుంటారు. కొందరు తక్కువ ధరగల, చిన్న సామాన్ల దొంగతనాన్ని దొంగతనంగా భావించరు. కాని ప్రవక్త ﷺ ఉపదేశమేమిటో చూడండి:

لَعَنَ اللهُ السَّارِقَ يَسْرِقُ الْبَيْضَةَ فَتُقْطَعُ يَدُهُ وَيَسْرِقُ الْحَبْلَ فَتُقْطَعُ يَدُهُ

"దొంగతన చేసేవాడిని అల్లాహ్ శపించాడు. అతను కోడిగ్రుడ్డును దొంగలిం చినా అతని చేయి నరికివేయబడుతుంది. ఒక తాడు దొంగలించినా అతని చేయి నరికివేయబడుతుంది." (బుఖారి 6783).

ఏదైనా వస్తువు దొంగలించిన వ్యక్తి అల్లాహ్‌తో క్షమాపణ వేడుకోవాలి, మరియు తౌబా చేయాలి. ఆ వస్తువు (ఎవరి నుంచి దొంగలించాడో) అతనికి తిరిగిఇవ్వాలి. గుప్తంగానైనా, లేక నలుగురి ముందైనా, స్వయమైనా లేక ఇతరులతో పంపించి అయినా ఇవ్వాలి. తన శక్తిప్రకారం ప్రయత్నం చేసి నప్పటికీ, దాని హక్కుదారుడు లేదా అతని వారసులైనా కనిపించకుంటే దాన్ని దానం చేసి, పుణ్యం ఆ సొమ్ము హక్కుదారుడికే లభించాలని సంక ల్పించాలి. దుఆ చేయాలి.

# 38. లంచం ఇచ్చు పుచ్చుకొనుట

(అన్యాయంగా ఒకరి) హక్కును తీసుకోవడానికి లేక సత్యాన్ని అసత్యంగా మార్చుడానికి లేక అసత్యం యొక్క పైరవీలు చేయడానికి న్యాయాధిపతులకు, న్యాయవాదు(అడ్వకేట్)లకు లంచం ఇచ్చుట పెద్ద నేరం. ఇది హక్కుగలవానిపై అన్యాయం చేసినట్లు అవుతుంది. తీర్పులో అన్యాయం, అత్యాచారానికి మరియు అల్లకల్లోలానికి దారి తీస్తుంది. అందుకే అల్లాహ్ దీనిని నివారించాడు.

﴿وَلَا تَأْكُلُوا أَمْوَالَكُمْ بَيْنَكُمْ بِالْبَاطِلِ وَتُدْلُوا بِهَا إِلَى الْحُكَّامِ لِتَأْكُلُوا فَرِيقًا مِنْ أَمْوَالِ النَّاسِ بِالْإِثْمِ وَأَنْتُمْ تَعْلَمُونَ﴾ [البقرة:١٨٨]

**﴿మీలో మీరు ఒకరి ఆస్తిని మరొకరు అన్యాయంగా కబళించకండి. బుద్ధి పూర్వకంగా, అక్రమమైనరీతిలో ఇతరుల ఆస్తిలో కొంత భగం కాజేసే అవ కాశం లభిస్తుందేమో అనే దురుద్దేశ్యంతో న్యాయాధికారులకు లంచాలు ఇవ్వకండి﴾**. (బఖర 2: 188).

ప్రవక్త ﷺ ఉపదేశించారని, అబూ హురైర ؓ ఉల్లేఖించారు:

لَعَنَ اللهُ الرَّاشِيَ وَالْمُرْتَشِيَ فِي الْحُكْمِ

"తీర్పు విషయంలో లంచం తీసుకునేవాడు మరియు ఇచ్చేవాడు, ఇద్దరిని అల్లాహ్ శపించాడు". (అహ్మద్: 2/387. సహీహుల్ జామి 5069).

ఒక వేళ తన హక్కు తీసుకునే విషయంలోనో, లేక తనపైన జరిగే అత్యాచారాన్ని రూపుమాపడానికో లంచం తప్ప వేరే దారి లేకుంటే అది ఈ హెచ్చరిక పరిధిలోకి రాదు.

నేటి కాలంలో ముడుపుల రోగం ఎంతగా ప్రబలి పోయిందంటే, కొందరు ఉద్యోగులు, వారు పుచ్చుకునే ముడుపులు వారి జీతాలకంటే

మించి పోతాయి. కొన్ని కంపనీల బడ్జెట్‌లో ఉండే పద్దులలో ఒక పద్దు గుప్తమైన పేరుతో ఉంటుంది. (అది ముడుపులు అని అందరు దాన్ని గమనించలేరు). చాలా వ్యవహారాల, పనుల ఆరంభం, సమాప్తం అది లేనిది జరగదు. దీని వలన పేదవాళ్ళు చాలా నష్టపోతున్నారు. దీని మూలంగానే అనేక సమా జాలు చెడిపోతున్నాయి. యజమానీ నౌకరుల మధ్య కలతలకు కారణం ఇదే అవుతున్నది. ఎవరయితే ముడుపులు చెల్లిస్తారో వారి పనులే సక్రమంగ, తొందరగా జరుగుతాయి. ఎవరయితే చెల్లించరో వారి పనులు సక్రమంగా జరగవు, ఆలస్యం అవుతుంది. ఒకవ్యక్తి లైన్‌లో నిలబడే ఉంటాడు, ఇతని వెనుక వచ్చి, ముడుపులు చెల్లించినవారి పనులు ఇతని కంటే ముందే అయిపోయి ఉంటాయి. ఇంకా (కంపనీ, ఫ్యాక్టరిల) ఓనర్ల వరకు వచ్చే లాభంలో కొంత భాగం లంచం రూపంలో అతని ఏజెంట్, రెప్ర సెంటేటివ్ జేబుల్లోకి వెళ్తుంది. అందు వల్లనూ మరియు ఇతర కారణాల వల్లనూ ఇలాంటి నేరంలో పొత్తు కలిసేవారిని, అల్లాః తన కరుణ నుండి దూరముంచాలని ప్రవక్త ﷺ శపించడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ؓ ఉల్లేఖించిన హదీసులో ప్రవక్త ﷺ ఇలా శపించారుః

لَعْنَةُ الله عَلَى الرَّاشِي وَالْمُرْتَشِي

"లంచం ఇచ్చిపుచ్చుకునే వారిద్దరిపైనా అల్లాహ్ శాపం కలుగుగాకా!". (ఇబ్ను మాజ: 2313. సహీహుల్ జామి 5114).

## 39. పరాయి భూమిని ఆక్రమించుకొనుట

అల్లాహ్ యొక్క భయం లేనప్పుడు మనిషి వద్ద ఉన్న శక్తి సామర్థ్యం, బుద్ధిజ్ఞానాలు స్వయంగా అతని పైనే ఒక విపత్తు, ఆపదగా మారిపోతుం టాయి. అతను వాటిని ఇతరుల సొమ్ము కాజేసుకొనుటకు, ఇతరులపై

ఘౌర్జన్యం, బలత్కారం చేయుటకు ఉపయోగిస్తాడు. వీటిలో ఒకటి ఇతరుల భూమిని అక్రమించుకొనుట కూడా. దీని శిక్ష చాలా కఠినమైనది. ప్రవక్త ﷺ ఇలా హెచ్చరించారని అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ؓ ఉల్లేఖించారు:

مَنْ أَخَذَ مِنْ الْأَرْضِ شَيْئًا بِغَيْرِ حَقِّهِ خُسِفَ بِهِ يَوْمَ الْقِيَامَةِ إِلَى سَبْعِ أَرَضِينَ

“ఎవరయితే ఇతరుల భూమిని అక్రమంగా ఆక్రమించుకుంటాడో, ప్రళయ దినాన అతడిని ఏడు భూముల క్రింద అణగద్రొక్కబడును”. (బుఖారి 2454).

ప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారని యఅలా బిన్ ముర్ర ؓ ఉల్లేఖించారుః

أَيُّمَا رَجُلٍ ظَلَمَ شِبْرًا مِنْ الْأَرْضِ كَلَّفَهُ اللهُ أَنْ يَحْفِرَهُ حَتَّى يَبْلُغَ آخِر سَبْعِ أَرَضِينَ، ثُمَّ يُطَوَّقَهُ يَوْمَ الْقِيَامَةِ حَتَّى يُقْضَى بَيْنَ النَّاسِ

“ఏ వ్యక్తి ఒక జానెడు భూమిని అన్యాయంగా ఆక్రమించుకుంటాడో, అదే చోట మొత్తం ఏడు భూములను క్రింది వరకు త్రవ్వాలని అల్లాహ్ అతనికి శిక్షస్తాడు. మళ్ళీ అల్లాహ్ ప్రజల మధ్య తీర్పు పూర్తి చేసే అంత వరకు ఆ ఏడుభూములు అతని మెడలో బంధనంగా వేయబడుతాయి”. (తబ్రాని ఫిల్ కబీర్: 22/270. సహీహుల్ జామి: 2719.).

తన, మరియు తన పొరుగువాని భూముల మధ్య ఉన్న హద్దులను, గుర్తులను మార్చి, తన భూమిని పెంచుకొనుట కూడా భూమి ఆక్రమణ క్రిందికే వస్తుంది. దాని గురించే ప్రవక్త ﷺ ఇలా చెప్పారు:

لَعَنَ اللهُ مَنْ غَيَّرَ مَنَارَ الْأَرْضِ

“భూమి గుర్తుల్ని మార్చినవానిని అల్లాహ్ శపించుగాకా”. (ముస్లిం 1978)

## 40. సిఫారసు చేసి బహుమానం స్వీకరించుట

ఎవరైనా హోదా, అంతస్తు కలిగి, ప్రజల్లో గొప్ప స్థానం పొంది ఉన్నాడో, ఇవి అతనికి అల్లాహ్ ఇచ్చిన వరాలు. అతను వాటికి బదులుగా అల్లాహ్‌కు కృతజ్ఞత తప్పక తెలుపాలి. అతను వాటిని ముస్లింలకు లాభం చేకూర్చు టకై ఉపయోగించుట కూడా అల్లాహ్‌కు కృతజ్ఞత తెలిపనట్లు అవుతుంది. ఇదే విషయాన్ని ప్రవక్త ﷺ ఇలా చెప్పారు:

مَنْ اسْتَطَاعَ مِنْكُمْ أَنْ يَنْفَعَ أَخَاهُ فَلْيَفْعَلْ

"ఎవరు తన తోటి ముస్లింకు ఏ లాభం చేకూర్చ గలుగుతాడో, అ లాభం అతనికి చేకూర్చాలి". (ముస్లిం 2199).

ఎవరు తనకున్న ఇలాంటి వరాలతో, సంకల్పశుద్ధితో అల్లాహ్ సంతృప్తి కోరుతూ తన ముస్లిం సోదరుల నుండి దౌర్జన్యాన్ని దూరం చేస్తాడో, లేక మరేదైనా లాభం వారికి చేకూర్చుతాడో – అది కూడా ఏలాంటి నిషిద్ధ కార్యానికి పాల్పడకుండా, లేక ఇతరులను వారి హక్కు నుండి తొలగించ కుండా – వారు అల్లాహ్ వద్ద పుణ్యానికి అర్హులవుతారు. ప్రవక్త ﷺ చెప్పారుః

اشْفَعُوا تُؤْجَرُوا

"సిఫారసు చేయండి, పుణ్యాలు సంపాదించండి". (బుఖారి 1432, ముస్లిం 2627).

★ ఇలాంటి సిఫారసులకు బదులుగా ఏమైనా తీసుకోవడం ఎంత మాత్రం యోగ్యం కాదు. దీనికి నిరూపణ అబూ ఉమామ రజియల్లాహు అన్హు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉల్లేఖించిన ఈ హదీసు:

مَنْ شَفَعَ لِأَحَدٍ شَفَاعَةً فَأَهْدَى لَهُ هَدِيَّةً فَقَبِلَهَا فَقَدْ أَتَى بَابًا عَظِيمًا مِنْ الرِّبَا

"ఎవరు ఒకరికి సిఫారసు చేసి, దానిపై అతను ఇచ్చే బహుమానం స్వీక రిస్తే, అతను వడ్డీకి సంబంధించిన భాగాల్లో ఒక పెద్దదానికి గురైనట్లు". (అహ్మద్: 5/261. సహీహుల్ జామి: 6292).

ఒక వ్యక్తికి ఉద్యోగం ఇప్పించడం, లేక ఒక ఆఫీసు నుండి మరో ఆఫీసు కు లేక ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి బదిలీ చేయించడం లేక రోగుల కు చికిత్స వగైరాలు చేయించడానికి కొందరు తమకున్న హోదానూ, ఉన్నత స్థానాన్ని ఉపయోగించి దానికి బదులుగా కొంత డబ్బును ముడుపుగా నిర్ణయించుకుంటారు. (నీవు ఇంత డబ్బిస్తే నీ ఈ పని చేయిస్తాను అని). అబు ఉమామ యొక్క పై హదీసు ఆధారంగా నిశ్చయంగా ఇది నిషిద్ధం అని తెలుస్తుంది. ముందే నిర్ణయించుకోక పోయినాగాని డబ్బు తీసుకోవడం మాత్రం నిషిద్ధం అని కూడా హదీసు ద్వారా తెలుస్తుంది[1]. డబ్బును ఆశిం చక ఇలాంటి పుణ్యకార్యం చేసిన వ్యక్తికి ప్రళయదినాన అల్లాహ్ వద్ద పొందే ప్రతిఫలమే చాలు. ఒక వ్యక్తి హసన్ బిన్ సహల్[2] వద్దకు వచ్చి తన ఓ అవసరంలో ఆయన సిఫారసు కోరాడు. ఆయన అతని పని పూర్తి చేయించిన తరువాత ఆ వ్యక్తి కృతజ్ఞతలు తెలుపబోయాడు. అప్పుడు హసన్ బిన్ సహల్ ఇలా చెప్పారు: "దేనికని నీవు నాకు కృతజ్ఞతలు తెలుపుతున్నావు. ధనవంతుల ధనంలో జకాత్ ఉన్నట్లు మాకు ఉన్న హోదాలో కూడా జకాత్ ఉంది అని మేము భావిస్తాము". (అదాబుష్ షర్ఇయ్య: ఇబ్ను ముఫ్లిహ్ రచన: 2/176).

---

1- ఈ విషయం షేఖ్ అబ్దుల్ అజీజ్ బిన్ బాజ్ తో విన్నాను. (రచయిత).

2- పూర్తి పేరు హసన్ బిన్ సహల్ బిన్ అబ్దుల్లాహ్ సర్ఖసీ, ఆయన తన కాలం లో ప్రసిద్ధి చెందిన లీడర్, దాత, సాహిత్యకారుడు. అబ్బాసియ వంశపరి పాలనలోని మామూన్ రాజు కాలంలో మంత్రిగా ఉన్నారు. రాజు అతడిని చాలా గౌరవించేవాడు. హిజ్రి శకం 166లో జన్మించాడు. హిజ్రి శకం 238లో ఖూరాసాన్‌లో సర్ఖస్ నగరంలో మరణించారు. (అఅ్లాం: ఖైరుద్దీన్ జర్కలీ: 3/192).

ఇక్కడ ఒక విషయం తెలుసుకోవడం మంచిది. అదేమనగా: తన పని చేయించుటకు, తన వ్యవహారాలను చూచుటకు, ఒక వ్యక్తిని కిరాయ పై నియమించుకోవడానికి అభ్యంతరం లేదు. ఇది "ఇజార" (కిరాయకు పని చేయించుకొనుట) పరిధిలోకి వస్తుంది. ధార్మిక షర్తులకు లోబడి ఉంటే యోగ్యమే. కాని తనకున్న హోదా, ఉన్నత స్థనాన్ని ఉపయోగించి చేసి నందుకు బదులు తీసుకోవడం నిషిద్ధం. (ఈ రెండింటిలోని వ్యత్యాసాన్ని గుర్తించడం చాలా అవసరం).

## *41. పనివాళ్ళతో పని తీసుకొని, కూలి ఇవ్వకపోవుట*

పనివాళ్ళకు వారి కూలి వెంటనే ఇవ్వాలని ప్రవక్త చాలా ప్రోత్సహించారు:

أَعْطُوا الْأَجِيرَ أَجْرَهُ قَبْلَ أَنْ يَجِفَّ عَرَقُهُ

"పనివాళ్లకు వారి చెమట ఆరక ముందే వారి కూలి ఇచ్చేయండి". (ఇబ్నుమాజ 2443. సహీహుల్ జామి: 1055).

కొన్ని ముస్లిం సమాజాల్లో ఉన్న చాలారకాల అన్యాయం, దౌర్జన్యాలలో తమ పనివాళ్ళకు, కూలివాళ్ళకు వారి హక్కు ఇవ్వక పోవుట కూడా ఒకటి. దాని వివిధ రకాలు ఇలా ఉన్నాయి.

- పనివాడి పూర్తి హక్కును తిరస్కరించడం. అప్పుడు కూలివాని వద్ద ఏ సాక్ష్యం, ప్రమాణం లేకపోవడం. అలాంటప్పుడు ఒక వేళ అతను తన హక్కును ఈ లోకంలో కోల్పోయినా ప్రళయదినాన అల్లాహ్ వద్ద ఏ మాత్రం కోల్పోడు. బాధితుని సొమ్ము తిన్న దౌర్జన్యుడు ప్రళయదినాన అల్లాహ్ వద్దకు వచ్చినప్పుడు అతని పుణ్యాలు బాధితునికి ఇవ్వబడుతాయి. ఒకవేళ అతని వద్ద పుణ్యాలు లేనిచో, బాధితుని పాపాలు అతనిపై మోప బడుతాయి. తరువాత అతన్ని నరకంలోనికి పంపించడం జరుగుతుంది.

– పనివాడికి అతని పూర్తి హక్కు ఇవ్వకుండా అన్యాయంగా అతని హక్కు లో కొరత చేసేవారి గురించి సూర ముతఫ్ఫిఫీన్ (83:1)లో అల్లాహ్ ఇలా తెలి పాడు: ﴾తూనికలలో, కొలతలలో తగ్గించి ఇచ్చేవారికి వినాశం ఉన్నది﴿.

దీనికి ఉదాహరణ: కొందరు యజమానులు పనివాళ్ళను వారి దేశం నుండి తీసుకొని వచ్చేటప్పుడు అక్కడ వారితో జీతం నిర్ణయించుకొని, ఒప్పందం (అగ్రిమెంట్) వ్రాయించుకుంటారు. ఇక్కడికొచ్చి పని ప్రారంభిం చిన తరువాత ఆ అగ్రిమెంట్ ను మార్చి, అందులో ఉన్న దానికంటే తక్కువ జీతం నిర్ణయిస్తారు. పనివాళ్ళు అయిష్టంగానే దాన్ని సహిస్తారు. వారి వద్ద తమ హక్కును రుజువుపరచడానికి తగిన శక్తి ఉండదు. అలాంటప్పుడు వారు అల్లాహ్ తోనే మొరపెట్టుకుంటారు. ఒకవేళ ధౌర్జన్యం చేసే యజమాని ముస్లిం అయి, పనివాడు అవిశ్వాసుడయితే, అతని యజమాని దుర్వ్య వహారం అతన్ని (పనివాని) ఇస్లాం నుండి దూరం చేస్తుంది. ఈ పాపం యజమాని పై పడుతుంది.

– అతనితో ఓవర్ టైం డ్యూటి తీసుకొని, లేక అతని డ్యూటి సమయం పెంచి. దానిపై కేవలం బేసిక్ (మూల) జీతం ఇస్తాడు. ఓవర్ టైం యొక్క కూలి ఇవ్వడు.

– కొందరు యజమానులు జీతం ఇవ్వడంలో ఆలస్యం చేస్తారు. ఒక వేళ ఇచ్చినా ఎన్నో ఇబ్బందుల, ఆటంకాల, పిటీషన్ల, కోర్టుల చుట్టూ తిరిగి చెప్పులు అరిగిన తరువాత. ఆలస్యం చేసే ఉద్దేశం ఏమనగా, పనివాడు అలసిపోయి, నిరాశ నిస్పృహలకు గురి అయి, స్వతహాగా తన హక్కునే వదులుకోవాలని, లేదా అడగటమే మానుకోవాలని, లేక పనివాని సొమ్ముతో తన వ్యాపారం మరింత అభివృద్ధి చేసుకోవాలని. ఇంకొందరు తన పనిమనిషికి జీతాలు ఇవ్వక వాటితో వడ్డీ వ్యాపారాలు చేస్తారు. ఆ

దిక్కుమాలిన పనివాని వద్ద ఒకరోజు ఖర్చు ఉండదు. ఏ ఖర్చుల కొరకు తన భార్యాపిల్లల్ని వదలి వచ్చాడో వారికి అది కూడా పంపలేక పోతాడు. ప్రళయదినాన కఠినశిక్షకు గురి అయ్యే ఇలాంటి ఘోర్జన్యపరులకు వినాశమే కలుగుగాక!. ప్రవక్త ﷺ సెలవిచ్చారని, అబూ హురైరా ؓ ఉల్లేఖించారు:

قَالَ اللهُ ثَلَاثَةٌ أَنَا خَصْمُهُمْ يَوْمَ الْقِيَامَةِ رَجُلٌ أَعْطَى بِي ثُمَّ غَدَرَ وَرَجُلٌ بَاعَ حُرًّا فَأَكَلَ ثَمَنَهُ وَرَجُلٌ اسْتَأْجَرَ أَجِيرًا فَاسْتَوْفَى مِنْهُ وَلَمْ يُعْطِ أَجْرَهُ

"అల్లాహ్ ఇలా తెలిపాడు: ప్రళయదినాన నేను ముగ్గురికి [(ఇబ్ను మాజ: 2442)లో ఈ పదాలు ఉన్నాయి. "నేను ఎవరికి ప్రత్యర్థునిగా నిలబడ్డానో, అతను గెలవలేడు"] ప్రత్యర్థిగా నిలబడతాను. ①నా పేరు మీద ఒకరికి శరణు ఇచ్చి, భంగపరిచేవాడు. ②స్వతంత్రముగా ఉన్న వ్యక్తిని బంధించి (బానిసగా) అమ్మి, దాని వెల తినేవాడు. ③ఒక పని మనిషిని పెట్టుకొని, అతనితో పూర్తి పని తీసుకొని, అతనికి కూలి ఇవ్వనివాడు".(బుఖారి 2227).

## 42. సంతానానికి కానుక ఇవ్వటంలో అన్యాయం

కొందరు తమ సంతానంలో కొందరికి కానుక, బహుమానం ఇచ్చి మరి కొందరికి ఇవ్వరు. ఇలాంటి వ్యత్యాసం నిషిద్ధం. ఒకవేళ ఏదైనా ధార్మిక కారణం ఉంటే అలా ఇవ్వచ్చును. ఉదా[1].: ఒకరికి ఉన్న అవసరం మరొకరికి ఉండకపోవచ్చు. వారిలో ఒక్కడు అవస్థతకు గురి అయి, లేదా అప్పులో చిక్కుకుపోయి, లేదా ఖుర్ ఆన్ కంఠస్తం చేస్తూ, లేదా

1- ఇలాంటి మరే అవసరం అయినా ఉండి సంతానంలో ఏ ఒక్కడు సంపాదించే శక్తి లేనివాడై, తండ్రి ధనశక్తిగలవాడైతే తండ్రి అలాంటి సంతానం పై ప్రత్యేకంగా ఖర్చు చేయవచ్చును. (ఇబ్ను బాజ్).

నిరుద్యోగుడై, లేదా అధిక సంతానం గలవాడై, లేదా విద్యభ్యాసం కొరకు పని వదిలి ఉండవచ్చు అలాంటి కుమారునికి అందరికన్న ఎక్కువ ఇచ్చినప్పుడు, ఇతర కుమారునికి కూడా అలాంటి అవసరం పడితే అలాగే ఇస్తాననే ఉద్దేశ్యం తండ్రిది ఉండాలి. దీనికి సర్వసాధారణమైన నిదర్శన అల్లాహ్ యొక్క ఈ ఆదేశం:

﴿ اعْدِلُوا هُوَ أَقْرَبُ لِلتَّقْوَى وَاتَّقُوا اللَّهَ ﴾ [المائدة:٨]

**﴿న్యాయం చెయ్యండి. ఇది దైవభక్తికి సరిసమానమైనది. అల్లాహ్‌కు భయ పడుతూ వ్యవహరించండి﴾**. (మాఇద 5: 8).

దీనికి సంబంధించిన ప్రత్యేక నిదర్శన ఇదిః

عَنْ النُّعْمَانِ بْنِ بَشِيرٍ أَنَّ أَبَاهُ أَتَى بِهِ إِلَى رَسُولِ الله ﷺ فَقَالَ إِنِّي نَحَلْتُ ابْنِي هَذَا غُلَامًا فَقَالَ أَكُلَّ وَلَدِكَ نَحَلْتَ مِثْلَهُ قَالَ لَا قَالَ فَارْجِعْهُ

నౌమాన్ బిన్ బషీర్ ﷺ ఉల్లేఖించారు: అతని తండ్రి అతడ్ని ప్రవక్త ﷺ వద్దకు తీసుకొచ్చి ప్రవక్తా "నేను నా ఈ కుమారునికి ఒక బానిసను కానుకగా ఇచ్చాను అని అన్నాడు. ప్రవక్త ﷺ అది విని "మరి నీవు నీ కుమారులందరికీ ఇలాగే కానుక ఇచ్చావా?" అని అడిగారు, దానికి అతను లేదన్నాడు. "అయితే అతని నుండి కూడా వాపసు తీసుకో" అన్నారు ప్రవక్త ﷺ. (బుఖారి 2586, ముస్లిం 1623). మరో ఉల్లేఖనంలో ఉందిః "అల్లా:కు భయపడండి, మీ కుమారుల మధ్య న్యాయాన్ని పాటించండి". దాంతో బషీర్ ﷺ ఇంటికి తిరిగొచ్చి, కానుకను తనకొడుకు నుండి వాపసు తీసుకున్నారు. (బుఖారి 2587). మరో ఉల్లేఖనంలో ఉందిః బషీర్ తన కుమారునికి కానుక ఇచ్చి, ప్రవక్త వద్దకు వచ్చి దానికి ఆయన ﷺ సాక్షిగా ఉండాలని కోరారు. అప్పుడు ప్రవక్త ﷺ అన్నారుః "అలాంట

ప్పుడు నన్ను సాక్షిగా నిలబెట్టకు. అన్యాయ సంబంధమైన వాటిపై నేను సాక్షిగా ఉండను". (ముస్లిం 1623, బుఖారి 2650).

కొన్ని కుటుంబాల్లో అల్లాహ్‌తో భయపడని తండ్రులు, తమ సంతానానికి కానుకలు ఇవ్వడంలో వ్యత్యాసం పాటిస్తారు. ఈ విధంగా వారి మధ్య పరస్పర విరోధవిద్వేషాలను సృష్టిస్తారు. ఒకడు తన పినతండ్రి లాగే ఉన్నాడని అతనికిచ్చి, మరొకడు తన మేనమామల రూపంలో ఉన్నా డన్న సాకుతో దూరము చేస్తాడు. లేక ఒక భార్య సంతానానకి ఇస్తే మరో భార్య సంతానానికివ్వడు. ఒక భార్య పిల్లల్ని చక్కని ప్రైవేట్ ఫాఠశాలల్లో చేర్పిస్తే మరో భార్య పిల్లల్ని అందులో చేర్పించడు.

సంతానంలో ఇలాంటి అన్యాయాల ప్రతిఫలం తండ్రి తన కళ్లారా చూసే సమయం ఒకప్పుడు వస్తుంది. తన పితృప్రేమను నోచుకోని సంతానం రేపటి రోజు తమ తండ్రి సేవలో కూడా పాలుపంచుకోరు. తన సంతానంలో వ్యత్యాసం పాటించిన వ్యక్తికి ప్రవక్త ﷺ ఇలా హెచ్చరించారు:

أَلَيْسَ يَسُرُّكَ أَنْ يَكُونُوا إِلَيْكَ فِي الْبِرِّ سَوَاءً

"నీకు సేవ చేయడంలో నీ పిల్లలందరూ సమానంగా ఉండాలని నీకు ఇష్టం లేదా?". (అహ్మద్:2/281, ముస్లిం:1623).

## 43. అనవసరంగా భిక్షాటన

సహల్ బిన్ హన్ జలియ్యి رضي الله عنه కథనం: ప్రవక్త ﷺ ఉపదేశించారు:

مَنْ سَأَلَ وَعِنْدَهُ مَا يُغْنِيهِ فَإِنَّمَا يَسْتَكْثِرُ مِنْ جَمْرِ جَهَنَّمَ فَقَالُوا يَا رَسُولَ اللهِ وَمَا الْغِنَى الَّذِي لَا تَنْبَغِي مَعَهُ الْمَسْأَلَةُ قَالَ قَدْرُ مَا يُغَدِّيهِ وَيُعَشِّيهِ

"తనకు సరిపడునంత ఉన్నవాడు భిక్షాటన చేస్తే వాస్తవానికి అతను నరక నిప్పులను కూడబెడుతున్నాడన్న మాట". భిక్షాటన చేయకుండా ఉండుటకు సరిపడునది అంటే ఏమిటి? అని సహచరులు అడిగారు. దానికి ప్రవక్త ﷺ చెప్పారుః "పగలు, సాయంత్రం రెండు పూటల తిండికి సరిపడునది". (అబూ దావూద్ 1629. సహీహుల్ జామి: 6280).

అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ ﵁ ఉల్లేఖనం ప్రకారం: ప్రవక్త ﷺ ఉపదేశించారు:

مَنْ سَأَلَ وَلَهُ مَا يُغْنِيهِ جَاءَتْ يَوْمَ الْقِيَامَةِ خُدُوشًا أَوْ كُدُوشًا فِي وَجْهِهِ

"తన వద్ద సరిపడునది ఉండి కూడా యాచించువాడు ప్రళయదినాన వచ్చినప్పుడు అతని ముఖం మీద భిక్షంగుర్తులు గాయాల వలే స్పష్టంగా ఉంటాయి". (అహ్మద్: 1/388. సహీహుల్ జామి: 6255).

సహీ ముస్లింలో అబూ హురైరా ﵁ ప్రవక్తతో ఉల్లేఖించారు:

مَنْ سَأَلَ النَّاسَ أَمْوَالَـهُمْ تَكَثُّرًا فَإِنَّمَا يَسْأَلُ جَمْرًا فَلْيَسْتَقِلَّ أَوْ لِيَسْتَكْثِرْ

"ధనాన్ని కూడబెట్టే ఉద్దేశ్యంతో అడుక్కునేవాడు వాస్తవానికి అగ్నిజ్వాలల్ని కోరుకుంటున్నాడు. కనుక అతను ఎక్కువ అడుక్కోవచ్చు లేదా తక్కువ అడుక్కోవచ్చు. (అది అతని ఇష్టం). ". (ముస్లిం 1041).

కొందరు భిక్షకులు ప్రజల ముందు మస్జిద్‌లో నిలబడి తమ అర్థింపులతో నమాజీలకు ఇబ్బంది కలుగ జేస్తారు. కొందరు అబద్ధం చెబుతారు. భూటకపు పేపర్లు, వాటిలో కొన్ని అసత్యపు సంఘటనలను వ్రాయించుకొని వస్తారు. కొందరు తమ కుటుంబంలోని కొందరిని ఇతర మస్జిద్ లలోకి పంపుతారు. అక్కడి నుండి తిరిగొచ్చి మళ్ళీ వేరే మస్జిద్ లలోకి వెళ్తారు. వారు ఎంత ధనికులో అల్లాహ్ తప్ప ఎవరికీ తెలియరాదు. వారు చనిపోయిన తరువాత వారి ఆస్తి ఎంత అనేది తెలుస్తుంది. సమాజంలో

ఒక రకం ఇలాంటివారిదైతే, మరో వైపు వాస్తవిక బీదవాళ్ళుంటారు. వారు అవసరంగలవారు అని ఎరుగని మనిషి వారి ఆత్మాభిమానాన్ని చూసి వారు భాగ్యవంతులని భావిస్తాడు. వారు లోకుల వెంటపడి సహాయం చెయ్యండి అని బ్రతిమాలే మనుషులు కారు. వారు గుర్తింపబడరు గనుక వారికి ఏలాంటి దానమూ దొరకదు.

## 44. తిరిగి ఇవ్వలేని ఉద్దేశ్యంతో అప్పు తీసుకొనుట

అల్లాహ్ వద్ద అల్లాహ్ దాసుల హక్కు చాలా గొప్పది. అల్లాహ్ హక్కులో లోపం జరిగితే అల్లాహ్‌తో క్షమాపణ వేడుకొని ఆ పాపం నుండి రక్షణ పొందవచ్చు కాని మానవ హక్కులు చెల్లించడం తప్ప వేరే మార్గం లేదు. అది కూడా దిర్హం, దినార్ లతో గాక పాపపుణ్యాలతో తీర్పు చేయబడే దినం రాకముందే చెల్లించాలి. అల్లాహ్ ఇలా ఆదేశించాడు:

﴿إِنَّ اللَّهَ يَأْمُرُكُمْ أَنْ تُؤَدُّوا الْأَمَانَاتِ إِلَى أَهْلِهَا﴾ [النساء:٥٨]

﴾**"అమానతులను (అప్పగింతలు) యోగ్యులైన వారికి అప్పగించండి" అని అల్లాహ్ మిమ్మల్ని ఆజ్ఞాపిస్తున్నాడు**﴿. (నిసా 4: 58).

అప్పు తిరిగిచ్చే విషయంలో అలక్ష్యం మన సమాజంలో సర్వసామాన్యమైపోయింది. కొందరు తమకు చాలా అవసరం ఉన్నందుకు కాదు, తమ జీవితం భోగభాగ్యాల్లో గడవడానికి మరియు ఇతరుల గుడ్డి అనుకరణలో పడి కొత్త బండ్లు, హౌస్ ఫర్నీచర్ లాంటి నశించిపోయేవాటిని కొనేందుకు అప్పు తీసుకుంటారు. అందుకని ఎక్కువ ఇన్స్టాల్ మెంట్స్ పై విక్రయించే దుకాణాల్లోకి వెళ్తారు. అయితే అనేక ఇన్స్టాల్ మెంట్స్ వ్యాపారాల్లో అనుమానం, నిషిద్ధం ఉంటుందన్న విషయాన్ని కూడా గ్రహించరు.

అత్యవసరమైన అక్కర లేకున్నా అప్పు తీసుకోవటం వలన, చెల్లించవలసినప్పుడు 'రేపుమాపు' అని జాప్యం జరుగుతుంది. లేదా ఇచ్చిన వాడు

నష్టపోవలసి వస్తుంది. దీని దుష్ఫలితం నుండి హెచ్చరిస్తూ ప్రవక్త ﷺ ఇలా తెలిపారు:

مَنْ أَخَذَ أَمْوَالَ النَّاسِ يُرِيدُ أَدَاءَهَا أَدَّى اللهُ عَنْهُ وَمَنْ أَخَذَ يُرِيدُ إِتْلَافَهَا أَتْلَفَهُ اللهُ

"ఎవరయితే తిరిగి ఇచ్చే ఉద్దేశ్యంతో ఇతరుల నుండి (అప్పుగా) సొమ్ము తీసుకుంటాడో, అల్లాహ్ అతని తరఫున చెల్లిస్తాడు. (అంటే అల్లాహ్ సహాయం చేస్తాడు). ఎవరయితే ఇతరులను నష్టపరచాలన్న ఉద్దేశ్యంతో తీసుకుంటాడో, అల్లాహ్ అతన్నే నష్టపరుస్తాడు". (బుఖారి 2387).

ప్రజలు అప్పు విషయంలో చాలా అశ్రద్ధ వహిస్తున్నారు. దానిని తక్కువ విలువగలదని భావిస్తున్నారు. కాని అల్లాహ్ వద్ద అది చాలా పెద్ద విష యం. అంతేకాదు; షహీద్ (అల్లాహ్ మార్గంలో తన ప్రణాన్ని కోల్పోయిన వారి)కి చాలా ఘనత, లెక్కలేనన్ని పుణ్యాలు మరియు ఉన్నతస్థానం ఉన్నప్పటికీ అతను కూడా అప్పు చెల్లించని బాధ్యత నుండి తప్పించుకోలేడు. దీనికో నిదర్శనగా ప్రవక్త ﷺ ఈ ప్రవచనం చదవండిః

سُبْحَانَ اللهِ مَاذَا أُنزِلَ مِنَ التَّشدِيدِ فِي الدَّينِ وَ الَّذِي نَفسِي بِيَدِهِ لَو أَنَّ رَجُلًا قُتِلَ فِي سَبِيلِ اللهِ ثُمَّ أُحْيِيَ ثُمَّ قُتِلَ ثُمَّ أُحْيِيَ ثُمَّ قُتِلَ وَ عَلَيهِ دَينٌ مَا دَخَلَ الجَنَّةَ حَتَّى يُقْضَى عَنْهُ دَينُه

"సుబ్ హానల్లాహ్! అప్పు గురించి ఎంత కఠినమైన విషయం అవతరించింది?! నా ప్రాణం ఎవరి చేతిలో ఉందో అతని సాక్షి! ఒక వ్యక్తి అల్లాహ్ మార్గంలో షహీద్ అయి, మళ్ళీ లేపబడి మళ్ళీ షహీద్ అయి, మళ్ళీ లేపబడి, మళ్ళీ షహీద్ అయినప్పటికీ ఒకవేళ అతనిపై ఏదైనా అప్పు ఉంటే, అది అతని వైపు నుండి చెల్లింపబడనంత వరకు అతను స్వర్గంలో ప్రవేశించలేడు". (నసాయి ముజ్తబా 7/314. సహీహుల్ జామి: 3594).

అశ్రద్ధ వహించేవాళ్ళు ఇకనైనా దారికి రావాలి!!!

## 45. అక్రమ సంపాదన

అల్లాహ్ యొక్క భయం లేనివాడు ఎలా సంపాదించాలి, ఎందులో ఖర్చు చేయాలి అన్న విషయాన్ని గ్రహించడు. ఎలాగైనా తన బ్యాంక్ బ్యాలెన్స్ పెరగాలి. అది దొంగతనం, లంచం, అక్రమం, అపహరణ, అబద్ధం, నిషిద్ధ వ్యాపారం, వడ్డీ, అనాథల సొమ్ము తిని అయినా, లేదా జ్యోతిష్యం, వ్యభిచారం లాంటి నిషిద్ధ పనులు చేసి వాటి బత్తెం తీసుకొని, లేదా బైతుల్ మాల్, పబ్లిక్ ప్రాపర్టీల నుండి అపహరణ చేసి, ఇతరులను ఇబ్బందికి గురి చేసి వారి సొమ్ముతిని, లేదా అనవసరంగా బిక్షమడిగి ఎలాగైనా డబ్బు కావాలన్న ఆశ. ఈ డబ్బుతో అతను తింటాడు, దుస్తులు ధరిస్తాడు, వాహనాల్లో పయనిస్తాడు, ఇల్లు నిర్మిస్తాడు, లేదా కిరాయికి తీసుకుంటాడు మరియు అందులో అన్ని రకాల భోగభాగ్యాలను సమకూర్చుకుంటాడు. ఇలా నిషిద్ధమైన వాటిని తన కడుపులోకి పోనిస్తాడు. ప్రవక్త ﷺ చెప్పారు:

كُلُّ لَحْمٍ نَبَتَ مِنْ سُحْتٍ فَالنَّارُ أَوْلَى بِهِ

"నిషిద్ధమైన వాటితో పెరిగిన ప్రతి శరీరం నరకంలో చేరడమే మేలు". (తబ్రాని కబీర్: 19/136. సహీహుల్ జామి: 4495).

అంతే కాదు, ప్రతి మనిషి, నీవు ఎలా సంపాదించావు? ఎందులో ఖర్చు చేశావు? అని ప్రళయదినాన ప్రశ్నించబడతాడు. అక్కడ వినాశమే వినాశం. కనుక ఎవరి వద్ద అక్రమ సంపద ఉందో, అతి తొందరగా దాని నుండి తన ప్రాణాన్ని విడిపించుకోవాలి. అది ఎవరిదైనా హక్కు ఉంటే తొందరగా అతనికి అప్పగించి, అతనితో క్షమాపణ కోరాలి. ఈ పని ప్రళయం రాక ముందే చేసుకోవాలి. ఎందుకనగ అక్కడ దిర్హం, దీనార్లు చెల్లవు. కేవలం పుణ్యాలు, లేక పాపాల చెల్లింపులుంటాయి.

## 46. మత్తుపానీయాలు సేవించుట (ఒక గుటకైనా)

﴿يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِنَّمَا الخَمْرُ وَالمَيْسِرُ وَالأَنْصَابُ وَالأَزْلَامُ رِجْسٌ مِنْ عَمَلِ الشَّيْطَانِ فَاجْتَنِبُوهُ لَعَلَّكُمْ تُفْلِحُونَ﴾ [المائدة:٩٠]

**﴿విశ్వాసులారా! సారాయి, జూదం, విగ్రహాలు, పాచికల ద్వారా జోస్యం ఇవన్నీ అహస్యకరమైన షైతాను పనులు. వాటిని విసర్జించండి. మీకు సాఫల్య భాగ్యం కలిగే అవగాశం ఉంది﴾**. (మాఇద 5: 90).

సారాయి, మత్తు నిషిద్ధమనడానికి "విసర్జించండి" అన్న ఆదేశం మరియు మత్తుపానీయాలను విగ్రహాలతో కలిపి చెప్పడం ఒక గట్టి నిదర్శనం. ఇక తరువాత ఈ ఆయతులో 'విసర్జించండి' అని వచ్చింది 'నిషిద్ధం' అని రాలేదు' అని సాకులు చెప్పి (దాన్ని ఉపయోగించేవారి వద్ద) ఏ నిదర్శనమూ ఉండదు.

మత్తు సేవించేవారిని హెచ్చరిస్తూ వచ్చిన ప్రవక్త ﷺ సూక్తులు ఈ క్రింది విదంగా ఉన్నాయి. జాబిర్ ؓ, ప్రవక్త ﷺ నుండి ఉల్లేఖించారు:

إِنَّ عَلَى اللهِ عَزَّ وَجَلَّ عَهْدًا لِمَنْ يَشْرَبُ المُسْكِرَ أَنْ يَسْقِيَهُ مِنْ طِينَةِ الخَبَالِ قَالُوا يَا رَسُولَ اللهِ وَمَا طِينَةُ الخَبَالِ قَالَ عَرَقُ أَهْلِ النَّارِ أَوْ عُصَارَةُ أَهْلِ النَّارِ

"మత్తు సేవించినవానికి "తీనతుల్ ఖబాల్" త్రాగిస్తానని అల్లాహ్ నిశ్చయించాడు". "తీనతుల్ ఖబాల్" అంటేమిటి? ప్రవక్తా అని అక్కడున్నవారు అడిగారు. "నరకవాసుల చెమట మరియు చీము" అని జవాబిచ్చారు ప్రవక్త ﷺ. (ముస్లిం2002). ఇబ్ను అబ్బాస్ ؓ ప్రవక్తతో ఉల్లేఖించారు:

مَنْ مَاتَ وَ هُوَ مُدْمِنُ خَمْرٍ لَقِيَ اللهَ وَ هُوَ كَعَابِدِ وَثَنٍ

"మత్తు సేవించుటకు అలవాటుపడినవాడు అదే స్థితిలో చనిపోతే,

అల్లాహ్ తో కలసినప్పుడు విగ్రహాల పుజారిగా కలుస్తాడు". (తబ్రానీ 12/45. సహీహుల్ జామి: 6525).

వివిధ పేర్లతో, అనేక రకాల మత్తుపానీయాలు ఈ రోజుల్లో ఉన్నాయి. ఉదా: భీర్ (Bear), హీర్ (Hear), బార్బికాన్ (Barbican), బ్యాగ్ పైపర్ (Bagpiper), అల్ కోహల్ (Alcohol), అరక్ (Arack), వద్ కా (vodka), షాంపేన్ (champagne), విస్కీ, బ్రాండి మరియు రమ్ లాంటివి ఇంకా అనేక పేర్లతో మర్కెట్ లో ఉన్నాయి. ప్రవక్త తమ భవిష్యసూచనలో ఎవరి గురించి తెలిపారో వారు కూడా ఈరోజుల్లో ఉన్నారు.

لَيَشْرَبَنَّ نَاسٌ مِنْ أُمَّتِي الْخَمْرَ يُسَمُّونَهَا بِغَيْرِ اسْمِهَا

"నా అనుచర సంఘంలోని కొందరు తప్పక మత్తుపానియాలు సేవిస్తారు. వాటి పేరు మార్చుకుంటారు". (అహ్మద్ 5/342. సహీహుల్ జామి 5453).

వాస్తవాలపై ముసుగు వేసి దాన్ని ఆత్మశాంతినిచ్చు 'టానిక్' అని కొందరు భ్రమింపజేస్తుంటారు. ﴾అల్లాహ్‌నూ, విశ్వాసులనూ వారు మోసం చేస్తున్నారు. కాని యథార్ధంగా వారు తమను తాము తప్ప మరెవ్వరినీ మోసం చెయ్యటం లేదు﴿. (బఖర 2: 9).

ఇస్లాం ధర్మం ఒక నిష్కర్షమైన గొప్ప నియమాన్ని చూపింది. అందు వలన ధర్మంతో పరిహాసమాడేవారి పరిహాసం మట్టిలో కలసిపోతుంది. ముస్లిం గ్రంథం (2003)లో ప్రవక్త ﷺ ఆదేశం ఇలా ఉంది:

كُلُّ مُسْكِرٍ خَمْرٌ وَكُلُّ مُسْكِرٍ حَرَامٌ

"మైకానికి గురి చేసే ప్రతిదీ మత్తుపదార్థం. ప్రతి మత్తుపదార్థం నిషిద్ధం".

మత్తులో పడవేసే మరియు బుద్ధిని మాంద్యంచేసే ప్రతిదీ నిషిద్ధం. అది కొంచెమైనా, ఎక్కువైనా. "ఏది ఎక్కువ ఉపయోగిస్తే నిషా (మైకం) వస్తుందో అది కొంచం ఉపయోగించుట కూడా నిషిద్ధం". (అబూ దావూద్ 3681).

పేర్లు ఎన్ని మారినా, మూలవస్తువు ఒక్కటే. అదే మత్తుపానీయం. అది నిషిద్ధం.

చివరిలో మత్తు సేవించేవారికి ప్రవక్త హెచ్చరికను తెలుపుతున్నాము: (శ్రద్ధగా చదివి, అల్లాహ్ శిక్ష నుండి భయపడండి).

مَنْ شَرِبَ الْخَمْرَ وَسَكِرَ لَمْ تُقْبَلْ لَهُ صَلاَةٌ أَرْبَعِينَ صَبَاحًا وَإِنْ مَاتَ دَخَلَ النَّارَ فَإِنْ تَابَ تَابَ اللهُ عَلَيْهِ وَإِنْ عَادَ فَشَرِبَ فَسَكِرَ لَمْ تُقْبَلْ لَهُ صَلاَةٌ أَرْبَعِينَ صَبَاحًا فَإِنْ مَاتَ دَخَلَ النَّارَ فَإِنْ تَابَ تَابَ اللهُ عَلَيْهِ وَإِنْ عَادَ فَشَرِبَ فَسَكِرَ لَمْ تُقْبَلْ لَهُ صَلاَةٌ أَرْبَعِينَ صَبَاحًا فَإِنْ مَاتَ دَخَلَ النَّارَ فَإِنْ تَابَ تَابَ اللهُ عَلَيْهِ وَإِنْ عَادَ كَانَ حَقًّا عَلَى اللهِ أَنْ يَسْقِيَهُ مِنْ رَدَغَةِ الْخَبَالِ يَوْمَ الْقِيَامَةِ قَالُوا يَا رَسُولَ اللهِ وَمَا رَدَغَةُ الْخَبَالِ قَالَ عُصَارَةُ أَهْلِ النَّارِ

"మధ్యపానం, మత్తులో పడవేసే వాటిని ఉపయోగించేవాని 40 రోజుల నమాజు స్వీకరించబడదు. అతను అదే స్థితిలో చనిపోతే నరకం పాలవుతాడు. ఒక వేళ తౌబ చేస్తే అల్లా: తౌబను అంగీకరస్తాడు. అతను మళ్ళి దాన్ని ఉపయోగిస్తే, మళ్ళి 40 రోజుల నమాజు స్వీకరించబడదు. అదే స్థితిలో చనిపోతే నరకంలోకి చేరుకుంటాడు. ఒక వేళ క్షమాపణ వేడుకుంటే, అల్లాహ్ క్షమిస్తాడు. ఒక వేళ అతను మళ్ళి దాన్ని ఉపయోగిస్తే, మళ్ళి 40 రోజుల నమాజు స్వీకరించబడదు. అదే స్థితిలో చనిపోతే నరకంలోకి ప్రవేశిస్తాడు. ఒక వేళ తౌబ చేస్తే అల్లా: తౌబను

అంగీకరస్తాడు. ఒక వేళ అతను మళ్ళీ అదే అలవాటుకు గురి అయ్యాడంటే, ప్రళయదినాన తప్పక అల్లాహ్ అతనికి "రద్‌గతుల్ ఖబాల్" త్రాగిస్తాడు. "రద్‌గతుల్ ఖబాల్" అంటేమిటి ప్రవక్తా? అని అడిగారు అనుచరులు. "అది నరకవాసుల చెమట, చీము, రక్తం" అని జవాబిచ్చారు ప్రవక్త ﷺ. (ఇబ్ను మాజ 3377. సహీహుల్ జామి 6313).

ప్రియ సోదరులారా! ఇప్పటి వరకు ఎన్ని సార్లు దాన్ని విడనాడి, తిరిగి మళ్ళీ దానికి బానిసయ్యారు. ఇప్పుడు ఈ భయంకరమైన శిక్షలు విన్న తరువాతైనా సంపూర్ణంగా విడనాడండి. అల్లాహ్ ఈ సద్భాగ్యం అందరికీ ప్రాసాదించుగాకా!.

మత్తు, మధ్యం సేవించేవారికి ఇంతటి శిక్ష ఉన్నప్పుడు ఇంతకంటే ఘోరమైన మాదకద్రవ్యాలు (చర్స్, ఓపియం, గాంజా లాంటివి) సేవించే వారి, దానికి అలవాటు పడువారి గతి ఏమవుతుందో విజ్ఞులు గ్రహించాలి.

## 47. వెండి, బంగారం పాత్రలు ఉపయోగించుట

ఈ రోజుల్లో గృహసామాగ్రి విక్రయించే దుకాణాల్లో వెండి, బంగారపు గృహసామాగ్రి లేక వెండి బంగారు వన్నె ఎక్కించిన సామాగ్రి లేని దుకాణమే లేకపోవచ్చు. అదే విధంగా ధనికుల గృహాలు, పెద్ద హోటళ్ళు. ఉత్సవాల్లో ఇలాంటి వస్తువులు పరస్పరం ఇచ్చుకొనుట విలువగల బహుమానంగా పేర్కొనబడుతుంది. కొందరు తమ ఇండ్లల్లో పెట్టుకోరు. కాని ఇతర ఇండ్లల్లో, ఆమంత్రణ, విందులో ఉవయోగిస్తారు. ఇవన్నియూ ఇస్లామీయ ధర్మంలో నిషిద్ధం. వీటిని ఉపయోగించువారికి ప్రవక్త ﷺ హెచ్చరిక చాలా కఠినంగా ఉంది. ఉమ్మె సల్మా రజియల్లాహు అన్హా ఇలా ఉల్లేఖించారు:

الَّذِي يَشْرَبُ فِي إِنَاءِ الْفِضَّةِ إِنَّمَا يُجَرْجِرُ فِي بَطْنِهِ نَارَ جَهَنَّمَ

"వెండి, బంగార పాత్రల్లో తినుత్రాగువాడు తన కడుపులో నరకాగ్ని నింపుతున్నాడు". (బుఖారి 5634, ముస్లిం 2065).

ఈ ఆదేశం ప్లేట్లు, గరిటెలు, ముళ్ళ గరిటెలు, కత్తులు మరియు అతిథుల ముందు పెట్టే ప్రత్యేక పాత్రలు, వివాహోల్లో బహుమానంగా ఇచ్చే స్వీట్ ప్యాకెట్లు ఇలాంటి అన్ని పాత్రల ప్రస్తావన ఇందులో ఉంది. అవన్నియు వెండి బంగారపు పాత్రలైతే నిషధ్ధమే.

మేము ఉపయోగించడం లేదు. అల్మారీల్లో, షోకేసుల్లో పెడుతాము అని కొందరు అంటారు. కాని ఇది కూడా ఒక రకమైన ఉపయోగమే గనక యోగ్యం కాదు. (ఈ పేరగ్రాఫ్ షేఖ్ బిన్ బాజ్ ~ తో విని వ్రాసినది).

## *48. అసత్యసాక్ష్యం*

﴿فَاجْتَنِبُوا الرِّجْسَ مِنَ الأَوْثَانِ وَاجْتَنِبُوا قَوْلَ الزُّورِ، حُنَفَاءَ لِلّٰهِ غَيْرَ مُشْرِكِينَ بِهِ﴾
[الحج:٣٠، ٣١]

**﴿మీరు విగ్రహాల మాలిన్యానికి దూరంగా ఉండండి. అబధ్ధపు మాటలు పలక్కండి. ఏకాగ్రతతో అల్లాహ్‌కు దాసులు అవండి. దైవత్వంలో ఆయనకు ఎవరినీ భగస్వాములుగా చేయకండి﴾**. (హజ్ 22: 30, 31).

أَلَا أُنَبِّئُكُمْ بِأَكْبَرِ الْكَبَائِرِ ثَلَاثًا قَالُوا بَلَى يَا رَسُولَ الله قَالَ الْإِشْرَاكُ بِالله وَعُقُوقُ الْوَالِدَيْنِ وَجَلَسَ وَكَانَ مُتَّكِئًا فَقَالَ أَلَا وَقَوْلُ الزُّورِ قَالَ فَمَا زَالَ يُكَرِّرُهَا حَتَّى قُلْنَا لَيْتَهُ سَكَتَ

అబూ బక్రా ﷛ ఉల్లేఖనం ప్రకారం: మేము ప్రవక్త ﷺ వద్ద కూర్చొని ఉండగా ఒకసారి ప్రవక్త ﷺ "ఘోరపాపాలు ఏమిటో మీకు తెలుపనా? అని మూడు సార్లు అడిగారు. తెలుపండి ప్రవక్తా! అని సహచరులన్నారు. అప్పుడు ఆయన ﷺ ఇలా అన్నారు: "అల్లా:తో ఇతరులను భాగస్వాము

లుగా చేయుట. తల్లిదండ్రులకు అవిధేయులగుట". అప్పటివరకు ఆనుకొని ఉన్నవారల్లా కూర్చొని "వినండి! అబద్ధం పలుకుట" అని మాటిమాటికి అనసాగారు. ఇక ఊరుకుంటే బావుండు అని మేము మనుసులో అనుకున్నాము. (బుఖారి 2654, ముస్లిం 87).

ప్రజలు అబద్ధసాక్ష్యం పలకడంలో అలక్ష్యం పరచడం, దాని వలన ఉత్పన్నమయ్యే ద్వేషం, శతృత్వం అధికమవడం, ఇంకా దీని వలన హక్కుదారుల హక్కు లభించకపోవడం, అమాయకులపై అన్యాయం జరగడం, లేక హక్కులేనివానికి హక్కు దొరకడం లేక ఒక వంశలో లేనివాన్ని ఆ వంశంలో కలపడం లాంటి ఎన్నో సంఘటనలు అసత్యసాక్ష్యం వలన జరుగుతూ ఉంటాయి. అందుకే ప్రవక్త ﷺ మరీమరీ దాన్ని నొక్కి చెప్పారు.

మరో రకమైన నిర్లక్ష్యం ఇలాంటిది కూడా కొందరితో జరుగుతుంది; కోర్టులో ఒక వ్యక్తి మరో వ్యక్తితో కలసి నీవు నా విషయంలో సాక్ష్యం పలుకు నేను నీ విషయంలో సాక్ష్యం పలుకుతాను అని ఒక ఒప్పందం చేసుకుంటారు. అలాంటి సాక్ష్యంలో వాస్తవ పరిస్థితులన్నీ తెలుసకొనుట తప్పనిసరి. కాని ఇవి లేకుండానే సాక్ష్యం ఇస్తారు. ఆ సాక్ష్యం భూమి లేక ఇల్లు యొక్క పట్టా గురించి కావచ్చు. లేదా ఫలాన వ్యక్తి గుణవంతుడు అని తెలుపడానికి కావచ్చు. ఇలా కోర్టు గేట్ వద్ద, లేక దాని గడప వద్ద కలసిన వ్యక్తి ఏ వాస్తవం తెలియకుండానే సాక్ష్యం పలకడం అబద్ధపు సాక్ష్యం క్రిందే వస్తుంది. ఖుర్ఆన్‌లో అల్లాహ్ తెలిపిన విధంగా సాక్ష్యం పలకాలి:

﴿ وَمَا شَهِدْنَا إِلَّا بِمَا عَلِمْنَا ﴾ [يوسف:٨١]

**﴾మాకు తెలిసిన దానిని మాత్రమే మేము సాక్ష్యం చెబుతున్నాము﴿**. (యూసుఫ్ 12 :81)

# 49. సంగీతం వినడం

﴿وَمِنَ النَّاسِ مَنْ يَشْتَرِي لَهْوَ الْحَدِيثِ لِيُضِلَّ عَنْ سَبِيلِ اللَّهِ بِغَيْرِ عِلْمٍ﴾ [لقمان:٦]

﴾ప్రజలను అల్లాహ్ మార్గం నుండి తప్పించడానికి "లహ్వల్ హదీస్" కొనేవాడూ...﴿. (31: లుఖ్మాన్: 6)

పై ఆయతులోని "లహ్ వల్ హదీస్" అన్న పదానికి అర్థం పాటలు, మ్యూజిక్‌లు అని ఇబ్ను మస్ ఊద్ ﷺ ప్రమాణం చేసి చెప్పేవారు. (తఫ్సీర్ ఇబ్నె కసీర్).

అబూ ఆమిర్, అబూ మూలిక్ అష్ అరీ ﷺ ఉల్లేఖనాల ప్రకారం ప్రవక్త ﷺ ఇలా ఉపదేశించారు:

لَيَكُونَنَّ مِنْ أُمَّتِي أَقْوَامٌ يَسْتَحِلُّونَ الْحِرَ وَالْحَرِيرَ وَالْخَمْرَ وَالْمَعَازِفَ

"తప్పక నా అనుచరుల్లో ఒక సంఘం వ్యభిచారం, పట్టు దుస్తులు, మత్తు పానీయాలు మరియు సంగీత సామాగ్రి, వీటన్నింటినీ ధర్మసమ్మతం చేసుకుంటుంది". (వాస్తవానికి అవి నిషిద్ధం). (బుఖారి, కితాబుల్ అష్రిబ, బాబు మా జాఅ ఫీమన్ యస్తహిల్లుల్ ఖమ్ర...).

అనస్ రజియల్లాహు అన్హు ప్రవక్తతో ఉల్లేఖించారు:

لَيَكُونَنَّ فِي هَذِهِ الأُمَّةِ خَسْفٌ وَقَذْفٌ وَمَسْخٌ وَذَلِكَ إِذَا شَرِبُوا الخُمُورَ وَاتَّخَذُوا القَيْنَاتِ وَضُرِبُوا بِالمَعَازِفِ

"ఈ అనుచర సంఘంలో ఇలాంటి విపత్తులు వచ్చి ఉంటాయి. అవేమనగా: భూమిలో అణగద్రొక్కబడుట. రాళ్ళ వర్షం కురియుట. ముఖాలను మార్చుట. ఎప్పుడైతే ఈ అనుచర సంఘంలో కొందరు మత్తు పానీయాలు సేవించడం, ఆట పాటకత్తెలను ఉంచుకొనడం, వాద్యం వాయించడం లాంటి అలవాట్లకు లోనవుతారో అప్పుడు వారిపై ఈ

విపత్తులు కురుస్తాయి.” (సహీహ: 2203. ఈ భావం తిర్మిజిలో కూడా ఉంది 2212).

ప్రవక్త ﷺ ఢోల్ (డప్పు) వాయించడాన్ని నివారించారు. సంగీత సామాగ్రి దుర్మార్గుని, బుద్ధిహీనుల ధ్వని అని తెలిపారు. ఇమాం అహ్మద్ రహిమ హుల్లాహ్ లాంటి పూర్వ పండితులు సితారు, వీణె, తంబురా లాంటి ఆటపాటలు, మ్యూజిక్ పరికరాలు నిషిద్ధం అని స్పష్టంగా చెప్పారు. నిస్సందేహంగా ఇవన్నియు మ్యూజిక్ పరికరాల్ని నివారించిన ప్రవక్త హదీసులోనే వస్తాయి. ఇంకా పియానో (piano), గిటారు (guitar) వగైరా కూడా ఈ కోవలోకే వస్తాయి. ఏ పాత మ్యూజిక్ సాధనాల గురించి నిషిద్ధత హదీసులో వచ్చిందో, వాటికంటే ఆధునిక సాధనాల ద్వారా వినువారిని మత్తులో పడవేసే ప్రభావం ఎక్కువ ఉంది. ఇబ్ను ఖయ్యిం లాంటి పండితుల కథనం మ్యూజిక్ యొక్క నిషా, మత్తు సారాయి మత్తుకంటే భయంకరమైనది.

మ్యూజిక్ తో పాట, పాటకత్తెల (గాయకురాలి) స్వరం కూడా కలసిందంటే నిషిద్ధత మరీ పెరిగిపోతుంది. పాపం మరీ ఎక్కువవుతుంది. ఒకవేళ ప్రేమ, మోహం మరియు అందకత్తెల అందాలను వర్ణించే పాటలు ఉంటే నిషిద్ధత సమస్య మరింత తీవ్రమౌతుంది. అందుకే పాట వ్యభిచారానికి ఒక సాధనం లాంటిదన్నారు పండితులు. ఇంకా అది హృదయంలో నిఫాఖ్ (వైరం) మొలకల్ని మొలకిస్తుంది. ఇక ఈ కాలంలో పాటలు, మ్యూజిక్ లు మహా అల్లకల్లోలాన్ని సృష్టించేవిగా తయారయినాయి. దానిపై మరో సమస్య ఏమనగా గడియారం, బెల్లు, అలారం, పిల్లవాళ్ళ ఆట వస్తువులు, కంప్యూటర్లు, మరియు సెల్ ఫోన్, టెలిఫోన్లో కాన్నుంచి మ్యూజిక్ రాగాలు ఉన్నాయి. ఇక దాని నుండి జాగ్రత్త పడుట ధైర్యవంతుల పనే.

## 50. పరోక్షనింద

ముస్లింలకు పరోక్షంగా నిందించుట, వారి గౌరవాభిమానాల్లో జోక్యం చేసుకోనుట అనేక సభల్లో ఒక షోకుగా, ఆనందంగానూ మారింది. అల్లాహ్ దాన్ని నివారించాడు. తన దాసులను దాని నుండి అసహ్యం కలిగించాడు. దాన్ని అసహ్యాకరమైన దానితో పోల్చి చూపాడు.

﴿ وَلَا يَغْتَب بَّعْضُكُم بَعْضًا أَيُحِبُّ أَحَدُكُمْ أَن يَأْكُلَ لَحْمَ أَخِيهِ مَيْتًا فَكَرِهْتُمُوهُ ﴾ [الحجرات:١٢]

**﴿మీరు ఎవరూ ఎవరినీ పరోక్షంగా నిందించరాదు. మీలో ఎవరైనా మీ మృత సోదరుని మాంసం తినటానికి ఇష్టపడతారా? చూడండి, మీరే స్వయంగా దీనిని అసహ్యించుకుంటారు﴾**. (హుజురాత్ 49: 12).

పరోక్షనింద అంటేమిటో ప్రవక్త ﷺ వివరంగా తెలిపారు. ఒకసారి ప్రవక్త ﷺ తమ సహచరులతో "పరోక్షనిందేమిటో మీకు తెలుసా?" అని అడిగారు. 'అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకే బాగా తెలుసు' అని వారు చెప్పారు. "నీవు నీ సోదరుణ్ణి గురించి, అతనికి బాధకలిగే విధంగా ప్రస్తావించటం" అని ప్రవక్త చెప్పారు. దానికి వారు ఇలా అడిగారు: 'ఒకవేళ నేను ప్రస్తా వించే విషయం నా సోదరునిలో ఉంటే, అప్పుడు మీరేమంటారు?'. దానికి ఆయన ﷺ "ఒకవేళ ఆ విషయం నీ సోదరునిలో ఉంటేనే, నీవు అతనిని పరోక్షంగా నిందించినట్లు. ఒకవేళ అది అతనిలో లేకపోతే, నీవు అతనిపై అభాండం వేసినట్లే" అని సెలవిచ్చారు. (ముస్లిం 2589).

సారాంశం ఏమనగా, నీ సోదరుడు అసహ్యించుకునే విధంగా నీవు ప్రస్తావించుట పరోక్షనింద. ఉదా: అతని శరీరం, ధర్మం, ప్రవర్తన వగైరాలో ఉన్న లోపాల్ని ప్రస్తావించుట. దానిలో వివిధ రకాలున్నవి.

అందులో ఒకటి: అతని లోపాల్ని ప్రస్తావించుట లేక హాస్యంగా అతని ఏ ఒక చలనం యొక్క నకలు చేయుట.

కాని ప్రజలు దాని పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. అది అల్లాహ్ దృష్టిలో చాలా చెడ్డ విషయం. ప్రవక్త ﷺ యొక్క ఈ ఆదేశం గ్రహించండి.

الرِّبَا اثْنَانِ وَسَبْعُونَ بَابًا أَدْنَاهَا مِثْلُ إِتْيَانِ الرَّجُلِ أُمَّهُ وَإِنَّ أَرْبَى الرِّبَا اسْتِطَالَةُ الرَّجُلِ فِي عِرْضِ أَخِيهِ

“వడ్డీలో 72 స్థాయిలున్నాయి. వాటిలో మరీ చివరిదాని పాపం; కన్న తల్లితో వ్యభిచారానికి పాల్పడినట్లు. వడ్డీ యొక్క అత్యంత తీవ్రస్థాయి పాపం ఒక ముస్లిం సోదరుని పరువు ప్రతిష్టలలో జోక్యం చేసుకోవడం”. (అహ్మద్. సహీహుల్ జామి: 6238).

అలాంటి సభల్లో కూర్చున్న వ్యక్తి ఈ చెడు (పలికే వ్యక్తిని దాని) నుండి వారించాలి. పరోక్షనింద చేయబడే వ్యక్తి తరఫున సమాధానమివ్వాలి. ప్రవక్త ﷺ ఇందుకు చాలా ప్రోత్సహించారు.

مَنْ رَدَّ عَنْ عِرْضِ أَخِيهِ رَدَّ اللهُ عَنْ وَجْهِهِ النَّارَ يَوْمَ الْقِيَامَةِ

“ఎవరైతే తన సోదరుని మానాన్ని కాపాడుటకు అడ్డుపడుతాడో, అల్లాహ్ ప్రళయదినాన అతని నుండి నరకాన్ని దూరం చేస్తాడు”. (ముస్నద్ అహ్మద్ 6/450. సహీహుల్ జామి 6238).

## 51. చాడీలు చెప్పడం

పరస్పరం కలతలు సృష్టించే ఉద్దేశంతో ఒకరి మాటను మరొకరికి చెప్పుట అనేది సంబంధాలు దూరమవటానికి, ద్వేషం, కపటం పెరగటానికి ఒక పెద్ద కారణం. అలాంటి వారిని అల్లాహ్ ధూత్కరించాడు.

﴿ وَلَا تُطِعْ كُلَّ حَلَّافٍ مَّهِينٍ، هَمَّازٍ مَّشَّاءٍ بِنَمِيمٍ ﴾ [القلم: ١٠، ١١]

**﴿చీటికి మాటికి ఒట్టువేసే నీచుడికి ఏ మాత్రం లొంగకు. వాడు ఎత్తిపొడుస్తూ ఉంటాడు. చాడీలు చెబుతూ తిరుగుతూ ఉంటాడు﴾**. (ఖలమ్ 68: 10,11).

హుజైఫా ﷺ ప్రవక్తతో ఉల్లేఖించారు:

لَا يَدْخُلُ الْجَنَّةَ قَتَّاتٌ

"చాడీలు చెప్పువాడు స్వర్గంలో ప్రవేశించడు". (బుఖారి 6056, ముస్లిం 105).

అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం:

مَرَّ النَّبِيُّ ﷺ بِحَائِطٍ مِنْ حِيطَانِ الْمَدِينَةِ فَسَمِعَ صَوْتَ إِنْسَانَيْنِ يُعَذَّبَانِ فِي قُبُورِهِمَا فَقَالَ النَّبِيُّ ﷺ يُعَذَّبَانِ وَمَا يُعَذَّبَانِ فِي كَبِيرٍ ثُمَّ قَالَ بَلَى [وفي رواية: وإنه لكبير] كَانَ أَحَدُهُمَا لَا يَسْتَتِرُ مِنْ بَوْلِهِ وَكَانَ الْآخَرُ يَمْشِي بِالنَّمِيمَةِ...

ప్రవక్త ﷺ మదీన నగరంలోని ఒక తోట నుండి వెళ్తుండగా ఇద్దరు మనుషులకు వారి సమాధిలో శిక్ష పడుతున్నట్లు విన్నారు. అప్పుడు ఇలా చెప్పారు: "వారిద్దరు శిక్షించబడుతున్నారు, వారు శక్షించబడేది పెద్ద పాపం చేసినందుకు కాదు". మళ్ళీ చెప్పారు: "ఎందుకు కాదు. పెద్ద పాపం చేసినందుకే. వారిలో ఒకడు తన మూత్రతుంపరల నుండి జాగ్రత్త పడేవాడు కాదు. రెండోవాడు, చాడీలు చెప్పుకుంటు తిరిగేవాడు. (బుఖారి 216, ముస్లిం 292).

★ ఇందులో అతిచెడ్డ రకం భార్యభర్తల మధ్య కలతలు సృషించుటకు భార్యకు వ్యేతిరేకంగా భర్తకు చాడీలు చెప్పుట. మరియు భర్తకు వ్యేతిరేకంగా భార్యకు చాడీలు చెప్పుట. అదే విధంగా కొందరు ఉద్యోగులు,

గుమాస్తాలు తమ తోటి వాళ్ళకు నష్టం చేకూర్చడానికి వారి మాటలు మేనెజర్, లేక పెద్ద పోస్టులో ఉన్నవానికి చాడీలు చెప్పుట. ఇవన్నీ నిషిద్ధం.

## 52. అనుమతి లేనిదే ఇంట్లో తొంగిచూచుట

﴿ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَدْخُلُوا بُيُوتًا غَيْرَ بُيُوتِكُمْ حَتَّىٰ تَسْتَأْنِسُوا وَتُسَلِّمُوا عَلَىٰ أَهْلِهَا ﴾

﴾**విశ్వసించిన ప్రజలారా! మీ ఇండ్లు తప్ప, ఇతరుల ఇండ్లలోనికి వారి అనుమతి లేకుండా మరియు ఆ ఇంటివారికి సలామ్ చేయకుండా ప్రవేశించకండి**﴿. (నూర్ 24: 27).

ఇంట్లో ప్రవేశించే ముందు అనుమతి కోరండి అనడానికి సబబు, ఆ ఇంటివారు దాచి ఉంచవలసిన వాటి మీద చూపు పడకూడదని, ఈ విషయాన్ని ప్రవక్త ﷺ ఇలా స్పష్టంచేశారు:

إِنَّمَا جُعِلَ الِاسْتِئْذَانُ مِنْ أَجْلِ الْبَصَرِ

"దృష్టి పడరాదన్న ఉద్దేశ్యంతోనే అనుమతి తీసుకోవాలని ఆదేశించడం జరిగింది". (బుఖారి 6241).

కాని ఈ రోజుల్లో బిల్డింగ్‌లు దగ్గర దగ్గర ఉండి, అందులో తలుపులు, కిటికీలు ఎదురెదురుగా ఉన్నందు వల్ల (ఒకరు అవసరం ఉండి తన తలుపు తెరచినా) ఎదుటి వారి దృష్టి, మరియు (ఎదుటివారు తెరచినా) వీరి దృష్టి, ఇలా పరస్పరం ఒకరి దృష్టి మరొకరిపై వారు దాచి ఉంచవలసిన వాటిపై పడుతాయి. చాలా మంది తమ చూపులను క్రిందికి దించుకొని ఉండరు. మరికొందరు కావాలని ఉద్దేశపూర్వకంగా తమ, పై అంతస్తుల్లోకి ఎక్కి కిటికీల నుండే లేక పైనుండే, క్రిందఉన్న తమ పొరుగువారిని త్రొంగి చూస్తారు. ఇది వారిని అవమానపరచడంతో సమానం. ఇతర నిషిద్ధ కార్యాలకు ఇది ఒక మార్గం అవుతుంది. ఇలాంటి సంఘటనల వలన ఎన్నో

అల్లకల్లోలాలు, ఆపదలు విరుచుకు పడ్డాయి. ఈ దుష్చేష్ట యొక్క భయంకర రూపాన్ని తెలుసుకొనుటకు ప్రవక్త ﷺ ఈ ప్రవచనమే చాలు. త్రొంగి చూసేవాని కన్ను పగలగొట్టినా పాపం లేదని తెలిపారు.

مَنْ اطَّلَعَ فِي بَيْتِ قَوْمٍ بِغَيْرِ إِذْنِهِمْ فَقَدْ حَلَّ لَهُمْ أَنْ يَفْقَئُوا عَيْنَهُ

"ఇంటివారి అనుమతి లేకుండా అందులో త్రొంగి చూసేవాడి కన్ను పగుల గొట్టడం ఆ ఇంటివారికి యోగ్యం ఉంది". (ముస్లిం2158, బుఖారి 6888). మరో ఉల్లేఖనంలో ఉంది:

فَفَقَئُوا عَيْنَهُ فَلَا دِيَةَ لَهُ وَلَا قِصَاصَ

"అతని కన్ను పగలగొట్టినందుకు, దానిపై ఏ రక్తపరిహారం (*దియత్*) లేదు. ప్రతీకారమూ లేదు". (అహ్మద్: 2/385. సహీహుల్ జామి: 6022).

## 53. ఒకరిని వదలి ఇద్దరు రహస్యాలు చెప్పుకొనుట

ముస్లింల ఐక్యతను విఛ్ఛిన్న పరచడానికి, ఒకరి మనసులో మరొకరి పట్ల ద్వేషభావాలు పుట్టించడానికి సభల ఆపదల్లో, షైతాన్ మార్గాల్లో ఒకటి ఇదీ కూడ. ప్రవక్త ﷺ దాని కారణాలతో సహా దాని నివారణను స్పష్టంగా తెనిపారు.

إِذَا كُنْتُمْ ثَلَاثَةً فَلَا يَتَنَاجَى رَجُلَانِ دُونَ الْآخَرِ حَتَّى تَخْتَلِطُوا بِالنَّاسِ أَجْلَ أَنْ يُحْزِنَهُ

"మీరు ముగ్గురున్నప్పుడు మూడో వ్యక్తిని వదలి ఇద్దరు రహస్యంగా మాట్లాడుకోవద్దు. అందరూ కలసి మాట్లాడుకోవాలి. దాని వలన మూడో వ్యక్తికి బాధ కలుగవచ్చును.". (బుఖారి 6290, ముస్లిం 2184).

అదే విధంగా నలుగురు ఉన్నప్పుడు ముగ్గురు కలసి, నాలుగో వ్యక్తిని వదలి మాట్లాడుకొనుట. అలాగే పై వరకు. అదే విధంగా ముగ్గురు ఉన్న చోట

ఇద్దరు మూడో వానికి తెలియని భాషలో మాట్లాడరాదు. ఇలా మూడో వ్యక్తి, తనకు విలువ ఇవ్వలేదని, లేక అతని గురించే మాట్లాడు కుంటున్నారనీ లేనిపోని అనుమానంలో పడవచ్చును.

## 54. దుస్తులు చీలమండలం క్రిందికి ఉంచుట

ప్రజలు దీన్ని చిన్నదిగా, విలువలేనిదిగా భావిస్తారు. కాని ఇది అల్లాహ్ దృష్టిలో పెద్ద పాపాల్లో ఒకటి. అంటే లుంగి, ప్యాంట్ వగైరా చీల మండలం క్రిందికి ఉంచుట. కొందరి దుస్తులు నేలకు తాకుతూ ఉంటాయి. మరికొందరివి భూమిలో వ్రేలాడుతూ ఉంటాయి. అబూజర్ ﷺ ఉల్లేఖించిన హదీసులో ఉందిః

ثَلاَثَةٌ لَا يُكَلِّمُهُمُ اللهُ يَومَ الْقِيَامَةِ وَلَا يَنْظُرُ إِلَيْهِمْ وَلاَ يُزَكِّيهِمْ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ : الْمُسْبِلُ ( وفي رواية : إِزَارَهُ ) وَالْمَنَّانُ ( وفي رواية : الَّذِي لَا يُعطِي شَيْئًا إِلَّا مَنَّهُ) وَالْمُنْفِقُ سِلْعَتَهُ بِالْحَلْفِ الْكَاذِبِ

"మూడు రకాల వ్యక్తులున్నారు. అల్లాహ్ వారితో సంభాషించడు. దయా భావంతో కన్నెత్తి చూడడు. వారిని పరిశుద్ధ పరచడు. వారికి తీవ్రమైన శిక్ష విధిస్తాడు. తన లుంగి (ప్యాంటు...) ను చీలమండలానికి క్రింది వరకు ఉంచేవాడు. ఉపకారం చేసి మాటిమాటికి చెప్పుకునేవాడు. దెప్పి పొడిచే వాడు. తన సరుకును అసత్య ప్రమాణాలతో అమ్మేవాడు." (ముస్లిం 106).

కొందరు, నేను గర్వకారణంగా తొడగడం లేదు అని చెప్పి తన పవిత్ర తను చాటుకుంటాడు. కాని అతని మాట చెల్లదు. గర్వం ఉద్దేశ్యం ఉన్నా లేకపోయినా అన్ని స్థితుల్లో అది నిషిద్ధం. ప్రవక్త ﷺ యొక్క ఈ హదీసును గమనించండి:

مَا تَحْتَ الْكَعْبَيْنِ مِنْ الْإِزَارِ فَفِي النَّارِ

"ఎవరి లుంగి (ప్యాంటు వగైరా) చీలమండలానికి క్రిందికి ఉండునో అది అగ్నికి ఆహుతి అవుతుంది". (నిసాయీ 5330, ముస్నద్ అహ్మద్ 6/254).

ఒకవేళ గర్వంతో క్రిందికి వదిలితే. దాని శిక్ష ఇంకా పెద్దది, భయంకర మైనది. ఇదే తరహా స్పష్టీకరణ ప్రవక్తగారి ఈ ప్రవచనంలో ఉన్నది:

مَنْ جَرَّ ثَوْبَهُ خُيَلَاءَ لَمْ يَنْظُرْ اللهُ إِلَيْهِ يَوْمَ الْقِيَامَةِ

"ఎవరైతే తన వస్త్రాన్ని గర్వంతో వ్రేలాడ దీస్తాడో ప్రళయదినాన అల్లాహ్ అతని వైపు కన్నెత్తి చూడడు". (బుఖారి 3665, ముస్లిం 2085).

ఎందుకనగా అందులో రెండురకాల నిషిద్ధతలున్నాయి. ఒకటి గర్వం, రెండవది చీలమండలం క్రిందికి ధరించడం.

చీలమండలానికి క్రింద ధరించే నిషిద్ధత అన్ని రకాల దుస్తులపై ఉంది. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహు అన్హు ప్రవక్తతో ఉల్లేఖిచారు:

الْإِسْبَالُ فِي الْإِزَارِ وَالْقَمِيصِ وَالْعِمَامَةِ مَنْ جَرَّ مِنْهَا شَيْئًا خُيَلَاءَ لَمْ يَنْظُرْ اللهُ إِلَيْهِ يَوْمَ الْقِيَامَةِ

"లుంగీని, చొక్కాను మరియు తలపాగను వ్రేలాడదీయుట (ఘోరపాపం). అయితే ఎవరైతే వీటిలో ఏ ఒక్కటినైనా గర్వంతో వ్రేలాడతీస్తాడో, ప్రళయ దినాన అల్లాహ్ అతనివైపు కన్నెత్తి చూడడు". (అబూదావూద్ 4094, సహీహుల్ జామి 2770).

ఈ నిషిద్ధత స్త్రీలకు కూడా వర్తిస్తుంది. అయితే వారి శరీరంలో ఏ కొంత భాగం కూడా పరపురుషులకు కనబడకుండా ఉండుట తప్పనిసరి గనక ఆమె తన పాదాలు కనబడకుండా ఒక జానెడు లేదా రెండు జానెడ్లు క్రిందికి వ్రేలాడదీయవచ్చును. కాని అంతకంటే ఎక్కువ వ్రేలాడదీయుట

యోగ్యం కాదు. దీని గురించి తిర్మిజి (1731) మరియు నిసాయి (5336)లో ఉమ్మెసల్మా రజియల్లాహు అన్హా సంఘటన చదవండి.

కొందరు పెళ్ళికూతుళ్ళు ధరించే దుస్తులు మీటర్ కంటే ఎక్కువ క్రిందికి ఉంటాయి. ఒక్కోసారి అంతకంటే పొడుగ్గా ఉంటాయి, వెనక ఉన్నవారు ఎత్తిపట్టుకోవాల్సి వస్తుంది. ఇలా యోగ్యం కాదు.

## 55. పురుషులు బంగారం వేసుకొనుట

బంగారం ఏ రూపంలో ఉన్నా, దానిని పురుషులు వాడుట నిషిద్ధం. ప్రవక్త ﷺ తో అబు మూసా అష్ అరి ؓ ఉల్లేఖించిన హదీసులో ఉంది:

أُحِلَّ لِإِنَاثِ أُمَّتِي الْحَرِيرُ وَالذَّهَبُ وَحُرِّمَ عَلَى ذُكُورِهَا

"బంగారం, పట్టు నా అనుచర సంఘంలోని స్త్రీలకు ధర్మసమ్మతం. పురుషులకు నిషిద్ధం". (ముస్నద్ అహ్మద్: 4/393. సహీహుల్ జామి 207).

ఈ రోజూ మార్కెట్‌లో గడియారాలు, అద్దాలు, బటన్లు, పెన్నులు, చైన్లు ఇంకా మెడల్ పేరుతో బంగారపు లేక బంగారు వన్నె ఎక్కించినవి చాలా ఉన్నవి. ఇంకా పురుషులకు స్వర్ణగడియారం అని కొన్ని కాంపిటిషన్లలో ప్రకటించబడుతుంది. అయితే ఇవి నిషిద్ధం అని తెలుసుకోవాలి.

أَنَّ رَسُولَ اللهِ ﷺ رَأَى خَاتَمًا مِنْ ذَهَبٍ فِي يَدِ رَجُلٍ فَنَزَعَهُ فَطَرَحَهُ وَقَالَ: يَعْمِدُ أَحَدُكُمْ إِلَى جَمْرَةٍ مِنْ نَارٍ فَيَجْعَلُهَا فِي يَدِهِ فَقِيلَ لِلرَّجُلِ بَعْدَ مَا ذَهَبَ رَسُولُ اللهِ ﷺ خُذْ خَاتِمَكَ انْتَفِعْ بِهِ قَالَ لَا وَاللهِ لَا آخُذُهُ أَبَدًا وَقَدْ طَرَحَهُ رَسُولُ اللهِ ﷺ

అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ ؓ ఉల్లేఖన ప్రకారం: ప్రవక్త ﷺ ఒక వ్యక్తి చేతికి బంగారపు ఉంగరం చూశారు. ఆయన దానిని తీసిపారేశారు. మళ్ళీ ఇలా హెచ్చరించారు: "మీలో ఎవరికైనా నరకజ్వాల కావాలని ఉంటే దీనిని తన చేతిలో తొడగవచ్చు". ప్రవక్త ﷺ వెళ్ళిన తరువాత అక్కడ

ఉన్నవారన్నారు: 'నీ ఉంగరాన్ని తీసుకో, వేరే విధంగా దానితో ప్రయోజనం పొందవచ్చు'. అప్పుడు అతనన్నాడు: 'లేదు. అల్లాహ్ సాక్షిగా! ప్రవక్త ﷺ తీసిపారేసిన దాన్ని నేను ఎన్నడూ తీసుకోను'. (ముస్లిం 2090).

## 56. స్త్రీలు పలుచని, ఇరుకైన దుస్తులు ధరించుట

ఈకాలంలో మన శత్రువులు మనపై చేస్తున్న దాడుల్లో కొత్త, కొత్త ఫ్యాషన్ల డ్రెస్సులు, వివిధ రకాల దుస్తులు. ఇవి ముస్లిం సమాజంలో బాగా వ్యాపించిపోయాయి. అవి చిన్నగా, పలుచగా లేక ఇరుకుగా ఉన్నందు వలన తప్పనిసరిగా దాచి ఉంచవలసిన భాగాలను దాచలేక పోతున్నవి. అందులో కొన్ని రకాలైతే స్వయంగా స్త్రీల మరియు (కొడుకు, తండ్రి లాంటి) మహ్రంల ముందు ధరించుట యోగ్యం కాదు. ప్రళయానికి ముందు స్త్రీలు ఇలాంటి దుస్తులు ధరిస్తారని ప్రవక్త ﷺ భవిష్యసూచన ఇచ్చారు. ఆ విష యమే అబూ హురైరా ؓ ఉల్లేఖనంతో ముస్లిం (2128) గ్రంథంలో ఉందిః

صِنْفَانِ مِنْ أَهْلِ النَّارِ لَمْ أَرَهُمَا قَوْمٌ مَعَهُمْ سِيَاطٌ كَأَذْنَابِ الْبَقَرِ يَضْرِبُونَ بِهَا النَّاسَ وَنِسَاءٌ كَاسِيَاتٌ عَارِيَاتٌ مُمِيلَاتٌ مَائِلَاتٌ رُءُوسُهُنَّ كَأَسْنِمَةِ الْبُخْتِ الْمَائِلَةِ لَا يَدْخُلْنَ الْجَنَّةَ وَلَا يَجِدْنَ رِيحَهَا وَإِنَّ رِيحَهَا لَيُوجَدُ مِنْ مَسِيرَةِ كَذَا وَكَذَا

"నరకవాసుల్లో రెండు రకాలు. నేను వారిని చూడలేదు. వారిలో ఒక రకం వారి వద్ద ఆవు తోకల్లాంటి కొరడాలు ఉంటాయి. వారు వాటితో ప్రజల్ని కొడతారు. రెండవ రకంవారు స్త్రీలు. వీరు దుస్తులు ధరించి కూడా నగ్నంగానే ఉంటారు. ప్రజల్ని ఆకర్శిస్తారు. ప్రజలచేత ఆకర్శించబడతారు. వారి తలలు బుఖ్తీ (ఉబ్బి) ఒంటె మూపురాల మాదిరిగా ఉంటాయి. వీరు స్వర్గంలో చేరలేరు. అంతేకాదు, స్వర్గ పరిమళాన్ని కూడా ఆఘ్రాణించలేరు. వాస్తవానికి దాని పరిమళం అల్లంత దూరాన ఆఘ్రాణించవచ్చును".

క్రిందినుంచి మధ్యలోకి తెరచి ఉన్నవి లేక వివిధ ప్రక్కల నుండి కత్తిరించి ఉన్న డ్రెస్సులు, కూర్చుంటే తమ మర్మాంగ ప్రదేశం బైటపడునటు వంటివి కూడా నివారించబడిన దుస్తులలో లెక్కించబడతాయి. అదీగాక దీనివలన అవిశ్వాసులను, వారి ఫ్యాషన్లను అనుసరించినట్లగును. ఇలాంటి అశ్లీల దుస్తుల నుండి అల్లాహ్‌యే కాపాడుగాక!

అదే విధంగా అశ్లీల చిత్రాలు, మ్యూసిషియన్ల (సంగీతకారుల), గాయకుల ఫోటోలు, మత్తు పదార్థాల బాటిళ్ళపై ఉండే ఫోటోలు, జీవరాసుల ఫోటోలు, శిలువ గుర్తు, లేక వివిధ క్లబ్బులు, పార్టీల గుర్తులు గౌరవమానాలకు మచ్చ లాంటి అశ్లీల పదాలుగల షర్టులు, టీషర్టులు ధరించుట కూడా చాలా గంభీరమైన విషయం. వాటిని ధరించకుండా వాటికి దూరం గానే ఉండాలి.

## 57. స్త్రీపురుషులు శిరోజాలలో సవరం పెట్టుకొనుట

عَنْ أَسْمَاءَ بِنْتِ أَبِي بَكْرٍ قَالَتْ جَاءَتْ امْرَأَةٌ إِلَى النَّبِيِّ ﷺ فَقَالَتْ يَا رَسُولَ الله إِنَّ لِي ابْنَةً عُرَيِّسًا أَصَابَتْهَا حَصْبَةٌ فَتَمَرَّقَ شَعْرُهَا أَفَأَصِلُهُ فَقَالَ لَعَنَ اللهُ الْوَاصِلَةَ وَالْمُسْتَوْصِلَةَ

అస్మా బిన్తె అబూబకర్ ఉల్లేఖనం ప్రకారం: ఒక స్త్రీ ప్రవక్త ﷺ సన్నిధికి వచ్చి "ప్రవక్తా! నా కూతురికి చర్మవ్యాధి సోకింది. దాని మూలంగా ఆమె తలవెంట్రుకలు రాలిపోయాయి. నేనామెకు పెళ్ళి చేశాను. మరి నేను ఆమెకు సవరం పెట్టవచ్చా?" అని అడిగింది. దానికి ప్రవక్త ﷺ "సవరం పెట్టుకునే స్త్రీని మరియు పెట్టుకోవటానికి తాపత్రయపడే స్త్రీని అల్లాహ్ శపించాడు" అని అన్నారు. (ముస్లిం 2123, బుఖారి 5941).

زَجَرَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَنْ تَصِلَ الْمَرْأَةُ بِرَأْسِهَا شَيْئًا

జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఉల్లేఖించారు: "స్త్రీ తన శిరోజాల్లో సవరం పెట్టుకొనుటను ప్రవక్త ﷺ గట్టిగా వారించారు". (ముస్లిం 2126).

ఈ రోజుల్లో "విగ్" రూపంలో ఇది చెలామణిలో ఉంది. ఈ నిషిద్ధ కార్యం జరిగే బ్యూటిపార్లర్ లలో ఇంకా చెప్పరాని దుష్కా ర్యాలు జరుగుతాయి.

దీనికి సంబంధించిన మరో నిషిద్ధత ఎరువిచ్చుకునే వెంట్రుకలు. డ్రామాల్లో, ఫిల్ములో పనిచేసేవాళ్ళు, (వాళ్ళను అనుకరించేవాళ్ళు) వీటిని ఉపయోగిస్తారు. ఇలాంటివారికి పరలోక సాఫల్యంలో ఓ భాగమైనా లభించదు.

## 58. స్త్రీపురుషుల పరస్పర పోలిక

పురుషులు తమ పురుషత్వాన్ని, స్త్రీలు తమ స్త్రీత్వాన్ని కాపాడుకోవాలి. ఇది అల్లాహ్ తన దాసుల్లో ఉంచిన స్వభావం. ఈ స్వభావమే లేకుంటే జీవన వ్యవస్థ దారి తప్పిపోతుంది. ఇక స్త్రీలు పురుషుల పోలిక, పురుషులు స్త్రీల పోలిక వహించుట మానవ స్వభావానికి బద్ధవిరుద్ధం. ఇందువలన ఎన్నో రకాల చెడులు ప్రబలి, సమాజాలను అధోగతి పాలు చేస్తాయి. అందుకే అపోసిట్ సెక్స్ పోలికలు వహించుట నిషిద్ధం. పెద్ద (ఘోర) పాపం అని. ఇబ్ను అబ్బాస్ رضي الله عنه ప్రవక్తతో ఉల్లేఖించారు:

لَعَنَ رَسُولُ الله ﷺ المُتَشَبِّهِينَ مِنْ الرِّجَالِ بِالنِّسَاءِ وَالمُتَشَبِّهَاتِ مِنْ النِّسَاءِ بِالرِّجَالِ

"స్త్రీల వేషం (పోలిక) వేసుకునే పురుషులను, పురుషుల వేషము (పోలిక) వేసుకునే స్త్రీలను ప్రవక్త ﷺ శపించారు". (బుఖారి 5885).

لَعَنَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ المُخَنَّثِينَ مِنْ الرِّجَالِ وَالمُتَرَجِّلَاتِ مِنْ النِّسَاءِ

ఇబ్ను అబ్బాస్ رضي الله عنه ఉల్లేఖించారు: "స్త్రీల వేషాధారణ, అలవాట్లు అవలంభించే

పురుషులు, పురుషుల వేషాధారణ, అలవాట్లు అవలంభించే స్త్రీలను ప్రవక్త ﷺ శపించారు". (బుఖారి 5886).

★ పోలిక ఎన్నో రకాలుగా ఉంటుంది. కదలిక, చలనము, నడకలో. ఉదాహరణకు కొందరు పురుషులు తమ శరీరాన్ని స్త్రీల శరీరంలా, తమ మాటా, నడకా స్త్రీల వలే అవలంభిస్తారు.

★ దుస్తులు ధరించడంలో కూడా పోలిక ఉంటుంది. పురుషుడు తన మెడలో గొలుసు, నెక్లేసు, చేతులలో గోట్లు, గాజులు, కాళ్ళల్లో పట్టీలు చెవుల్లో రింగులు. ఇలాంటి రోగం పొడువైన శిరోజాలు వదలి, హిప్పి వెంట్రుకలు ఉంచేవారిలో అధికంగా కనబడుతుంది. అదే విధంగా పురషులకు ప్రత్యేక మైన సౌబ్ (అరబ్బులో చెలామణి ఉన్న తోప్), కమీజు స్త్రీలు ధరించుట యోగ్యం కాదు. డిజైన్, కుట్టులలో వాటికి భిన్నంగా ఉండుట తప్పనిసరి. ఇద్దరి దుస్తుల్లో భిన్నత్వం ఉండుట తప్పనిసరి అనుటకు నిదర్శనం అబూ హురైరా ﷺ ఉల్లేఖించిన ఈ హదీసుః

لَعَنَ رَسُولُ الله ﷺ الرَّجُلَ يَلْبَسُ لِبْسَةَ الْمَرْأَةِ وَالْمَرْأَةَ تَلْبَسُ لِبْسَةَ الرَّجُلِ

"స్త్రీల దుస్తులు ధరించిన పురుషుణ్ణి, పురుషుల దుస్తులు ధరించిన స్త్రీని ప్రవక్త ﷺ శపించారు". (అబూ దావూద్ 4098, సహీహుల్ జామి 5071).

## 59. శిరోజాలను నల్లని వన్నెతో మార్చుట

శిరోజాలను నల్లని వన్నెతో రంగరించుట నిషిద్ధం. ఎందుకనగ దీని గురించి ప్రవక్త ﷺ చాలా కఠినంగా హెచ్చరించారు.

يَكُونُ قَوْمٌ يَخْضِبُونَ فِي آخِرِ الزَّمَانِ بِالسَّوَادِ كَحَوَاصِلِ الْحَمَامِ لَا يَرِيحُونَ رَائِحَةَ الْجَنَّةِ

"చివరి కాలంలో ఒక జాతివారు తమ శిరోజాలను పావురం గదువ క్రింద ఉన్నట్లు నల్లని రంగులో రంగరింస్తారు. వారు స్వర్గం యొక్క పరిమళాన్ని

ఆఘ్రాణించలేరు." (అబూ దావుద్ 4212).

తెల్ల వెంట్రుకలు వచ్చిన చాలా మంది నల్లని వన్నెతో రంగరిస్తారు. ఇది ఎన్నో చెడులకు దారి తీస్తుంది.

తన వాస్తవికత పై ముసుగు వేసి, ప్రజల్ని మోసగించి తనకు తాను బూటకపు తృప్తి పొందుట. వాస్తవంగా ఇది తన వ్యక్తితత్వం మరియు తన నడవడికపై చెడు ప్రభావం చూపుతుంది. తనకు తాను ఒకమోసం లో పడి ఉంటాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పసుపుపచ్చ లేక ఎర్ర లేక బ్రౌన్ కలర్ మైదాకు ఉపయోగించేవారు. మక్కాను జయించిన రోజు (అబూ బకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు) తండ్రి అబూ ఖుహాఫా వచ్చారు. అతని తల మరియు గడ్డపు వెంట్రుకలు తెల్లగా ఉండి ఒక తెల్లనిపువ్వుల గుచ్ఛ మాదిరిగా ఏర్పడుతుండే. ప్రవక్త ﷺ అతడ్ని చూసి "మీ శిరోజాలను (మైదాకుతో) రంగరించుకొండి. కాని నల్లని రంగుతో దూరముండండి." అని సెలవిచ్చారు. (ముస్లిం 2102)

స్త్రీలు కూడా పురుషుల్లాగ నల్లని రంగులో రంగరించకూడదు.

## 60. ప్రాణుల ఫోటోతీయుట

ప్రవక్త ﷺ ప్రవచించారని, అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ ؓ ఉల్లేఖించారు:

إِنَّ أَشَدَّ النَّاسِ عَذَابًا عِنْدَ الله يَوْمَ الْقِيَامَةِ الْمُصَوِّرُونَ

"ప్రళయదినాన అల్లాహ్ వద్ద అందరికన్న ఎక్కువ కఠినమైన శిక్ష పొందే వాడు, ఫోటోలు తీయువాడు, చిత్రాలు చిత్రించేవాడు". (బుఖారి 5950, మస్లిం 2109). అల్లాహ్ ఆదేశించాడని ప్రవక్త ﷺ తెలిపినట్లు అబూహురైరా ؓ ఉల్లేఖించారుః

وَمَنْ أَظْلَمُ مِمَّنْ ذَهَبَ يَخْلُقُ كَخَلْقِي فَلْيَخْلُقُوا حَبَّةً وَلْيَخْلُقُوا ذَرَّةً

“నేను పుట్టించినట్లు పుట్టించే ప్రయత్నం చేసేవానికన్నా ఎక్కువ దుర్మార్గుడు మరెవ్వడు కాగలడు. అయితే ఒక్క ధాన్యపు గింజైనా మరియు ఒక్క రవ్వగింజైనా పుట్టించండి”. (బుఖారి 5953, ముస్లిం 2111).

ఇబ్ను అబ్బాస్ ﵄ ఉల్లేఖించారు, ప్రవక్త ﷺ సెలవిచ్చారు: “ప్రతి ఫోటోగ్రాఫర్, చిత్రకారుడు నరకంపాలగును. అతను చిత్రీకరించిన ప్రతి ఫోటో, చిత్రంలో ప్రాణం పోసి, ఒక రూపం ఇవ్వబడును. అది నరకంలో అతన్ని శిక్షించును”. (మళ్ళీ ఇబ్ను అబ్బాస్ ﵄ ఇలా చెప్పారు: “ఒకవేళ నీవు చిత్రం చిత్రించాలనుకుంటే చెట్లు మరియు ప్రాణం లేని వాటిని చిత్రించు”. (ముస్లిం 2110).

మానవులు, పశువులు మొ.న ప్రాణంగలదాన్ని చిత్రించుట నిషిద్ధం అని పై హదీసుల ద్వారా స్పష్టం అవుతుంది. అది ప్రింటింగ్ ద్వారా, చేతుల నైపున్యంతో అయినా, లేదా ఏ దానిపైనైనా చెక్కి చేసినా, లేదా చిత్రలేఖనం ద్వారా, కత్తిరింపులు చేసైనా, అచ్చుల ద్వారా, ఏ విధంగ చిత్రించినా అది నిషిద్ధమే.

ముస్లిం, విశ్వాసుడు అన్నప్పుడు ధర్మం ఆదేశం వచ్చిన వెంటనే శిరసావహించాలి. వ్యతిరేకించవద్దు. ‘నేను దాన్ని పూజించడం లేదు. సాష్టాంగపడట లేదు’ అన్న సాకులు చెప్పవద్దు.

ఈ కాలంలో ఫోటోల వలన వ్యాపిస్తున్న కేవలం ఒక్క చెడును బుద్ధి పూర్వకంగ, దూరపుదృష్టితో గ్రహిస్తే, ఇస్లాం దీన్ని నిషిద్ధ పరచినందుకు ఎన్ని లాభాలున్నాయో స్వయంగా తెలుసుకుంటాడు. కామోద్రేకం నుండి మొదలుకొని వ్యభిచారంలో వరకు పడవేసే ముఖ్య సాధనం ఫోటోలు. అందుకే ఏ విశ్వాసుడు ప్రాణంగల ఫోటో తన ఇంట్లో ఉంచకూడదు. అది దైవదూతలు, మన ఇంట్లో ప్రవేశానికి ఆటంకం కలుగజేస్తాయి. ప్రవక్త ﷺ

ఇలా సెలవిచ్చారు: "ఏ ఇంట్లో కుక్క, ఫోటోలు, చిత్రాలు గలవో ఆ ఇంట్లో దైవదూతలు ప్రవేశించరు". (బూఖారి).

కొన్ని ముస్లిం ఇళ్ళల్లో విగ్రహాలు, అవిశ్వాసుల దేవీదేవతలుగా భావించ బడేవారి ఫోటోలు కూడా ఉంటాయి. ఇవి అలంకరణ కొరకు పెట్టాము, లేక బహుమానంగా పొందినవి గనక భద్రపరిచాము అని అంటారు. కాని వీటి నిషిద్ధత మరీ కఠినంగా ఉంది. ఒకవేళ అవి తగిలించి, వ్రేలాడి ఉంటే, వాటి నిషిద్ధత తగిలించి లేనివాటి కంటే ఎక్కువ ఉంటుంది. ఇలా వాటిని భద్రపరచడం, తగిలించడం వలననే, వాటిని పూజించడం జరుగుతుంది. వాటిని చూసి తమ దుఃఖాలు దూరము అవుతాయని భావించబడుతుంది. దీని వలన ఎందరో తమ తాతముత్తాతల పై బూటకపు గర్వంలో పడి, బడాయిలు కొడుతున్నారు. ఇవి జ్ఞాపకార్థం కొరకు అని అనరాదు. ఎందుకనగా తమ ముస్లిం సోదరుల, బంధు మిత్రుల వాస్తవ జ్ఞాపకార్థం మనుస్సులో ఉంటుంది. అది ఏమనగా వారిపై అల్లాహ్ యొక్క దయ, కరుణ క్షమాపణ కురువాలని దుఆ చేయుట.

అందుకే అన్ని ఫోటో, చిత్రాలను తీసేయాలి, చెరిపేయాలి. దేనిని తీయ డం, చెరపడంలో తీవ్ర కష్టమో దాన్ని అల్లాహ్ పై వదలాలి. ఉదా: వివిధ డబ్బులపై, నోట్లపై, డిక్షనరీల్లో, కొన్ని పుస్తకాల్లో ఉండేటివి. తమ శక్తిమేర ప్రయత్నించాలి. ప్రత్యేకంగా అశ్లీల చిత్రాలను చెరిపేయాలి. కాని పాస్పోర్ట్, ఐడింటికార్డ్ లాంటి తీవ్ర అవసరాలకు ఫోటోలను ఉపయోగించవచ్చును. కొందరు ధర్మవేత్తలు, పండితులు కాళ్ళ క్రింద వచ్చే (దిండ్లపై, పడకలపై ఉండే) చిత్రాలను చెరపకున్నా పరవాలేదు అని చెప్పారు. (ఎందుకనగా వాటిని గౌరవించడం జరుగదు). అయినా ﴾మీకు సాధ్యమైనంత వరకు అల్లాహ్ తో భయపడుతూ ఉండండి﴿. (64: తగాబున్: 16).

## 61. స్వప్నం చూశానని అబద్ధం చెప్పట

కొందరు సులభంగా ప్రఖ్యాతి పొందుటకు, పేరు తెచ్చుకొనుటకు, ఇతరుల సొమ్ము చేజిక్కించుకొనుటకు, లేక తన శత్రువుల్ని భయపెట్టుటకు అసత్య కలల్ని వినిపిస్తారు. కొందరు మూర్ఖులు ఇలాంటి అసత్యస్వప్నాలను గాఢంగా విశ్వసిస్తారు. కనుక అలాంటి వారికి అసత్య కలల్ని వినిపించి వారిని మోసగించడం జరుగుతుంది. ఇలా కలలు చూడకుండానే చూశానని చెప్పేవానికి ప్రవక్త ﷺ ఇలా హెచ్చరిక వినిపించారు.

إِنَّ مِنْ أَعْظَمِ الْفِرَى أَنْ يَدَّعِيَ الرَّجُلُ إِلَى غَيْرِ أَبِيهِ أَوْ يُرِيَ عَيْنَهُ مَا لَمْ تَرَ أَوْ يَقُولُ عَلَى رَسُولِ الله ﷺ مَا لَمْ يَقُلْ

“తనకు జన్మనిచ్చిన తండ్రిని గాక ఇతరుల్ని తండ్రి అనుట. చూడని స్వప్నాన్ని చూసినట్లు చెప్పుట, ప్రవక్త చెప్పని మాటను ఆయన చెప్పారని ఒక మాటను ఆయనవైపు ఆపాదించుట, ఇవన్నీ అసత్యాల్లో అతి పెద్ద అసత్యాలు”. (బూఖారి 3509). మరో హదీసులో ప్రవక్త ﷺ చెప్పారు:

مَنْ تَحَلَّمَ بِحُلْمٍ لَمْ يَرَهُ كُلِّفَ أَنْ يَعْقِدَ بَيْنَ شَعِيرَتَيْنِ وَلَنْ يَفْعَلَ ...

“చూడని స్వప్నను చూశానని అబద్ధం చెప్పేవానికి, ప్రళయదినాన రెండు జొన్నపు గింజలు కలిపి ముడి వేయమని శిక్ష ఇవ్వబడును”. (బుఖారి 7042).

## 62. సమాధిపై కూర్చుండుట, దానిపై నడుచుట & శ్మశానాన్ని మరుగుదొడ్డిగా ఉపయోగించుట

ప్రవక్త ﷺ ఉపదేశించారని అబూ హురైరా ؓ ఉల్లేఖించారుః

لَأَنْ يَجْلِسَ أَحَدُكُمْ عَلَى جَمْرَةٍ فَتُحْرِقَ ثِيَابَهُ فَتَخْلُصَ إِلَى جِلْدِهِ خَيْرٌ لَهُ مِنْ أَنْ يَجْلِسَ عَلَى قَبْرٍ

"మీలో ఒక వ్యక్తి నిప్పులపై కూర్చొని, ఆ నిప్పులు అతని బట్టలను కాల్చి దాని సెగ శరీరానికి కలిగినప్పటికినీ అది సమాధి పై కూర్చునే దానికంటే మేలు". (ముస్లిం 971).

కొందరు శవాన్ని ఖననం చేయడానికి వెళ్ళినప్పుడు సమాధులపై నడుస్తారు. ఒక్కోసారి చెప్పులతో వాటిని త్రోక్కుకుంటూ వెళ్తారు, ముస్లిం శవం యొక్క గౌరవాన్ని కొంచెం కూడా పట్టించుకోరు. ఇది పెద్ద పాపం అని ప్రవక్త ﷺ భయకంపితుల్ని చేశారు:

لَأَنْ أَمْشِيَ عَلَى جَمْرَةٍ أَوْ سَيْفٍ أَوْ أَخْصِفَ نَعْلِي بِرِجْلِي أَحَبُّ إِلَيَّ مِنْ أَنْ أَمْشِيَ عَلَى قَبْرِ مُسْلِمٍ

"నిప్పులపై, లేక ఖడ్గం యొక్క చురుకుదనంపై నడుచుట, లేక నా చెప్పు ను పాదంతో సహా కుట్టుకొనుట ఒక ముస్లిం సమాధిపై నడుచుట కంటే ఇష్టమైనది". (ఇబ్ను మాజ 1567, సహీహుల్ జామి 5038).

ప్రతి బుద్ధిమంతుడు ఆలోచించదగ్గ విషయం! సమాధులపై కూర్చుం డుట, నడుచుట ఇంత పెద్ద పాపమైనప్పుడు, శ్మశాన భూమిని ఆక్రమిం చుకొని, దానిపై కమర్షియల్ లేక రెసిడిన్షియల్ స్కీంల ప్లాన్లు వేయుట ఎంత ఘోరమైన పాపం. మరి కొందరు దురదుష్టవంతులు శ్మశాన గోడలు కూడా దాటి తమ కాలకృత్యాలు తీర్చుకుంటారు. ప్రవక్త ﷺ ప్రవచించారు:

وَمَا أُبَالِي أَوَسْطَ الْقُبُورِ قَضَيْتُ حَاجَتِي أَوْ وَسْطَ السُّوقِ

"కాలకృత్యాలు శ్మశానంలో తీర్చుకొనుట, లేక నడి బజారులో తీర్చుకొ నుట రెండూ సమానమే". (ఇబ్ను మాజ 1567).

దీని అర్ధమేమిటంటే నడి బజారులో తమ మర్మాంగాన్ని తెరచి, అవసరం తీర్చుకొనుట ఎంత అశ్లీలమో, చెడో, శ్మశానంలో చేయుట కూడ అంతే

అశ్లీలం, చెడు. అదే విధంగా శ్మశానంలో చెత్తచెదారం వేయువారు కూడా, (ప్రత్యేకంగా ప్రహరి గోడలు లేని శ్మశానంలో) ప్రవక్త ﷺ ఇచ్చిన పై హెచ్చరికల పరిధిలోకే వస్తారు.

## 63. మూత్ర తుంపరల నుండి అజాగ్రత్త ఉండుట

ఇస్లాం యొక్క గొప్పతనం ఏమనగా అది మానవునికి మేలు చేయు ప్రతి విషయం గురించి ఆదేశించింది. ఆ ఆదేశాల్లో మలినాన్ని, అపరిశుద్ధ తను దూరం చేసి, మలమూత్ర విసర్జన తరువాత నీళ్ళతో లేక మట్టి పెడ్డ లతో పరిశుద్ధ పరచుకోవాలన్న ఆదేశం కూడా ఉంది. పరిశుద్ధత పొందే విధానం సయితం స్పష్టంగా తెలుపబడినది. అయితే కొందరు అపరిశుభ్ర తను దూరం చేయడంలోనూ, సంపూర్ణ పరిశుద్ధతలోనూ అలక్ష్యం చేస్తారు. ఆ కారణంగా వారి దుస్తులు, శరీరం అపరిశుభ్రంగా ఉండిపోతాయి. పైగా వారి నమాజు స్వీకరించబడదు. అది సమాధి శిక్షకు కూడా కారణం అవుతుందని ప్రవక్త ﷺ తెలిపినట్లు ఇబ్ను అబ్బాస్ ؓ ఉల్లేఖించారు:

مَرَّ النَّبِيُّ ﷺ بِحَائِطٍ مِنْ حِيطَانِ الْمَدِينَةِ فَسَمِعَ صَوْتَ إِنْسَانَيْنِ يُعَذَّبَانِ فِي قُبُورِهِمَا فَقَالَ النَّبِيُّ ﷺ يُعَذَّبَانِ وَمَا يُعَذَّبَانِ فِي كَبِيرٍ ثُمَّ قَالَ بَلَى [وفي رواية: وإنه لَكَبِير] كَانَ أَحَدُهُمَا لَا يَسْتَتِرُ مِنْ بَوْلِهِ وَكَانَ الْآخَرُ يَمْشِي بِالنَّمِيمَةِ...

ప్రవక్త ﷺ మదీన నగరంలోని ఒక తోట నుండి వెళ్తుండగా ఇద్దరు మనుషు లకు వారి సమాధిలో శిక్ష పడుతున్నట్లు విన్నారు. అప్పుడు ఇలా చెప్పారు: "వారిద్దరు శిక్షించబడుతున్నారు, వారు శక్షించబడేది పెద్ద పాపం చేసినందుకు కాదు". మళ్ళీ చెప్పారు: "ఎందుకు కాదు. పెద్ద పాపం చేసి నందుకే. వారిలో ఒకడు తన మూత్రతుంపరల నుండి జాగ్రత్త పడేవాడు కాదు. రెండోవాడు, చాడీలు చెప్పుకుంటు తిరిగేవాడు. (బుఖారి 216).

మరో హదీసులో ఉంది:

أَكْثَرُ عَذَابِ الْقَبْرِ فِي الْبَوْلِ

“అధిక శాతం సమాధి శిక్ష మూత్ర విషయంలోనే కలిగేది”. (అహ్మద్:2/326).

మూత్ర విసర్జన పూర్తిగాక ముందే నిలబడుట. మూత్ర తుంపరలు తనపై పడవచ్చని తెలిసి కూడా అదే చోట ముత్ర విసర్జన చేయుట. లేక నీళ్ళతో లేక మట్టి పెడ్డలతో పరిశుభ్ర పరుచుకోకపోవుట. ఇవన్నియూ మూత్ర విషయంలో జాగ్రత్త పడకపోవటం క్రిందే లెక్కించబడుతాయి.

ఈ రోజుల్లో ఇంగ్లీషువాళ్ల, అవిశ్వాసుల పోలిక ఎంత వరకు వచ్చేసిందంటే, మూత్రశాలల్లో గోడలకు తగిలించి మూత్రపాత్రలు పెట్టబడ్డాయి. దాని నలువైపుల ఏ అడ్డూ ఉండదు. అందరు వచ్చిపోయేవారి ముందు, లజ్జా, సిగ్గు లేకుండా మనిషి వచ్చి అందులో మూత్రం చేస్తాడు. మళ్ళీ పరిశుభ్రం చేసుకోకుండానే తన బట్టను పైకి లాక్కుంటాడు. ఇలా ఒక్కసారి రెండు దుష్ట నిషిద్ధాలకు గురి కావలసి వస్తుంది. ఒకటి: తన మర్మస్థలాన్ని ప్రజల చూపుల నుండి కాపాడకపోవటం, రెండు: మూత్ర తుంపరల నుండి జాగ్రత్త వహించకపోవటం(1).

## 64. ఒకరి మాటను రహస్యంగా వినుట

అల్లాహ్ ఆదేశం: ﴿وَلَا تَجَسَّسُوا﴾ ﴾**ప్రజల రహస్యాలను దోవులాడకండి**﴿. (హుజురాత్: 12).

1- ఇంతేగాకా, అతను మూత్ర విసర్జన తరువాత పరిశుభ్రం కాలేదు. అదే స్థితిలో బట్టను పైకి చేసుకున్నందుకు, అవి అపరిశుభ్రమైనవి. శరీరము అపరిశుభ్రంగానే ఉంది. అదే స్థితిలో చేయబడే నమాజూ అంగీకరింపబడదు. సమాధి శిక్షకు కూడా గురి కావలసివస్తుంది. అల్లాహ్‌యే కాపాడాలి. కొంత అలసత్వం, అలక్ష్యం వలన ఎన్ని పాపాలు??.

ఇబ్ను అబ్బాస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు:

مَنِ اسْتَمَعَ إِلَى حَدِيثِ قَوْمٍ وَهُمْ لَهُ كَارِهُونَ صُبَّ فِي أُذُنَيْهِ الآنُكُ يَوْمَ القِيَامَةِ

"ఎవరు ఇతరుల మాటలను గుప్తంగా వింటాడో, అది వారికి ఇష్టం లేకున్నా అతని చెవిలో సీసం కరిగించి పోయబడును". (తబ్రానీ ఫిల్ కబీర్: 11/248. సహీహుల్ జామి).

ఒకవేళ అతడు గుప్తంగా విన్న మాటల్ని వారికి తెలియకుండా ఇతరులకు చెప్పితే, రహస్యంగా విని సంపాదించిన పాపమే గాకా, చాడీలు చెప్పేవారి పాపంలో కూడా పడుతాడు. ప్రవక్త ﷺ సెలవిచ్చారు: "చాడీలు చెప్పేవాడు స్వర్గంలో చేరడు". (బుఖారి).

## *65. చెడ్డ పొరుగువాడు*

అల్లాహ్ తన దివ్యగ్రంథంలో పొరుగువారి విషయంలో ఇలా హితవు చేశాడుః

﴿ وَاعْبُدُوا اللهَ وَلَا تُشْرِكُوا بِهِ شَيْئًا وَبِالوَالِدَيْنِ إِحْسَانًا وَبِذِي الْقُرْبَىٰ وَالْيَتَامَىٰ وَالْمَسَاكِينِ وَالْجَارِ ذِي الْقُرْبَىٰ وَالْجَارِ الْجُنُبِ وَالصَّاحِبِ بِالْجَنبِ وَابْنِ السَّبِيلِ وَمَا مَلَكَتْ أَيْمَانُكُمْ إِنَّ اللهَ لَا يُحِبُّ مَن كَانَ مُخْتَالًا فَخُورًا ﴾

**﴿మీరంతా అల్లాహ్‌కు దాస్యం చేయండి. ఎవరినీ ఆయనకు భాగస్వాములుగా చేయకండి. తల్లిదండ్రుల యడల సద్భావంతో మెలగండి. బంధువులు, అనాధులు, నిరుపేదల పట్ల మంచిగా వ్యవహరించండి. పొరుగున ఉన్న బంధువులు, అపరిచితులయిన పొరుగువారు, ప్రక్కనున్న మిత్రులు, బాటసారులు, మీ ఆధీనంలో ఉన్న దాసదాసీజనం పట్ల ఉదారబుద్ధితో వ్యవహరించండి. గర్వాతి శయంతో కన్నూమిన్నూ కాననివారు, తమ గొప్పతనం గురించి విర్రవీగేవారు అంటే అల్లాహ్ ఇష్టపడడు అని గట్టిగా నమ్మండి﴾**. (నిసా 4: 36).

పొరుగువారి హక్కు చలా గొప్పది కనుక వారికి బాధకలిగించుట నిషిద్ధం. అబూ షురైహ్ ఉల్లేఖించిన హదీసులో ఉందిః

وَالله لَا يُؤْمِنُ وَالله لَا يُؤْمِنُ وَالله لَا يُؤْمِنُ قِيلَ وَمَنْ يَا رَسُولَ الله قَالَ الَّذِي لَا يَأْمَنُ جَارُهُ بَوَايِقَهُ

ప్రవక్త ﷺ "అతడు విశ్వాసుడు కాడు. అతడు విశ్వాసుడు కాడు. అతడు విశ్వాసుడు కాడు." అని తెలిపారు. 'ఎవరు? ప్రవక్త ﷺ !' అని అడిగినప్పుడు "ఎవరు తన పొరుగువాడిని బాధపెట్టి, అతనికి శాంతి తృప్తి ఇవ్వటంలేదో" అని వివరించారు. (బుఖారి).

ఒక వ్యక్తి మంచివాడా? లేక చెడ్డవాడా? అన్నది తెలుసుకొనుటకు, అతని గురించి అతని పొరుగువాడు ఇచ్చే సాక్ష్యమే ప్రమాణం అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. అబ్దుల్లా: బిన్ మస్ ఊద్ ؓ ఉల్లేఖనం ప్రకారం: ఒక వ్యక్తి వచ్చి, ప్రవక్త ﷺ! 'నేను మంచి చేస్తున్నదీ, చెడు చేస్తున్నదీ నాకు ఎలా తెలియాలి' అని అడిగితే, దానికి "నీవు మంచి చేశావు అని నీ పొరుగువారు అంటే నీవు మంచి చేసినట్లు, నీవు చెడు చేశావు అని వారంటే నీవు చెడు చేసినట్లు". అని ప్రవక్త ﷺ సమాధానం పలికారు. (అహ్మద్: 1/402. సహీహుల్ జామి 623).

పొరుగువారికి పెట్టే బాధలు నానా రకాలుగా ఉంటాయి. ఇద్దరి భాగ స్వామ్యంలో ఉన్న గోడలో మొలకొట్టనివ్వక పోవుట, అతని అనుమతి లేకున్నా తన భవనం ఎత్తు (అంతస్తులు) లేపి, అతనికి సూర్య కిరణాలు, ప్రకృతి గాలి రాకుండా చేయుట. తన కిటికీలను అతని వైపు తెరచు కొనునట్లు ఉంచి, అందులో నుంచి వారి ఇంట్లోనికి త్రొంగి చూచుట. తలుపు తట్టి, లేక అల్లరి చేసి వారికి చికాకు, చింత కలిగించుట, ప్రత్యే కంగా పడుకునే లేక విశ్రాంతి సందర్భాల్లో. లేదా వారి పిల్లల్ని కొట్టుట,

వారి తలుపు ముందు చెత్తచెదారము వేయుట. ఇలా తన ప్రక్కనే ఉన్న పొరుగువానితో వ్యవహరిస్తే పాపం మరీ రెట్టింపవుతుంది. ప్రవక్త ﷺ యొక్క ఈ హదీసునుగమనించండి:

لَأَنْ يَزْنِيَ الرَّجُلُ بِعَشْرَةِ نِسْوَةٍ أَيْسَرُ عَلَيْهِ مِنْ أَنْ يَزْنِيَ بِامْرَأَةِ جَارِهِ ... لَأَنْ يَسْرِقَ الرَّجُلُ مِنْ عَشْرَةِ أَبْيَاتٍ أَيْسَرُ عَلَيْهِ مِنْ أَنْ يَسْرِقَ مِنْ جَارِهِ

"ఒక వ్యక్తి పది మంది ఆడవాళ్ళతో వ్యభిచారం చేసిన పాపం, తన ఒక పొరుగువారి స్త్రీతో వ్యభిచారం చేసిన పాపంకంటే తక్కువ. ఒక వ్యక్తి పది ఇండ్లల్లో దొంగతనం చేసిన పాపం, తన పొరుగువాని ఇంట్లో దొంగతనం చేసిన పాపం కంటే తక్కువ". (అదబుల్ ముఫ్రద్: 103. సహీహ:65).

కొందరు మోసగాళ్ళు, అంతరాత్మ నామమాత్రం లేనివారు తన పొరు గువాడు నైట్ డ్యూటీకి వెళ్ళినప్పుడు, అతని ఇంట్లో ప్రవేశించి, అతని (ఇంటి వారిపై అత్యాచారం జరిపి) గౌరవాభిమానాన్ని మట్టిలో కలిపి అల్లకల్లోలం సృష్టిస్తారు. కఠినమైన శిక్ష పడే రోజున అతనికి వినాశమే వినాశం.

## 66. వీలునామా ద్వారా ఇతరులకు నష్టం చేకూర్చుట

ఇస్లాం సూత్రాల్లో ఒక సూత్రం: "స్వయంగా నష్టంలో పడవద్దు. ఇతరు లకు నష్టం కలిగించవద్దు". అయితే ధార్మికంగా (ఆస్తిలో) హక్కు గలవారం దరికి లేక కొందరికి నష్టం చేకూర్చుట నిషిద్ధం. అలా చేయువారు ముస్నద్ అహ్మద్ (3/453)లో ప్రవక్త ﷺ నోట వచ్చిన ఈ హెచ్చరికను వినాలి:

مَنْ ضَارَّ أَضَرَّ اللهُ بِهِ وَمَنْ شَاقَّ شَقَّ اللهُ عَلَيْهِ

"ఎవరు ఇతరులకు నష్టం చేకూరుస్తారో, అల్లాహ్ వారికి నష్టం

చేకూరుస్తాడు. ఎవరు ఇతరులపై కష్టం వేస్తాడో, అల్లాహ్ అతనిపై కష్టం వేస్తాడు".

**వారసత్వంలో నష్టం కలిగించే వీలునామాల రూపాలు:** ఏ ఒక్క వారసుడికైనా ధర్మపరంగా రావలసిన హక్కు లభించకుండా చేయుట. లేదా ధర్మం నిర్ణయించినదాని కంటే తక్కువ లేక ఎక్కువ వసియ్యత్ (వీలు) చేయుట.

ఇస్లామీయ న్యాయస్థానాలు లేనిచోట, (ఆస్తిలో) హక్కుగలవాడు అల్లాహ్ నిర్ణయించిన హక్కు పొందడం చాలా కష్టం. ఎందుకనగా అక్కడి న్యాయ స్థానాల్లో ఇస్లామేతర చట్టాల పాలన ఉంటుంది. చనిపోయే ముందు అడ్వు కేట్ (Lawyer) వద్ద వ్రాయించిన (ఫైల్ చేసిన) వీలు-నామానే అమలుపర చాలని అవి ఆదేశిస్తాయి. ఇలాంటి వీలునామాలు వ్రాసేవారికి, దాని నుండి సంపాదించేవారికి వినాశమున్నది.

## *67. Backgammon (చౌకటాల వంటి ఒక ఆట)*

ఈ రోజుల్లో ప్రజల మధ్య ప్రబలి ఉన్న ఆటల్లో నిషిద్ధమైనవి చాలా ఉన్నాయి. ఇందులోనే పైన పేర్కొనబడిన ఆట. దీని వలన ఇతర వేరే నిషిద్ధ ఆటల పట్ల మనిషి ఆకర్శితుడౌతాడు. జూదం లాంటి పాపంలో కూడా అతను ఇరుక్కుపోతాడు కనుక ప్రవక్త ﷺ దీనిని నిషేధించారు:

مَنْ لَعِبَ بِالنَّرْدَشِيرِ فَكَأَنَّمَا صَبَغَ يَدَهُ فِي لَحْمِ خِنْزِيرٍ وَدَمِهِ

"బ్యాక్‌గమాన్ ఆట ఆడినవాడు, పంది మాంసంలో, రక్తంలో తన చేయిని ముంచినట్లు". (ముస్లిం 2260).

అబూ మూసా ؓ ఉల్లేఖించారు, ప్రవక్త ﷺ ఉపదేశించారు:

مَنْ لَعِبَ بِالنَّرْدِ فَقَدْ عَصَى اللهَ وَرَسُولَهُ

"బ్యాక్‌గమాన్ ఆట ఆడినవాడు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త అవిధే యతకు పాల్పడినవాడవుతాడు". (అహ్మద్: 4/394).

## 68. విశ్వాసుణ్ణి, అర్హతలేనివాన్ని శపించుట

కొందరు కోపం వచ్చినప్పుడు తమ నాలుకను అదుపులో ఉంచుకో కుండా శపించడం మొదలెడతారు. ఇక నోటికి వచ్చినట్లు మానవులను, పశువులను, జడపదార్థాలను, రోజులను, గంటలను చివరికి కొందరు తమకు తాము, తన సంతానాన్ని శపిస్తారు. భార్యభర్తలు పరస్పరం శపించుకుంటారు. ఇది నిషిద్ధం. చాలా భయంకరం. అబూ జైద్ సాబిత్ బిన్ జహ్హాక్ ﵁ ఉల్లేఖించిన హదీసులో ప్రవక్త ﷺ ఇలా హెచ్చరించారు:

وَمَنْ لَعَنَ مُؤْمِنًا فَهُوَ كَقَتْلِهِ

"విశ్వాసుణ్ణి శపించుట, అతన్ని నరకడంతో సమానం". (బుఖారి 6047).

ఎక్కువ శాతం స్త్రీలు శపిస్తుంటారు గనక వారి నరక ప్రవేశానికి కారణం అదే అని ప్రవక్త ﷺ స్పష్టం చేశారు. అలాగే శపించువారు ప్రళయదినాన ఎవరి సిఫారసు చేయలేరు. ఇంతకంటే భయంకర విషయం: అధర్మంగా, అన్యాయంగా ఇతరుల్ని శపించువాడు, ఆ శాపన అతనిపైనే పడుతుంది. ఇలా తనకుతాను స్వయంగా అల్లాహ్ కరుణకు దూరం చేసుకుంటాడు.

## 69. శోకం

కొందరు స్త్రీలతో జరిగే ఒక ఘోర పాపం; కేకలు వేసి అరచుట, మర ణించినవాని ప్రశంసలు చేయుట మరియు తమ ముఖం పై కొట్టుకొనుట. ఇంకా వెంట్రుకలు పీక్కుంటూ, దుస్తులు చింపుకొనుట. ఇదంతా అల్లాహ్ వ్రాసిన విధివ్రాతపై విశ్వాసం లేనందున, దుఃఖసమయాన ఓర్పు వహించ లేనందు వల్ల జరుగుతుంది. ఇలాంటి వారిని ప్రవక్త ﷺ శపించారు. అబూ ఉమామ ﵁ ఉల్లేఖనం ప్రకారం:

أَنَّ رَسُولَ اللهِ ﷺ لَعَنَ الْخَامِشَةَ وَجْهَهَا وَالشَّاقَّةَ جَيْبَهَا وَالدَّاعِيَةَ بِالْوَيْلِ وَالثُّبُورِ

"తన ముఖాన్ని చెరుపుకొని, తన వక్షస్థల వస్త్రాన్ని చించుకుంటూ వినాశం, మృత్యువు అన్న కేకలు వేసే స్త్రీలను ప్రవక్త ﷺ శపించారు". (ఇబ్ను మాజ 1585, సహీహుల్ జామి 5068).

అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ ؓ ఉల్లేఖించారు, ప్రవక్త ﷺ ఆదేశించారు:

لَيْسَ مِنَّا مَنْ لَطَمَ الْخُدُودَ وَشَقَّ الْجُيُوبَ وَدَعَا بِدَعْوَى الْجَاهِلِيَّةِ

"నెత్తీ నోరు బాదుకుంటూ, దుస్తులు చించుకుంటూ మూఢకాలం పలుకులు పలికేవాడు మన (పద్ధతి అనుసరించే) వాడు కాదు". (బుఖారి 1294, ముస్లిం 103).

మరొక హదీసులో ప్రవక్త ﷺ ఇలా హెచ్చరించారు:

النَّائِحَةُ إِذَا لَمْ تَتُبْ قَبْلَ مَوْتِهَا تُقَامُ يَوْمَ الْقِيَامَةِ وَعَلَيْهَا سِرْبَالٌ مِنْ قَطِرَانٍ وَدِرْعٌ مِنْ جَرَبٍ

"శోకం చేసే స్త్రీ తౌబ చేయకుండా చనిపోతే ప్రళయదినాన లేపబడినప్పుడు ఆమెపై తారుపైజామా, గజ్జి కలిగించే కమీజు ఉండును". (ముస్లిం 934).

## 70. ముఖంపై కొట్టుట, వాతలు పెట్టుట

జాబిర్ ؓ ఉల్లేఖనం ప్రకారం:

نَهَى رَسُولُ اللهِ ﷺ عَنِ الضَّرْبِ فِي الْوَجْهِ وَعَنْ الْوَسْمِ فِي الْوَجْهِ

"ముఖముపై కొట్టుట మరియు వాతలు పెట్టుట నుండి ప్రవక్త ﷺ నివారించారు". (ముస్లిం).

★ ముఖంపై కొట్టుట: కొందరు తండ్రులు, ఉపాధ్యాయులు / టీచర్లు,

పిల్ల లకు శిక్ష ఇచ్చేటప్పుడు, కొందరు యజమానులు తమ నౌకర్లను వారి ముఖంపై కొడుతారు. ఇలా చేస్తే అల్లాహ్ మానవునికి అనుగ్రహించిన ముఖానికి విలువ ఇవ్వనట్లు అవుతుంది. దాని వలన ముఖములో ఉన్నటువంటి శ్రోతేంద్రియం, దృగింద్రియము వగైరాలు చెడి పోవచ్చును. తరువాత పశ్చాత్తాప పడవలసి రావచ్చు. నష్టపరహారం చెల్లించవలసి ఉండవచ్చు.

★ పశువుల ముఖాలపై వాతలు పెట్టుట: జంతువులు గల వ్యక్తి తన జంతువును గుర్తించడానికి, లేక తప్పిపోయినచో తిరిగి రావడానికీ వాతలు పెడుతాడు. ఇది నిషిద్ధం, ఇది శిక్ష కూడా. మరెవరైనా ఇది మా వంశంలో ఉన్న ఆచారం అని అంటే, జంతుశరీరంలో ఎక్కడైనా వాత పెట్టాలి, కాని ముఖం పై పెట్టకూడదు.

## 71. ఏ దార్మిక కారణం లేనప్పడు 3 రోజులకంటే ఎక్కువ తన ముస్లిం సోదరునితో మాట్లాడకపోవుట

ముస్లింల మధ్య విబేదాల్ని సృష్టించాలన్నది షైతాన్ ప్రయత్నం. షైతాన్ అడుగు జాడల్లో నడిచే అనేకులు ఏ ధార్మిక కారణం లేకున్నా తమ ముస్లిం సోదరులతో సంబంధాల్ని తెంచుకుంటారు. అది ధన, ఆస్తి గురించో, లేక తన వ్యర్థమైన అభిప్రాయానికి భిన్నంగా తన సోదరుడిని చూసినచో జీవితాంతరం మాట్లాడకుండా ఉంటారు. కొందరు మాట్లాడనని ప్రమాణం చేస్తారు. అతని ఇంట్లో ప్రవేశించకూడదని మ్రొక్కు కుంటారు. అతను దారిలో కలిస్తే ముఖం ప్రక్కకు తిప్పుకుంటారు. ఏ సభలోనైనా కలిస్తే అందరితో కరచాలనం చేసి, అతన్ని చూసి చూడనట్లుగా వెళ్ళిపోతారు. వాస్తవానికి ఇది ముస్లిం సమాజాన్ని బలహీనపరుచు కారణాల్లో ఒకటి. అందుకే ఇలాంటివారి గురించి ఇస్లాం కఠినంగా ఆదేశిస్తూ, భయంకర శిక్ష ఉందని హెచ్చరించింది. అబూ

హురైరా ﷺ ఉల్లేఖించారు: ప్రవక్త ﷺ హెచ్చరించారు:

لَا يَحِلُّ لِمُسْلِمٍ أَنْ يَهْجُرَ أَخَاهُ فَوْقَ ثَلَاثٍ فَمَنْ هَجَرَ فَوْقَ ثَلَاثٍ فَمَاتَ دَخَلَ النَّارَ

"ఏ ముస్లిం కూడా తన ముస్లిం సోదరునితో మూడు రోజులకు పైగా సంబంధాన్ని తెంచుకొనుట ఎంత మాత్రం యోగ్యం కాదు. ఎవరు మూడు రోజులకు పైగా సంబంధాన్ని తెంచుకొని, అదే స్థితిలో చనిపోతాడో అతను నరకంలో ప్రవేశిస్తాడు". (అబూ దావూద్ 4914, సహీహుల్ జామి 7635).

అబూ ఖరాష్ అస్లమి ﷺ ఉల్లేఖించారు. ప్రవక్త ﷺ హెచ్చరించారు:

مَنْ هَجَرَ أَخَاهُ سَنَةً فَهُوَ كَسَفْكِ دَمِه

"ఒక సంవత్సరం పాటు తన సోదరునితో సంబంధం తెంచుకున్నవాడు, అతన్ని హత్య చేసినట్లే". (అబూదావూద్ 4915, అదబుల్ ముఫ్రద్: 406, సహీహుల్ జామి 6557).

సంబంధాలు తెంచుకోవడం వలన జరిగే నష్టాలన్నింటినీ కాకున్నా కనీసం ఒక్క నష్టంపైనైనా దృష్టి సారిస్తే చాలు. అది సంబంధాలు తెంచు కున్న వ్యక్తిని అల్లాహ్ క్షమించడు అన్నది. ప్రవక్త ﷺ ఉపదేశించారని, అబూ హురైర ﷺ ఉల్లేఖించారు.

تُعْرَضُ أَعْمَالُ النَّاسِ فِي كُلِّ جُمُعَةٍ مَرَّتَيْنِ يَوْمَ الِاثْنَيْنِ وَيَوْمَ الْخَمِيسِ فَيُغْفَرُ لِكُلِّ عَبْدٍ مُؤْمِنٍ إِلَّا عَبْدًا بَيْنَهُ وَبَيْنَ أَخِيهِ شَحْنَاءُ فَيُقَالُ اتْرُكُوا أَوْ ارْكُوا هَذَيْنِ حَتَّى يَفِيئَا

"ప్రజల కర్మలు ప్రతి వారంలో రెండు రోజులు; సోమవారం, గురువారం అల్లాహ్ ముందు ఉంచబడుతాయి. అప్పుడు ప్రతి విశ్వాసుడు క్షమించబ డతాడు, కాని ఎవరి మధ్య కపటం, ద్వేషం ఉందో వారు తప్ప. వారిద్దరినీ

వదిలేయండి, లేక వారు తమ కపటం, ద్వేషం దూరం చేసుకునేంత వరకు వదిలేయండి అని చెప్పబడుతుంది". (ముస్లిం 2565).

ఇద్దరిలో ఎవరు అల్లాహ్‌తో క్షమాపణ కోరుకుంటాడో, అతను తన సోదరునితో కలవాలి, సలాం చేయాలి. ఇలా చేసినప్పటికీ ఎదుటివాడు నిరాకరించి దూరమవుతే, మొదటి వ్యక్తి తనపై ఉన్న భాధ్యతను పూర్తి చేసుకున్న వాడవుతాడు. తన నిరాకరణకు తానే బాధ్యుడవుతాడు. ప్రవక్త ﷺ ఆదేశాన్ని అబూ అయ్యూబ్ ఉల్లేఖించారు:

لَا يَحِلُّ لِرَجُلٍ أَنْ يَهْجُرَ أَخَاهُ فَوْقَ ثَلَاثِ لَيَالٍ يَلْتَقِيَانِ فَيُعْرِضُ هَذَا وَيُعْرِضُ هَذَا وَخَيْرُهُمَا الَّذِي يَبْدَأُ بِالسَّلَامِ

"ఏ ముస్లిం అయినా తన సోదరునితో మూడు రోజులకంటే ఎక్కువ సంబంధం తెంచుకొని యుండుట యోగ్యం కాదు. ఇద్దరు పరస్పరం కలుసుకుంటారు. కాని ఎడముఖం పెడముఖంతో, వారిద్దరిలో మంచివాడు ముందంజ వేసి సలాం చేసేవాడు". (బుఖారి 6077, ముస్లిం 2560).

సంబంధం తెంచుకొనుటకు ఒకవేళ ధార్మిక కారణం ఉంటే పరవా లేదు. ఉదాహరణకు నమాజు చదవనివారితో, లేక దుష్కార్యం చేస్తున్న వారితో సంబంధం తెంచుకోవడం వలన దుష్కార్యం చేసేవారికి లాభం ఉండే ఆవకాశం ఉంటే, అనగా అతను సన్మార్గాన్ని అనుసరిస్తే, లేక తన తప్పు ను గ్రహించగలిగితే సంబంధం తెంచుకొనుట తప్పనిసరి. ఒకవేళ దీని వలన అతను తలబిరుసుతనానికి, తిరస్కారానికి, కపటానికి వడి గట్టి మరింత ఎక్కువ పాపంలో కాలు మోపుతాడనే భయం ఉంటే సంబంధం తెంచుకోకుండా మరీ మరీ ఉపదేశిస్తూ, ఉపకారం చేస్తూ ఉండాలి.

చివరిగా: సమాజంలో ప్రబలిఉన్న నిషిద్ధ కార్యాల్లో కొన్నింటిని సమకూర్చగలిగినందుకు అల్లాహ్‌కే కృతజ్ఞతలు. ఆయన పవిత్ర నామాల

'వసీల'తో ఇలా దుఆ చేస్తున్నాను: ఓ అల్లా:! మా మధ్య మరియు పాపాల మధ్య అడ్డుగా ఉండునటువంటి నీ భయాన్ని మాకు ప్రసాదించు. నీ స్వర్గంలో చేర్పించునటువంటి నీ విధేయత మాకు నొసంగు. మా తప్పులను, పొరపాట్లను మన్నించు. మా పనులలో జరిగిన నీ హద్దుల అతిక్రమణను క్షమించు. హలాల్ ప్రసాదించి, హరాం నుండి దూరముంచు. నీ దయ మాపై అనుగ్రహించి ఇతరుల నుండి అతీతునిగా చేయు. మా క్షమాపణ, తౌబాను స్వీకరించి, మా పాపాల్ని కడుగు. (ఆమీన్). నీవే వినువాడివి, అంగీకరించవాడివి. చదవనూ వ్రాయనూ రాని ప్రవక్త ముహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై, వారి సంతతిపై, వారి సహచరులందరిపై దయా, కరుణ, శాంతి కురిపించు. సర్వస్తోత్రాలు సర్వ లోకాల పోషకుడు అల్లాహ్ కే తగును.

❊❊❊❊❊❊❊

# విషయసూచిక


| | |
|---|---|
| ❖ భూమిక | 3 |
| ❖ అల్లాహ్ కు భాగస్వామిని కల్పించుట (షిర్క్) | 14 |
| సమాధుల పూజ | 15 |
| మొక్కుబడులు | 18 |
| జిబహ్ చేయుట | 18 |
| అల్లాహ్ హరాం చేసినదానిని హలాల్ చేయుట, లేదా ... చేయుట | 19 |
| చేతబడి | 20 |
| కహాన, అర్రాఫ (జ్యోతిష్యం) | 22 |
| నక్షత్రాల ప్రభావ విశ్వాసం | 23 |
| లాభం లేని దాంట్లో లాభం ఉందని విశ్వసించుట | 25 |
| ఆరాధనలో ప్రదర్శనాబుద్ధి | 26 |
| అపశకునం | 27 |
| అల్లాహ్ తప్ప ఇతరుల ప్రమాణం | 30 |
| కపటవిశ్వాసులతో మరియు దుష్టులతో కలసి ఉండుట | 32 |
| నమాజులో శాంతి, నిదానం పాటించకపోవుట | 33 |
| నమాజులో అధిక చలనం, వృథా కార్యం | 35 |
| తెలిసికూడ ఇమాంకు ముందు పోవుట | 37 |
| ఉల్లి, వెల్లుల్లి, దుర్వాసన వస్తువు తిని మస్జిద్ కు వచ్చుట | 39 |
| వ్యభిచారం | 41 |
| స్వలింగసంపర్కం (Sodomy) | 43 |
| భర్త పడకపైకి పిలిచినప్పుడు భార్య తిరస్కరించడం | 44 |
| భార్య అకారణంగా విడాకులు కోరడం | 45 |
| జిహార్ | 46 |
| భార్యతో రుతుస్రావంలో సంభోగించడం | 48 |
| భార్యతో మలమార్గం ద్వారా సంభోగించడం | 49 |

| | |
|---|---|
| భార్యల మధ్య న్యాయం పాటించకపోవుట | 51 |
| పరస్త్రీతో ఏకాంతంలో ఉండుట | 52 |
| పరస్త్రీతో కరచాలనం (ముసాఫహా) చేయుట | 53 |
| స్త్రీ సుగంధం పూసుకొని బైటికి వెళ్ళుట | 55 |
| మహ్రం లేకుండా స్త్రీ ఒంటరిగా ప్రయాణించడం | 57 |
| పరస్త్రీని ఉద్ధేశపూర్వకంగా చూచుట | 58 |
| ఇంట్లో సిగ్గుమాలిన పనులను సహించుట | 60 |
| కన్న తండ్రిని కాదని ఇతరులను తండ్రి అనుట మరియు కన్న కొడుకును తన కుమారుడు కాదనుట | 60 |
| వడ్డీ తినుట | 62 |
| సరుకు లోపాల్ని దాచి విక్రయించడం | 66 |
| నజ్ష్ విక్రయం | 67 |
| జుమా రోజు అజాన్ తరువాత విక్రయించుట | 68 |
| జూదము | 69 |
| కాంపిటీషన్లు, వాటి రకాలు | 70 |
| దొంగతనం | 71 |
| లంచం ఇచ్చుపుచ్చుకొనుట | 74 |
| పరాయి భూమిని ఆక్రమించుకొనుట | 75 |
| సిఫారసు చేసి బహుమానం స్వీకరించుట | 77 |
| పనివాళ్ళతో పని తీసుకొని, కూలి ఇవ్వకపోవుట | 79 |
| సంతానానికి కానుక ఇవ్వటంలో అన్యాయం | 81 |
| అనవసరంగా భిక్షాటన | 83 |
| తిరిగి ఇవ్వలేని ఉద్దేశ్యంతో అప్పు తీసుకొనుట | 85 |
| అక్రమ సంపాదన | 87 |
| మత్తుపానీయాలు సేవించుట (అది ఒక గుటక్కైనా) | 88 |
| వెండి, బంగార పాత్రలు ఉపయోగించుట | 91 |

| | |
|---|---|
| అసత్యపుసాక్ష్యం | 92 |
| సంగీతం వినడం | 94 |
| పరోక్షనింద | 96 |
| చాడీలు చెప్పడం | 97 |
| అనుమతి లేనిదే ఇంట్లో తొంగిచూచుట | 99 |
| ఒకరిని వదలి ఇద్దరు రహస్యాలు చెప్పుకొనుట | 100 |
| దుస్తులు చీలమండలం క్రిందికి ఉంచుట | 101 |
| పురుషులు బంగారం వేసుకొనుట | 103 |
| స్త్రీలు చిన్నవి, పలుచని, ఇరుకైన దుస్తులు ధరించుట | 104 |
| స్త్రీపురుషులు శిరోజాలలో సవరం (wig) పెట్టుకొనుట | 105 |
| స్త్రీపురుషుల పరస్పర పోలిక | 106 |
| శిరోజాలను నల్లని వన్నెతో మార్చుట | 107 |
| ప్రాణుల ఫోటో తీయుట | 108 |
| స్వప్నం చూశానని అబద్ధం చెప్పుట | 111 |
| సమాధిపై కూర్చుండుట, దానిపై నడుచుట .... | 111 |
| మూత్ర తుంపరల నుండి జాగ్రత్త వహించకపోవుట | 113 |
| ఒకరి మాటను రహస్యంగా వినుట | 114 |
| చెడ్డ పొరుగువాడు | 115 |
| వీలునామా ద్వారా ఇతరులకు నష్టం చేకూర్చుట | 117 |
| Backgammon (చౌకటాల వంటి ఒక ఆట) | 118 |
| విశ్వాసుణ్ణి, అర్హతలేనివాన్ని శపించుట | 119 |
| శోకం | 119 |
| ముఖం పై కొట్టుట, వాతలు పెట్టుట | 120 |
| మూడు రోజులకంటే ఎక్కువ ఓ ముస్లింతో సంభాషించకపోవుట | 121 |
| విషయసూచిక | 125 |